# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




(8,9 పేజీలు చూడండి

తాళ్ళపాక అన్నమయ్యను సంస్కరిస్తూ

[redacted]


Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

**DECEMBER 1990**

**Address Correction Requested**

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటి:7 డిసెంబరు 1990 సంచిక:12

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి



**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events & Youth Activities*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Community Affairs*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట :

మన తెలుగు జ్యోతి కి ఈ నెలతో 7 సంవత్సరములు నిండుతాయి. ధారావాహికంగా ఇన్ని సంవత్సరాలనుండి క్రమం తప్పకుండా వెలువడుతున్న అమెరికాలో తెలుగు పత్రిక యిదొకటే నంటే అతిశయోక్తి కాదేమో! పత్రికలకు బలం: శీర్షికలు, ఆసక్తిగల పాఠక లోకం, నిర్వాహకుల ఉత్సాహం, పట్టుదల వున్న నిర్వాహకులు, తగిన అంగబలం, వీటన్నిటికీ మించినది ఆర్థిక స్తోమత. ఎంతో మంది ఎన్నో రకాలుగా దోహదం చేస్తూంటేనే యీ జ్యోతి ఇంత కాలం ఇలా వెలుగగలుగుతోంది. మొన్నీ మధ్య శ్రీ మోఖలాషి 2కి పట్టణముకు వెళ్ళినప్పుడు పదిమందితో కలిశారు. అందరూ తెలుగు జ్యోతి చదువుతున్నామంటే ఆశ్చర్యపోయారట. అయితే ఆ పట్టణానికి నాలుగు కాపీలే వెళ్తున్నాయి. అయినా పదిమందికీ ఉపయోగపడుతూంటుందంటే సంతోషంగా వుంది. అయితే ఆ ఆనందం పొందుతూన్న మిగతావారు కూడా చందా తీసుకొని సహాయపడగలుగుతే ఈ జ్యోతికి మరింత బలం సమకూరుతూంది. ఇలాగే మీరందరూ కూడా మిగతా వారికి చెప్పి తగినంత సహాయం అందచేయుమనండి. మనందరమూ ఈ తెలుగుజ్యోతిని మరింత ఆసక్తిదాయకంగా చేయటానికి మా సంపాదకవర్గం ఉవ్విళ్ళూరుతోంది. మీరు కూడా మాకు సాయం చేస్తారుగా.

ఇంతే మరి ఇప్పటికి.

కిదాంబి రఘునాథ్

### అట్టమీది బొమ్మ:

"అదిగో అల్లదిగో శ్రీహరి వాసము"
"చేరి యశోదకు శిశువితడు"
— కృ. ఆంధ్రజ్యోతినుండి
8,9 పేజీలు చూడండి.

## విషయసూచిక


1. మామాట ........ 2
2. వార్నింగ్ .. కథ ... నేరేడుమిల్లి అచ్యుతరామ్ ........ 3
3. TCC సంక్రాంతి సంబరాలు ........ 5
4. 20 QUESTIONS OF THE MONTH ... KVR ........ 7
5. అన్నమాచార్యుల కీర్తనలకు వ్యాఖ్యానం .. ఆడియేన్ ........ 8,9
6. స్నేహ .. కథ ... జలంధర ........ 11,12,13,15
7. గుండె మీద వేలిముద్ర ... కథ ... పైడిపాల ........ 16,17,18
8. IS'NT FUNNY ... REVERE PATRIOT ........ 18
9. శ్రమలను మించిన సత్యం .. గేయం .. పి.వి.జి ........ 20
10. తెలుగు రుబాయీలు .. తిరుమల శ్రీనివాసాచార్య ........ 20
11. LETTER FROM PRESIDENT ... MPB ........ 21
12. నేను .. గేయం ... కల్పన చామర్తి ........ 21
13. MATRIMONIALS ........ 23
14. 'METHI' - NEWS ITEM ........ 23
15. అరకాసులో అరకాసు .. కథ .. పిప్పళ్ళ సూర్యప్రకాశరావు ........ 25
16. తెలుగుపాట .. సీయస్సే మురళి ........ 26, 27
17. QUESTION OF THE MONTH ... KVR ........ 27
18. సుజాత ... కథ .. వాడ్రేవు చిన వీరభద్రుడు 29,30,31,32,33
19. ANSWERS TO 20 QUESTIONS ........ 35
20. ఆరాధన ... కథ ... దీప్తి ........ 36,37
21. Application Form ........ 38


ఉత్తరాల శీర్షికలో మీ అభిప్రాయముల నందచేయండి. పేరు వద్దనుకుంటే ప్రచురించము. అయితే సంపాదకునికి మాత్రం ఎవ్వరో తెలియాలి. ఏదైనా, ఎప్పుడైనా సంతోషంతో ఇప్పుడు, మాకు తెలియచేస్తారుగా.

— కి.ర.


**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


==============================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


******************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

రంగాచారి మాస్టారింటికి ఓ అబ్బాయొచ్చాడు. టక్ చేసుకుని, గాగుల్స్ పెట్టుకుని పొడుగ్గా, సన్నగా వున్నాడు.

మాస్టారు తీరుబడిగా కూర్చుని రామాయణం చదువుకుంటున్నారు.

"మాస్టారూ"

ఆ పిలుపుకి ఆయన తల పైకెత్తి భూతద్దాల్లోంచి చూశారు.

"ఎవరు బాబూ నువ్వు?"

అతడు నవ్వాడు. "నేను మాస్టారూ మీ శిష్యుణ్ణి రామారావుని, నన్ను గుర్తుపట్టలేదా?"

"ఆ...రామారావా!" ఆయన కళ్ళద్దాలు సర్దుకుని తేరిపార చూశారు.

"అవును మాస్టారూ. స్కూల్లో చదివినప్పుడు అన్నిట్లోనూ ఫస్ట్ నేనే వచ్చేవాణ్ణి. మీరు నన్ను ఎంతో మెచ్చుకునేవారు. పెద్దవాడినయ్యాను కదా. గుర్తుపట్టలేక పోతున్నారు."

రంగాచారి మాస్టారు ఓ క్షణం ఆలోచించారు. "ఆ...ఆ...గుర్తొచ్చావు బాబు. నీ చదువు పూర్తయిపోయిందా. ఇప్పుడేం చేస్తున్నావ్?" ఆప్యాయంగా అడిగారాయన.

"ఈ ఊళ్ళోనే బ్యాంకులో ఉద్యోగం వచ్చింది మాస్టారూ. ఈ రోజే నేను మా వూరి నుండొచ్చాను. రేపు జాయినవ్వాలి. మిమ్మల్ని చూసి వెళ్దామని ఇలా వచ్చాను."




"అలాగా. చాలా సంతోషం నాయనా. నా శిష్యుడు ప్రయోజకుడయ్యాడంటే నాకెంతో గర్వంగా వుంది. ఉండు బాబు కాఫీ తీసుకొస్తాను."

మాస్టారు లోపలికెళ్ళి ఫ్లాస్కులోని కాఫీ తీసుకొచ్చి ఇచ్చారు. అతడు మొహమాటంగా తాగాడు.

"ఇంట్లో ఎవరూ లేరా మాస్టారూ?"

"లేరు బాబు. పంతులమ్మగారు పెద్దమ్మాయింటికెళ్ళింది. రెండు రోజుల్లో వచ్చేస్తుంది."

"ఈ ఊళ్ళో నాకు తెలిసిన వాళ్ళెవరూ లేరు మాస్టారూ...మీకు అభ్యంతరం లేకపోతే..."

"దానిదేముంది బాబు. ఈ రాత్రికి ఇక్కడే పడుకుని ఉదయాన్నే డ్యూటీలో జాయినవ్వు."

మాస్టారి మాటలు అతడికి ధైర్యాన్నిచ్చాయి.

ఆ రాత్రి నిద్రపోయాక పెద్ద గదిలో అలికిడైతే మాస్టారు లేచి గది దగ్గరకెళ్ళారు. అతడు పెట్టెలు వెతుకుతూ కనిపించాడు.

"కృష్ణా! ఏమిటి వెతుకుతున్నావ్? నీకు కావలసిన డబ్బు అక్కడ లేదు. ఇటురా నేనిస్తాను."

మాస్టార్ని చూసి కృష్ణ కంగారు పడ్డాడు.

"ఏమిటి అలా గాభరాగా చూస్తున్నావ్. నీ పేరు రామారావు కాదని, కృష్ణ అని నాకు ఎలా తెలిసిందనా.

"చూడు కృష్ణా! నేను రిటైరైనా నా జ్ఞాపకశక్తి ఇంకా పోలేదయ్యా. నువ్వొచ్చి నీ పేరు అబద్ధం చెప్పినప్పుడే నువ్వు కృష్ణవని నాకు తెలుసు.

"నీ తల్లిదండ్రుల గారాబంవల్లా, అశ్రద్ధవల్లా చివరికి ఇలా తయారయ్యావన్నమాట. చిన్నతనంలో నువ్వు తప్పుచేసినందుకు నేను మందలిస్తే మీ నాన్నొచ్చి నాకు వార్నింగ్ ఇచ్చి వెళ్ళాడు. ఇప్పుడు నువ్వు దొంగతనం చేసినందుకు నలుగురూ పోగయి కొడితే మీ నాన్నొచ్చి ఎవరికి వార్నింగిస్తాడు."

కృష్ణ భయంగా చూశాడు.

"ఇవిగో తాళాలు నాదగ్గరున్నాయి. నీకు కావలసిన డబ్బు నేనిస్తాను తీసుకో. గురువుగారింట్లో దొంగతన మెందుకయ్యా."

కృష్ణ నిర్ఘాంతపోయాడు. అక్కణ్ణుంచి పారిపోవడానికూడా అతడికి కాళ్ళాడలేదు.

— నేరేడుమిల్లి అచ్యుతరావు


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

**JEWELS INDIA INC.**

**at Sam & Raj**

The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**

CHAINS & KARA BARS & COINS

**22 KT. Jewelry**

CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates

All merchandise sold will even be guaranteed & approves in India by

**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.**
**We trust and respect your word why go somewhere else?**
**DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**




*While You Are in India Visit:*

**JEWELS DE PARAGON**

**Diamond Merchants, Jewelers & Manufacturers**
**Ranthnam's Complex, 10/5 Kasturba Road**
**(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001**
**TEL: 577024 - 579636**

**JEWELRY PIONEERS IN U.S.A. & INDIA**


## పాకెట్ స్టోరీ!

బంగారం కుదువపెట్టుకుని వడ్డీకి అప్పులిచ్చే సేఠ్ చమన్‌లాల్ అవసాన దశలో వున్నాడు. కాలు, చెయి పడిపోవడంతో మంచంలోనే అన్నీనూ ... మాట నూతిలో నుంచి వస్తున్నట్టు వినిపిస్తోంది అప్పుడప్పుడూ! ఆశ వదులుకున్న బంధుమిత్రులు ఆస్తిపాస్తుల పంపకాల విషయంలో ఏదయినా చెబుతాడేమోనని ఆశగా ఆ మంచం చుట్టూ చేరారు.

చమన్‌లాల్ తొందరగా లొంగే ఘటం కాదని తెలిసిన యమధర్మరాజు స్వయంగా బయల్దేరి వచ్చారు దున్నపోతెక్కి!

గుమ్మంలోకి ప్రవేశించిన యమధర్మరాజుని చూసిన సేఠ్ చమన్‌లాల్ అన్నాడు –

"లాభం లేదు. మేము దున్నపోతుల్ని తనఖా పెట్టుకుని అప్పులివ్వం. బంగారం పెడితేనే అప్పు."



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

**TELUGU CULTURAL CENTER**
**(A Tax-Exempt and Non-Profit Organization)**
**PRESENTS**

**SANKRANTI సంక్రాంతి**

**On Saturday, January 12, 1991**

5:00 - 5:30 P.M. Registration
5:30 - 7:00 P.M. Dinner
7:00 - 9:00 P.M. Cultural Show

At Franklin Township High School
Hamilton Street, Somerset, New Jersey

**Some Program Highlights**

Dance Drama by Children / బొమ్మలపెళ్ళి

Comedy Drama by Adults / విష్ణులోకంలో విశేషాలు

And Many More ....

**For Details/RSVP**

Syamala Devi Dasika (201) 247-4688
Mangala Gouri Manikonda (201) 297-7422

The cultural program is entirely made up of the artistic talents that we are fortunate to have in our local community. Your participation and support will be the ultimate reward.

--- THANK YOU ---


# *The Fastest Way For Your Savings To Grow...*

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

NEW YORK: 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
LOS ANGELES: 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
CHICAGO: 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

*Discover the fashion advantage .....*



*Presenting exclusive, imported 22kt gold jewellry at competitive prices*





Bangles, Sets, Jhumkas, Earings, Rings, ETC.

*A new experience awaits you at....*

# GALAXY JEWELERS

A-8, Newport Center Mall
30, Mall Drive West
Jersey City, NJ 07310
(201) 626-6200

34-33, 75th Street,
Jackson Heights,
NY 113722
(718) 429-5230

We do repairs at nominal prices

Free steam cleaning for all customers

Flyer: CompuGrafix International
Mahesh (718) 446-9478

Youth Forum

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao.

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions on one subject and provides answers elsewhere in this issue. The subjects are varied and are picked at random. This month's subject is on PRIMATES. Man is a primate, having descended from monkeys and apes and we share many common features with them. Here are the questions :

1. Which action of humans is considered as the most significant and characterstic of higher primates ?
2. Are the gorillas really ferocious and attack humans ?
3. Are there white gorillas ?
4. How often gorillas gestate and how long do they live ?
5. Apart from humans, which animals can attack and kill gorillas ?
6. Amongs man's "closest" relatives, which primate is the closest ?
7. Do chimpanzees remain mates for life ?
8. Do all primate groups have a dominent male to lead the path ?
9. What do primates eat ? Do they like privacy ?
10. Do the primates like to share food ?
11. How useful is orangtang's thumb ?
12. Amongs the primates, which are the best brachiators ?
13. You find a lot of monkeys in and around Tirupati in India. Do you know to which group they belong to ? Why do scientists want them ?
14. Is there "babysitting" amongst the primates ?
15. Amongst all monkeys, which one is the noisiest ?
16. Do monkeys come in all colors ?
17. Which is the fastest primate ?
18. Do monkeys swim ? Are there any night-prowlers ?
19. Do you find monkeys or any primates in Himalayas ?
20. Which are the smallest monkeys and what three interesting things they share with man in common ?

Answers on page no 35

Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

**CHAND PALACE**

**79 Washington Street (Rt. 24 W.) Morristown**

**539-7433**

FINE EXOTIC INDIAN CUISINE

A MAGICAL DINING EXPERIENCE

Featuring Seafood • Vegetarian • Meat Dishes

Prepared With Mild, Medium Or Hot Spices

Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days

Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm

We Arrange For Private Parties, Birthdays, Weddings

Full-Service On & Off-Premise Catering

Parties & Corporate Functions - All Occasions

Complete Take-Out Service




**50% OFF**

**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**

**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**

**Any Take-Out Order of $10 or More**

With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

# పదకవితా పితామహుడు "శ్రీమాన్ తాళ్ళపాక అన్నమాచార్యుల కీర్తనలు"

వేదోక్త వ్యాఖ్యాలు ............ "అడియేన్"

"మధ్యమావతి రాగం" "ఏకతాళం"

అదిగో - అల్లదిగో శ్రీహరి వాసము
పదివేల శేషుల పడగల మయము - "అదిగో"
అదె వేంకటాచల మఖిలోన్నతము
అదిగో బ్రహ్మాదుల కపురూపము
అదిగో నిత్యనివాస మఖిల మునులకు
అదె చూడు అదె మ్రొక్కు ఆనందమయము "అదిగో"
చెంగట నల్లదిగో శేషాచలము
నింగినున్న దేవతల నిజవాసము
ముంగిట నల్లదిగో మూలనున్న ధనము
బంగారు శిఖరాల బహు బ్రహ్మమయము .... "అదిగో"
కైవల్యపదము శ్రీ వేంకట నగమదిగో
శ్రీ వేంకటపతికి సిరులైనది
భావింప సకల సంపదరూప మదిగో
పావనములకెల్ల పావనమయము ...... "అదిగో"

---

అదిగో అల్లదిగో శ్రీహరి వాసము అని ఆరంభించి శ్రీ అన్నమయ్యగారు తన సత్సంప్రదాయాన్ని శ్రేయస్కరమైన శ్రీహరి సంబోధనతో తెలియజేస్తారు. భగవదనుగ్రహానికి ముందు భాగవత అనుగ్రహం పొందాలన్న నీతి ననుసరించి ఆ పరంధాముని చతుర్వ్యూహాలగు సంకర్షణ, వాసుదేవ, ప్రద్యుమ్న, అనిరుద్ధులలో మొట్టమొదటి రూపమైన శ్రీ సంకర్షణ దేవుల దివ్యదర్శనాన్ని పొందినవారై, ఆ ఆదిశేషుని పదివేల దివ్యరూపాలను, మణిమయాలంకృతములైన ఆ దివ్యఫణాలను కన్నులారా గాంచిన మహాత్ముడు శ్రీ అన్నమయ్య.

ఉన్నతోన్నతమైన ఆ వేంకటాచలమును తనివిదీరా చూసిన పిదప, ఆ దివ్యనగము బ్రహ్మాది దేవతలకే అపురూపమైనదని సెలవిస్తారు. తన సాంప్రదాయములో మహామనీషియైన రమ్యజామాతృముని వర్ణన ననుసరించి "బ్రహ్మాదయస్సురవరా సమహర్షయస్తే-" అన్న వాక్యాన్ని, "స్వర్గాపవర్గ పదవీం పరమాంశ్రయంతః" అన్నవాక్యాన్ని, పురస్కరించుకుని - అపురూపమంటారు అన్నమయ్య.

మార్కండేయ, శుక, అగస్త్యాంగీరస, అత్ర్యాది మహర్షుల చే పూజింపబడ్డ స్వామి సన్నిధానము మునులకు నిత్య నివాసమే. ఆ గిరి శిఖరాన ఆ ఆనంద విమాన దర్శన భాగ్యం పొందిన భాగవతోత్తముడు శ్రీ అన్నమయ్య చూచి, మ్రొక్కి, తరించి, సమస్త ప్రజానీకాన్నే తరింపజేసిన భక్త శిఖామణి.

ఆ శేషాద్రి సకల దేవతల నిజనివాసమట - "మర్త్యా మనుష్య భువనే మతిమాశ్రయంతే" - కాదా - ముంగిటనో - మూలధనము. ఆ జగన్నాటక సూత్రధారి - ఆ వేంకట నాయకుడు. ఆ లక్ష్మీపతి ముమ్మాటికి మూలధనమే - తన చరణాంబుజాల చెంత ప్రపన్నులైనవారికి, "మమ కులధనం, మమ భాగ్యం ..." అని వర్ణించిన యతిరాజవరుల వాక్యాన్ని యథాతథంగా వ్రాశారు. అచ్చట ప్రతి శిఖరము బ్రహ్మమయమే - "బ్రహ్మేతి, పరమాత్మేతి. భగవానితి శబ్ద్యతే" అన్న వేదసూక్తిని త్రికరణశుద్ధిగా పాటించారీ భక్తవరులు.

ఆ వేంకటాద్రి కైవల్యపదము - వీరి సమకాలీనులైన బమ్మెర పోతనామాత్యుల వారు ప్రప్రథమంగా శ్రీమద్భాగవత రచనలో "శ్రీకైవల్య పదంబు చేరుటకునై చింతించెదన్ ..." ... మహానందాంగనా డింభకున్" - అని వ్రాశారు. - ఆ నందాంగనా డింభకుడే ఈనాటి "కలౌ వేంకటనాయకః" - మరి ఆనందాంగనే - ఈ వకుళమాలికా దేవి." మోక్ష

(9వ పేజీ 1వ కాలం)

"శుద్ధవసంత రాగం" "ఆదితాళం"

చేరి యశోదకు శిశు వితడు - ధారుణి బ్రహ్మకు తండ్రియు నితడు
— "చేరి"

1. సొలసి చూచినను సూర్యచంద్రులను - లలి వెదజల్లెడు లక్షణుడు
పిలిచిన పిలుపున నిఖిలదేవతల - కలిగించు సురల గనివో యితడు "చేరి"
2. మాటలాడినను మరియజాండములు - కోటులు వొడమేటి గుణరాశి
నీటగు నూర్పుల నిఖిలవేదములు - చాటువ నూరెడి సముద్రమితడు "చేరి"
3. ముంగిట పొలసిన మోహనమాత్మల - పొంగించే ఘన పురుషుడు
సంగతి మావంటి శరణాగతులకు - సంగము శ్రీ వేంకటాధిపుడితడు "చేరి"

---

యోగేశ్వరుడు, యోగేశ్వరుడునైన శ్రీకృష్ణ పరంధాముని దివ్యనామస్మరణమే మోక్షసాధనము. అట్టి పరమాత్ముడు పరంధాముని పట్టిగా పెరియుటయు ఆ తల్లి భాగ్యము. వేరు ఆ గోప కాంతగారాల బిడ్డగా, సామాన్యమానవుడిగా ఎవరైన పొరపాటు నకూడా భావించరాదని, వెంటనే అన్నమయ్యగారు, ఆ గోపాల బాలుడు నందబాలుడే గాడు, ఆ బ్రహ్మయ్యకే కనతండ్రి అని వర్ణిస్తారు. ఈ బ్రహ్మ ఈ ధారుణికి, (ఈ సూర్యమండలానికే అని) ఇదిగాక ఎన్నెన్ని భూగోళాలకు, ఎందరో బహుముఖ బ్రహ్మ లున్నారని తెలియపరుస్తూ - ధారుణికి, బ్రహ్మకు తండ్రియు నితడే అంటారు.

"మూర్తయః సంభవంతి యాః - తాసాం బ్రహ్మ మహద్యోనిః, అహం బీజ ప్రదః పితా" అన్న గీత వాక్యాన్ని విశదీకరించారుట అన్నమయ్య గారు.

సూర్యచంద్రుల దివ్యప్రభలు - ఈ పరంధాముడైన శ్రీకృష్ణ ని తేజఃపుంజాలకు సరిరావట - కాదా మరి - "న తత్ర భాసయతే సూర్యో - న శశాంకో న పావకః" అన్న ఉపనిషద్ వాక్యాన్ని మనసా వాచా కర్మణా నమ్మినవారీ తాళ్ళపాక అన్నమాచార్యులవారు. ఆ శ్రీకృష్ణుని పిలుపుతో సమస్త దేవతలు కలకల మందుతారట - వీరి చూపుకే దేవతలందరు కళవళపడుతారని వర్ణిస్తారు - ఎందుకంటే - "సూర్యేందు భౌమ బుధవాక్పతి కావ్య సౌరి స్వర్భానుకేతు దివిషత్ ప్రధానాః త్వద్దాస దాస చరమావధి దాస దాసాః" - అందుకని - అంతేకాదు - రమ్యజామాతృముని చెప్పినట్లు - వీరందరు (ఈ దేవతలు "ద్వారే వసంతి వరవేత్ర హతోత్తమాంగాః" —

ద్వితీయ చరణంలో ఆ శ్రీకృష్ణుని దివ్యవాక్సుధలలో అజాండములన్నియు (14 భువన భాండరాశములు) కోటి సంఖ్యలో శృంగార భూయిష్ఠాలవుతాయి — ఏలనంటే - "దిశశ్చ నారాయణః, ఊర్ధ్వశ్చ, అధశ్చ, అంతర్బహిశ్చ - నారాయణః" - (అథర్వణ వేద సంహిత) ఆ వటపత్రశాయి ఉచ్ఛ్వాస నిశ్వాసముతే వేదములు - మరి వేదాలు అపౌరుషేయాలు గదా - ఈ వేదముల చాటున ఊరుచున్న సముద్రమితడు - "వేదైశ్చ సర్వైః అహమేవ వేద్యో - వేదాంత కృద్వేద విదేవ చాహమ్" — మార్కండేయ మహర్షికి ఈ శ్రీకృష్ణులవారు ఈ విధంగానే గదా దర్శనమిచ్చినది.

తృతీయ చరణంలో - ఈ దివ్యమంగళ విగ్రహుని ఎవరైనా ధ్యానిస్తే - వారి ఆత్మలందు మోహనాకారుడై వారిని ఉప్పొంగ చేసే వాడే యదునందనుడు - కాదా మరి - ఆ యదువంశ సుధాంబుధి చంద్రుడు - శతకోటి మన్మథాకారుడు - నగమేరు సమానధీరుడు - వేదోక్త పురుషుడు - యజుర్వేదానుసారం - "హ్రీశ్చతే లక్ష్మీశ్చ పత్న్యౌ - అహోరాత్రే పార్శ్వే - నక్షత్రాణి రూపం -

(9వ పేజీ 2వ కాలం)

## కపిలేశ్వరపురములో వేదపాఠశాల - విన్నపము

హిందువులకు వేదములు పవిత్ర గ్రంథములు. వైదిక జ్ఞానం శారీరక, మానసిక, ఆయురారోగ్య అభివృద్ధికి తోడ్పడి సమాజ శాంతికి దారితీయగలదు. భక్తి కీర్తనలు, పూజలు, ఆచారములు వేద అభ్యాసనకు తోడ్పడును. పరిపూరిత వేదజ్ఞానము గల గురుపూజ్యుల కొరత కారణముగా వేదశాస్త్రపఠనము తరతరములుగా క్షీణించి నశించిపోవుచున్నది.

ఇట్టి క్లిష్టదశలో, తూర్పుగోదావరి జిల్లాలోని కపిలేశ్వరపురములో శ్రీ సర్వరాయ వేదపాఠశాలను 1973లో సద్భావులు నెలకొల్పిరి. నాలుగు వేదములను ఒకే చోట బోధించుట ఈ వేదపాఠశాల విశేషత! ఇందలి విద్యార్థులు ప్రతి వేదమును కనీసము తొమ్మిది సంవత్సరములు పఠించుచున్నారు. ఉత్తీర్ణులందరూ వివిధ దేవాలయములలో వేదపారాయణము చేయుచు మన సంస్కృతి పురోగతికి సహృదయముతో సహాయము చేయుచున్నారు.

ప్రతి విద్యార్థికి ఉచిత వసతి, భోజన సదుపాయములను ఏర్పరుచుట కూడా ఈ వేదపాఠశాల విశేషతయే! ఈ పాఠశాలను ఆరంభమునుండి ఒక మితమైన ధర్మాదాయ నిధి ద్వారా నడుపుచున్నారు. కానీ, నిత్య జీవితమునకే ఖర్చులు పెరుగుతున్న ఈ కాలములో ఈ వేదపాఠశాల ఆర్థికముగ అనేక కష్టనష్టములను ఎదుర్కొనవలసిన పరిస్థితులలో నున్నది. మీ వంటి సహృదయులు చేయూతనిచ్చిన ఈ వేదపాఠశాల ఉన్నతాశయములతో మరింత ప్రయోజనకారి కాగలదని నమ్మకము. మీరు ఈ వేదపాఠశాల ఆర్థిక బాధలను తొలగించుటకు మీ ఔదార్య ఆర్థిక సహాయముతో తోడ్పడి ఈ వేదపాఠశాల ఔన్నత్యమునకు కృషి చేయవలసినదిగా ప్రార్థన. . . .

## KAPILESWARAPURAM VEDIC SCHOOL - AN APPEAL

Vedas are four sacred books of Hindu Religion. Primarily they proclaim means of peaceful co-existence through healthy mind and body. Hymns, prayers and rituals play a major role in the religious practice of vedas. Even after thousands of years of their existence, generations of our families have been unable to practice philosophy of vedas because of lack of enough knowledgeable teachers. Vedas are threatened with extinction just as latin, the mother of many European Languages.

At this crucial time, Sri Sarvaraya Veda Pathasala in Kapileswarapuram, East Godavari district in Andhra Pradesh has been started in 1973 with the express purpose of revival of teaching of vedas. It is one of the rare institutions teaching all four vedas under one roof. Minimum period of teaching each veda is 9 years. All graduated vedic students have been working in various temples thus helping to sustain our religious culture.

All students are offered free lodging and boarding. Although fortunately bestowed with a limited resource endowment, rapdily rising inflation has been taking toll on the financial viability of this Veda Pathasala. If like-minded well wishers like you come forward to establish an independent perpetually growing trust fund, it is sincerely hoped that this Pathasala can attract the best teachers and students. This appeal is to request you to be one of the saviours of teaching Vedas. For further information: Mr. Sastry L. Khambhampati, 15, Conduit Way, Colonia, NJ 07067. (201) 396-3941.

## సంస్కృతీ పరిరక్షణంటే:- భాష, నడవడిక, నృత్యం, గీతం, వ్యవహారం, ఆచారం — అర్థం చేసుకొనడం, నేర్చుకొనడం, పాటించడం, వితరణ చేయడం —

"అదిగో..... ....." (మంగళాది) కవర్ పేజీనుండి

"ముక్షేత్ జనార్దనాత్" అన్న వేదోక్తిననుసరించి - ఆ శ్రీనివాసుని నిలయం మోక్షపదమే - ఆ వేంకటాద్రి శ్రీ వేంకటపతికే సిరులైనది - భృగు మహర్షి పాదతాడనానంతరం - ఆ శ్రీనివాసుడు మరల "ఆకారత్రయ సంపన్నాం" అన శ్రీ పద్మావతీదేవిని పొందినది ఇచటనే గదా. - అదిగాక - శ్రీ వరాహమూర్తి నుండి, సిరికోసం సిరిని పొందినది ఆ వేంకటాద్రి పైననే - సకల సంపత్కరమైనది - ఎందుకంటే "ఆర్త విషణ్ణా శిథిలాంశ్చ భీతాః" లేదా "ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీచ" అనే - సర్వ పొందగలిగే స్థానం శ్రీహరి వాసము. శ్రీ "పావనములకెల్ల పావనమయము" అందుకే శ్రీ అన్నమయ్య గారి ఆచార్యవర్యులైన శ్రీ ఉదయవరుల వారు శ్రీ వేంకటాద్రిపై పాదం మోపనని, అంతటి పవిత్రస్థలముపై పాదస్పర్శ దోషమని, మోకాళ్ళ మీద దోగాడి వెళ్ళి - ఆ శ్రీహరిని దర్శించారుట - మరి పావనములకెల్ల పావనం - ఆ వేంకటాద్రి. ఆనాటి పోతన గారికి "మందార వనాంతరామృత సరసి ప్రాంతేందు కాంతోపలోత్పల పర్యంక రమా వినోది"గ ఆ శ్రీహరి గోచరిస్తే - ఆనాటి శ్రీ అన్నమయ్యగారికి పడివేల శేషుల పడగల మయమౌ శేష పర్యంకశాయిగ దర్శనమిచ్చాడు ఆ శ్రీహరి.

"శుభం భూయాత్" —— "అడియేన్"

"చేరి యశోదకు" .. (కవర్ పేజీ తరువాయి). 8వ పేజీనుండి.

అందుకని పురుషశబ్దం, పురుష సూక్తం వీరికే అన్వయిస్తుంది. "ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః" ఈ వేంకటాధీశుడు శరణాగతులకు సంగమమైనవాడు - శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారు పాటించిన దేశిక సాంప్రదాయానుసారం - "త్వత్పాదాంబుజ ప్రపత్త్యైరన్యన్నమే కల్పకోటి సహస్రేణాపి సాధనమస్తీతి మన్వానః" అన్న వాక్యం మీద మహా విశ్వాసం గలవారు. అందుకే - శరణాగతి తత్త్వాన్ని (ప్రపత్తి లేదు - భరన్యాసం - లేదా - ఆత్మార్పణం) ప్రస్తావించారు. "ఆనుకూల్యంచ సంకల్పం - ప్రాతికూల్యంచ వర్జనం, రక్షిష్యతి ఇతి మహా విశ్వాసం. గోప్తృత్వవరణం తథా - ఆత్మనిక్షేప కార్పణ్యే షడ్విధా శరణాగతిః" అన్న నిత్య సూరుల వాక్యాన్ని పాటించిన వారే తాళ్ళపాక వారి స్వాములు - .

"సమస్త సన్మంగళాని సంతు - సర్వే సాధు జనా సుఖినోభవంతు. శ్రీకృష్ణ నామ స్మరణేన శ్రీ కైవల్య ప్రాప్తిరస్తు" . . .

— అడియేన్.

మీ సలహాలు మాకు శిరోధార్యం

— పంపించండి — కె.వ.

# Dine in Elegance

We Extend This Invitation To Try

## THE FINEST INDIAN RESTAURANT

**Excellent Reviews & Recommendations**

**The New York Times**
**Asbury Park Press**
**Tri-Town News**

* Exotic Appetizers * Fresh Baked Breads * Soups

* Tandoori Specialities *

Vegetarian and Non-Vegetarian Cuisine
Catering For All Occasions & Full Take Out Service Available

# Palace of India

*Royal Indian Cuisine*

Pine Valley Plaza, 76 Highway 34, Matawan/Old Bridge, NJ




**(201) 583-0500**

Open 7 Days, Lunch 11:30 AM - 2.30 PM
Dinner 5:00 PM - 10:00 PM, Weekdays & Sunday
Dinner 5:00 PM - 10.30 PM, Friday & Saturday

**$5.00 OFF**
**Any Dinner for 2**
Good Mon thru Fri.
Cannot be combined with any other offer.
Exp.8/15/90

# నేస్తమా

-జలంధర

మనం నమ్మనట్టు నటిస్తూనే వాటిని మానమండీ మనం! నీ ఫ్రెండ్ హేమంత్ రోజా కుంకుమ పెట్టుకోనిది బైటకురారు, మా పెదనాన్న ఆదివారాలు గుమ్మడికాయ 'దృష్టి' తీయందే ఊరుకోరు. హోమాలు, పూజలు నవగ్రహ దానాలు... ఏది ఎవరు మానారండీ?

సుందరరావు మొదటిసారిగా కన్నీరు పెట్టుకున్నాడు. తెలిసీ తెలియని వయస్సులో అల్లరి చేసి దెబ్బలు తిన్నప్పుడు, కర్రాబిళ్ళా ఆడుకుంటూ నేలమీద పడి దోక్కుపోయినప్పుడు కలిగే దుఃఖం కాదది...

మనసు బాధ పడినప్పుడు...అదీ మరొకరి బాధకు, సాదా సీదా మొగవాడు అపూర్వంగా రియాక్టై కార్చిన కన్నీరు అది.

అతనికే ఆశ్చర్యంగా వున్నది అది సాధ్యమా అని.

కంప్యూటర్ ఇంజనీరు అయిన అతనికి పెరిగిన వాతావరణంలోకానీ, కాలేజీ జీవితంలోకానీ, ఎక్కడా కన్నీరు కార్చేటంతటి స్పందన కలగలేదు. కాళిదాసు మేఘ సందేశాన్ని కూడా పరీక్షలో ఏం జవాబు రాయాలన్న పాయింట్ ఆఫ్ వ్యూతో చదివేవాడు. మంచులో తడిసి కొత్త పెళ్ళికూతురులా తలకాయ వాల్చి అలవోకగా మొట్టమొదటి సూర్య కిరణాల స్పర్శకు పులకించిపోతున్న జూకా మందారాన్ని చాలా మెర్సిలెస్‌గా హైబిస్కస్ బొటానికల్ ఫామిలీ...వగైరా చెప్తూ, నోట్సు రాస్తూ ఏ రేకు కారేకు ఊడగొట్టి వాటిని ఎక్స్‌పరమెంటు చేసేవాడు.

కంప్యూటర్స్ ఎగ్జిబిషన్‌లో పరిచయమైన బి.ఎస్‌సి. అమ్మాయి చెమ్కీ చీరతో, రాళ్ళ జూకాలతో మారాడని ఏరాడ కొండ నీడల్లో అతనితో చిరునవ్వుల జిలుగు మాటలు అల్లుతూంటే, వింటూనే "ఎక్స్‌క్యూజ్ మీ...ప్లీజ్...నా చెప్పులు అక్కడ మర్చిపోయి వచ్చాను...ఎవడైనా ఎత్తుకు పోగలడు. మొన్న 75 రూపాయిల 95 పైసలు పెట్టి కొన్నాను" అంటూఇసుక దులుపుకుంటూ ఆ సౌందర్యమూర్తి మీద మంచి చూపు నల్ల చెప్పుల మీదికి మరల్చి చూస్తూ నడవగలడతను. అక్షరాల్లో చెబుతూంటే ఇదంతా ఆడ్‌గా వుందేమో కానీ, ఇందులో అనాలోచిత మేమిటిట? ఆదర్శాలతో బతికెయ్యడం పెద్ద గొప్పేం కాదు." అదే కోవకు చెందిన సుందరరావుకు కన్నీరు పెట్టించేటంతటి విలువైన దేవీ కనబడలేదు మరి.

కర్మ సిద్ధాంతం ప్రకారం అతను చాలా పుణ్యాత్ముడు. అన్నీ అమర్చుకుని పుట్టాడు కాబట్టి. బాధ, దుఃఖం, ఆలోచన ఇవన్నీ కొంచెం ఎదటి వాళ్ళ గురించి ఆలోచిస్తే వస్తాయి కానీ ఎవడి గోదు వాడు పడే వాడికి వచ్చేది తృప్తి, ఏదైనా లాభం లేనప్పుడు అసంతృప్తి

తప్ప మధ్యలో సిరి వెన్నెలలు, వెలుగు పొరలు, రంగుల వలయాలు వుండవు...తెలియవు కూడా.

ఇలా చాలా మంది బ్రతికేస్తున్నారు. అందులో 'లేమి' ఎవరికీ తెలియదు-అక్కర్లేదు కూడా.

సుందరరావు అలా బ్రతికేస్తూ వుండేవాడు ఆమె పరిచయం అయ్యేదాకా.

"మీకేమైనా బుద్ధుందా? కొత్త కంప్యూటర్‌కు అగరవత్తి, పూవులు పెడతారా? కొబ్బరి కాయకొట్టి హారతి ఇచ్చెయ్యకపోయారా

ఏకంగా?"

తన స్నేహితుడు పెట్టిన కంప్యూటర్ సెంటర్లోకి పనిమీద వెళ్ళిన సుందరరావు నిర్ఘాంత పోయి చూశాడు. స్నేహితుడి కేకలు విని ముందు ఆశ్చర్యం, తరువాత నవ్వు వచ్చాయి అతనికి.

మెల్లగా బేల చూపులు చూస్తూ, కొంగు మెలిపెడుతూ బారెడు జుట్టు, సోగ కళ్ళు వున్న ఆ తిట్లు తింటున్న అమ్మాయి వంక దృష్టి సారించాడు.

"కొత్త కంప్యూటర్ కదా అని..." నట్టుతూ సమాధానం చెప్పింది ఆ అమ్మాయి.



"అయితే...మిమ్మల్ని ఇన్‌ఛార్జ్‌గా వేశాం కదా అని ఇలా కొత్త కంప్యూటర్ వచ్చినప్పుడల్లా పూజలు, వ్రతాలు చేస్తారా? ఏకంగా సప్త గోదావరుల నుంచి నీళ్ళు పట్టుకొచ్చి అభిషేకం చెయ్యక పోయారా? పీడా వదిలిపోతుంది? మూర్ఖత్వానికీ, చాదస్తానికీ ఒక లిమిట్ వుండాలి...ఛా..."

స్ప్రింగ్ డోర్ ధమాలమని తోసుకుంటూ వెళ్ళి కుర్చీలో జారగిలబడి, కర్చీఫ్‌తో ఏసీ రూంలో పట్టిన చెమట తుడుచుకుంటున్నాడు హేమంత్.

"ఏమైందిరా?" నవ్వు అణచుకుంటూ అడిగాడు సుందరరావు.

"ఏమైందా? నా బొంద్దైంది... అసలే నాకు తిక్కరేగుతూంటే, మళ్ళీ మొదలెట్టనీయకు..." సీరియస్‌గా ముఖం తిప్పుకుంటూ అన్నాడు హేమంత్.

అతని బుంగమూతి, రోషం చూసి నవ్వాలనిపించినా, సభ్యత కోసమూ, కొంత అతన్ని కించపరచినట్టుంటుంది అనీ నవ్వు ఆపుకుంటున్నాడు సుందరరావు.

కానీ... నవ్వు — అది రానేరాదు, కానీ ఒక మూడ్‌లో వస్తే అంత అలివి తప్పిపోయేది మరొకటి లేదు. రాకూడని సమయాల్లో వచ్చి సీను అభాసు చెయ్యగల శక్తి దానికి చాలా ఎక్కువగా వున్నది. పైగా సుందరరావుకు ఊహ లెక్కువ. కొన్ని వందల మంది చప్పట్లు కొడుతూంటే మాయాబజారులో లక్ష్మణ కుమారుడి చేతుల్లా అతుక్కుపోతే...

ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ నగరంలో సోడా బాటిళ్లలో బ్లేడ్లు పెట్టి రౌడీలు ఎగరకొడుతుంటే, రష్యన్ సర్కస్‌లోలా ఎవరు విసిరిన బాటిల్ మూడు పల్టీలు కొట్టి వాళ్ల నెత్తే పగల కొడితే... ఇల్లాంటి దిక్కుమాలిన ఊహలు వచ్చి రాకూడని సమయంలో నవ్వు వస్తుంది సుందరరావుకు. అలాగే ఇప్పుడు ఆ తిట్లు తిన్న అమ్మాయి పట్టు పరికిణీ, ఓణీ జాకెట్టు వేసుకుని మట్టి గాజుల చేతితో కంప్యూటర్‌కు పూజచేసి హారతి ఇవ్వడం, కంప్యూటర్‌లోనించి అమ్మవారు ప్రత్యక్షమై ఆశీర్వదించడం లాంటి దృశ్యం ఊహల్లోకి వచ్చి నవ్వాగడంలేదు అతనికి.

"ఏరా? పుక్కిలింతలుగా నవ్వు వస్తోందేం?" సీరియస్‌గా లేస్తూ అన్నాడు హేమంత్.

"అదికాదురా!"... నవ్వుతూ తనకు వచ్చిన ఊహ స్నేహితుడికి చెప్పాడు సుందరరావు. ఒద్దను కుంటూనే ఆ ఊహా చిత్రానికి హేమంత్ కూడా నవ్వేశాడు.

"అది కాదురా! ఆ పిల్లకు అంత చాదస్తం ఏమిటసలు? చదువుకున్న పిల్ల పైగా... ఛా! ఛా! మా ప్రొప్రైటర్‌గారి తమ్ముడి కూతురు కాబట్టి వదిలేశాను కానీ, మరొకర్తైతేనా?..."

"ఏమో పాపం... ఆ అమ్మాయి నమ్మకాలు ఆ అమ్మాయివి..." సీను లైటర్ చెయ్యడానికి ప్రయత్నిస్తూ అన్నాడు సుందరరావు.

"ఏమిటి ఇంకేం... హోమం పెట్టి సాంబ్రాణి పొగ వెయ్యమను కంప్యూటర్‌కు... తగలడిపోతుంది... ఛా ఛా! దేశం ముందుకు పోవాలంటే ఎలా పోతుంది? ఎప్పుడు అడ్వాన్స్ అవుతారు ఈ జనం?!"

హేమంత్‌ను డైవర్ట్‌చేసి, కబుర్లు చెప్పి, ఏదో అఫిషియల్ వ్యవహారాలు మాట్లాడి ఆఫీసు రూం నుంచి బైటపడ్డ సుందరరావు ఆలవోకగా చూశాడు. టెలిఫోను దగ్గర కూర్చుని కిటికీలోనించి ఆకుపచ్చటి చెట్టుమీద వాలిన చిలకలగుంపును తదేకంగా చూస్తోంది ఆ అమ్మాయి...

"ఆకులో ఆకునై..." ఎక్కడో విన్న పాట గుర్తుకు వచ్చింది సుందరరావుకు.



ఒక మొగమనిషి, మరొక ఆడ మనిషి పొరపాటునో, బలవంతానో పెళ్ళి అనే లైసెన్సుతో శారీరకంగా ఒకటైనప్పుడు క్షణికావేశం వాళ్ళను దగ్గరకు తీసుకువస్తుంది. 'అది శాశ్వతం కాదు, గొప్పదీ కాదు. మెంటల్ లెవెల్లో కలిసినప్పుడే దాని గొప్పతనం మనిషికి జీవితాన్నిస్తుంది.

గడపదాటుతూంటే మామిడాకు తోరణాలు తలకు తగిలాయి. కొత్తగా గృహ ప్రవేశం చేశారు. హేమంతుదే ఆ ఇల్లు. స్కూటర్ పక్కన నవగ్రహ హోమం కోసం చేసిన యజ్ఞవేదిక దాటుకుంటూ వెళ్ళిపోయాడు సుందరరావు.

**　　**　　**

ఒకవారం రోజుల తరువాత...

ఏడున్నరకల్లా ఫస్ట్ బాచ్ స్టూడెంట్స్ వచ్చి నిలబడి వుంటే, వాకిట్లో ముగ్గు వెయ్యలేదని ఆ అమ్మాయి ఆపిందని ముగ్గు వేసిన తరువాత కానీ లోపలికి రానియ్యలేదని తెలిసి మరొకసారి ఫైరై పోయాడు హేమంత్ ఖర్మకాలి, ఆఫీసులోనూ అక్కడే వున్నాడు సుందరరావు.

ఆ సాయంత్రమే పాండురంగడి ఆలయం నుంచి బయటకు వస్తూ కనబడింది స్నేహ... ఆ అమ్మాయి పేరది.

ఆ అమ్మాయి, ఆ ఒద్దిక చూసి పొద్దున సీనంతా గుర్తుకు వచ్చి జాలేసింది సుందరరావుకు.

ఎలా వున్నారు ఈ కాలం పిల్లలూ?! ఎం.ఎ. చదువుకున్న ఈ పిచ్చిపిల్ల చాదస్తం వల్ల ఎన్ని తిట్లు తింటోంది?!

ఆ కదుపుమంటలో ఆరోజు పొద్దున ఆ అమ్మాయి గురించి చాలా వివరాలు చెప్పాడు హేమంత్. తల్లీ తండ్రీ పోతే బామ్మగారు పెంచింది ఆ అమ్మాయిని. పెద తండ్రే పెద్ద దిక్కు. ఎం.ఎ. ఈస్తటిక్స్ చదివింది. నాలుగు నగలూ నట్రా చేయించి, ఒక లక్ష రూపాయిలు కట్నం ఇచ్చి పెళ్లి చేసి బాధ్యత వదిలించుకోవాలని చూస్తున్నాడు పెదనాన్న. పెదతల్లితోనూ, ఆవిడ పిల్లల జెలసీలతోనూ బాధపడుతోందని, ఈ కంప్యూటర్ డివిజన్‌లో

ఉద్యోగం ఇచ్చారు ఆయన ఈ అమ్మాయికి.

"హల్లో"! పలకరించాడు సుందరరావు.

"హల్లో"... గాలికి ఎగురుతున్న పయిట చెంగును బిగించి ముంగురులు సరిచేసుకుంటూ అతని కళ్లల్లోకి సూటిగా చూసి నవ్వింది స్నేహ... ఆ కళ్లు... ఎంత నిర్మలంగా వున్నాయి?! అనిపించింది చటుక్కున అతనికి.

'ఏమిటి గుడికా?' ఏదో మాట కలపాలి కాబట్టి చచ్చు ప్రశ్నలాంటిది అడిగాడు ఆమె చేతిలో పూలసజ్జలో కొట్టిన కొబ్బరికాయ చూస్తూ కూడా.

అతని విషయం గ్రహించినట్టు చిన్నగా నవ్వి, అక్కడే మెట్టులాంటి గట్టుమీద కూర్చుంది స్నేహ.

"మీ సబ్జెక్ట్ ఈస్తటిక్స్‌లాగా..." మెల్లిగా మాటల్లో పెట్టాడు అతను.

చిన్నచిన్నగా మాటలు పేరుస్తూ, మధ్యలో సన్నసన్నగా నవ్వుతూ మాట్లాడుతున్న ఆ పిల్ల గొప్పగా మాట్లాడగలదని అర్థమైంది సుందరరావుకు— కొంచెం ఆశ్చర్యంకూడా వేసింది.

"మా ఫ్రెండ్‌కు మరీ షార్ట్ టెంపరు... నిజమే... కానీ, మీరు కూడా ఈ ఇరవయ్యొకటవ శతాబ్దంలో ఇంతదాన్నేమనంటారు?! చాదస్తం... ఏమిటండీ మరీను..."

ఇసుక వంక చూస్తూ మాట్లాడలేదు కొంచెం సేపు. స్నేహ వున్నట్టుండి—

"మనం నమ్మనట్టు నటిస్తూ వాటిని మానమండీ మనం?! నీ ఫ్రెండు హేమంత్ రోజూ కుంకుమ పెట్టుకోనిది బైటకు రారు... మా పెదనాన్న ఆదివారాలు గుమ్మడికాయ 'దృష్టి' తీయందే ఊరుకోరు. అరిటాకులు, మామిడి తోరణాలు, హోమాలు, పూజలు, నవగ్రహ దానాలు... ఏది ఎవరు మానారండీ?!"

"నిజమే... కానీ అవన్నీ ఎవరో పెద్ద వాళ్లు చెప్పారు కాబట్టి కాని..." నసుగుతూ అన్నాడు సుందరరావు. ఇంతసూటిగా అడుగుతూంటే సమాధానం అతని దగ్గర లేదు మరి.

"నాది నమ్మకం... మూఢత్వం కాదు. మా ఇంట్లో వాతావరణంవల్ల నాకు కొన్ని అలవాట్లు వచ్చాయి. కానీ, వాటికి అర్థం తెలియకుండా నేను ఆచరించే రకాన్ని కాదు. గాలిలో మంచి, చెడు వైబ్రేషన్స్ రెండూ వుంటాయి సుందరరావుగారూ! కేవలం మంచిని వైబ్రేట్ చెయ్యగల "ఏంటినా" లాంటి వస్తువులను ఆచారంగా చేశారు మన వాళ్లు. మన చుట్టూ వాతావరణం అంతా ఏటమ్స్‌తోనూ, సబ్ ఏటమిక్ పార్టికల్స్‌తోనూ నిండి వున్నవి అవునా?! సౌండు దానిని వైబ్రేట్ చేస్తుంది. మంత్రం, తంత్రం, స్తోత్రం వాటికోసరమే ఏర్పడ్డాయి..."

మంత్రముగ్ధుడిలా వింటున్నాడు సుందరరావు. ఏ కొత్త వస్తువు వచ్చినా, కొత్త బట్టలు కట్టినా పసుపు పెట్టి కట్టుకోమంటారు. పసుపు కేవలం ఏంటీ బాక్టీరియల్ అనేకాదు. థాట్‌కు గొప్ప వైబ్రేషన్ వున్నది. పాజిటివ్ థాట్‌తో ఎనర్జీని ట్రాన్స్‌ఫర్ చెయ్యగల మీడియంలు పసుపు, కుంకుమ, విభూది, అగరుబత్తి వగైరా..., ఏకొత్త వస్తువైనా కానీయండి బంగారు నగనుంచి, కంప్యూటర్ వరకూ, రకరకాల చేతులు మారి, వాళ్ల ఆలోచనలను, వైబ్రేషన్స్‌ను కూడకట్టుకుని మన దగ్గరకు వస్తాయి. అవి మన జీవితంలోని హార్మనీని వాటి శక్తిని బట్టి డిస్ట్రబ్ చెయ్యగలవు. అది న్యూట్రలైజ్ చెయ్యడం కోసరమే మంచి సంకల్పంతో పెద్ద వాళ్లు ఆశీర్వచనంలాంటి మాటలతో మనకు పసుపుపెట్టి మంచి గుడ్డలిచ్చినా... మరేమిచ్చినా అర్థం అదే. ఏటన్నింటికీ సైంటిఫిక్ బేసెస్ వున్నది. ఇప్పుడు కొన్నింటికి అర్థం తెలియకపోయినా, ఫ్యూచర్‌లో తెలుస్తుంది..."

నోరు తెరుచుకుని వింటున్నాడు సుందరరావు. ఆ అమ్మాయి... అలా మాట్లాడుతుందని, అలా మాట్లాడగలదనీ అనుకోలేదు అతను. ఆ పిల్ల మాటల్లో అర్థంకన్నా, ఆ మాటల్లో స్థిరత్వం, ఆలోచనా జ్ఞానం అతణ్ణి ఆశ్చర్య పరచింది.

పక్కన ఒక చిన్న రాయి వుంటే కొబ్బరికాయ కొట్టాలని ప్రయత్నిస్తోంది ఆమె. రెండు అరచేతుల మధ్య పెట్టి విరిచి ముక్కలు పెట్టాడు సుందరరావు.

అభినందిస్తున్నట్లు నవ్వింది కళ్లతో స్నేహ. స్నేహ ఆ కళ్లల్లో స్నేహం. ఆ క్షణంలో ఆ పిల్ల గొప్ప ఆత్మీయురాలిలా అనిపించింది అతనికి.

పక్కన ఇసుకలో ముగ్గులు గీస్తూ, చటుక్కున తలెత్తి, "ముగ్గు కోసరం పంతం పట్టావన్నారు మీ ఫ్రెండు. నాకు ఆ నాలుగు గీతల మీదా చాలా నమ్మకం. మన పాతతరం వాళ్లు దేముడి దగ్గర వేసే ముగ్గులు గమనించారా?! అటామిక్ స్ట్రక్చరర్ ఫిగర్స్ అవి. జనిటిక్ సైన్సు చెప్పే యంత్రాల్లాంటి ముగ్గులు అవి. ప్రతిక్షణం మన చుట్టూ వుండే నిత్య చైతన్యాన్ని సత్యమని మర్చిపోకుండా గుర్తుపెట్టుకునే సింబల్స్ అవి. మనం గొప్ప థాట్‌తో వేసిన ముగ్గు, దైవిక శక్తుల్ని ఆహ్వానిస్తుంది. ఓ దుష్టపు ఆలోచన వున్నవాడినైన అక్కడే న్యూట్రలైజ్ చెయ్యగలదు. మీకు "లక్ష్మణ రేఖ" గుర్తులేదూ?! ముగ్గులు అలంకారం మాత్రం అనుకుంటే దాని పవరు వుండదు. పదిమంది వచ్చిపోయే కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ అది. అసలే మనుష్యుల్లో కృత్రిమతా దాంభికత, మూర్ఖత్వం ఎక్కువ. అవన్నీ వాతావరణాన్నే మార్చేస్తాయి. బలమైన మన **భావన** వలయాలే మన వాతావరణాన్ని చాలావరకు ఇన్‌ఫ్లుయన్స్ చేస్తాయి. కొన్ని ఇళ్లు చూడండి. ఆత్మీయతతో ఆహ్వానిస్తున్నట్లుంటాయి. కొన్ని ఎంతో ఖరీదైన పాలరాతి సమాధుల్లా వుంటాయి. ఎందుకంటే... ఇదే కారణం..."

ఏమిటీ పిల్ల?! ఆలోచనల మీద కంట్రోలు పోయింది సుందరరావుకు. ఆమె మాటల్లో తెలివితేటలు చూపించుకోవాలన్న అహం లేదు. తను నమ్ముతున్న సిద్ధాంతం మీద గౌరవం వున్నది. దాన్ని విడమరచి చెప్పగల ధైర్యం వున్నది.

"మీరు చాలా గొప్పగా ఆలోచిస్తున్నారు..." తెలియకుండానే అనేశాడు అతను.

చిన్నగా నవ్వింది ఆమె. "ఆలోచన ఒక్కటే కాదు. ఆచరణ కూడా నాది. జీవితానికి పనికిమాలిన జ్ఞానం వల్ల ఉపయోగం ఏమిటండీ?!"

ఆ క్షణంలో ఆ పిల్లలో హేమంత్‌చేత తిట్లు తింటూ తలకాయ వంచుకున్న అమాయకురాలు కనిపించలేదు సుందరరావుకు. ఎవరో దేవతామూర్తి మాటల ప్రతిధ్వని ఆమె రూపం దాల్చిందనిపించింది.

** ** **

చాలా త్వరగా వాళ్ల స్నేహం పెరిగింది. చాలా తమాషా అయిన విషయం ఏమిటంటే, సెంటిమెంట్స్ లేని సుందరరావు ఆవిడలోని స్నేహితురాల్ని మాత్రం చూడగలగడం. దానికి కారణం నిజాయితీగా ఆలోచిస్తే, కేవలం తన సంస్కారం మాత్రం కారణం అనుకోవడం లేదు అతను. ఎందుకంటే ఆడపిల్ల కనబడగానే అతని నాలుక ఎంత అసహ్యాకరమైన పదజాలం ఉపయోగించేదో తెలుసతనికి. కాబట్టే, ఈ పరిచయంలో స్నేహం నిలబెట్టింది ఆ పిల్ల సంస్కారమేననిపించింది అతనికి.

[illegible]త్రి కాస్మిక్ ఎనర్జీలు, గొప్ప పుస్తకాలు... ఇలా చాలా మాట్లాడేది ఆమె. ప్రతిదానికీ తనకు తెలిసినంతలో అర్థం చెప్పేది.

ఇంత విచిత్రమైన ఈ అమ్మాయికి 'పెళ్ళి' పట్ల అభిప్రాయం ఏమిటా? అని ఆశ్చర్యపడుతూండేవాడు సుందరరావు.

"ఒక మొగమనిషి, మరొక ఆడమనిషి పొరపాటునో, బలవంతానో పెళ్లి అనే లైసెన్స్‌తో శారీర కంగా ఒకటైనప్పుడు ఫిజికల్ ప్లేన్‌లో మామూలు ప్రపంచం దృష్ట్యా దగ్గరైనా, కేవలం క్షణికావేశం వాళ్లను దగ్గరకు తీసుకువస్తుంది కానీ, అది శాశ్వతం కాదు. గొప్పదీ కాదు.

మెంటల్ లెవల్లో కలిసినప్పుడే దాని గొప్పతనం మనిషికి జీవితాన్నిస్తుంది. బ్రతుకును అమృతమయం చేస్తుంది. కానీ దురదృష్టవశాత్తు ప్రస్తుతం మన పెళ్లికి నిర్వచనం మరొక రకంగా వున్నది. అందుకే ఆరుగురు పిల్లల్ని కన్నా కలిసి బ్రతుకుతున్నా, నగలూ చీరలతో గడిపేసే మా అమ్మకు పెదనాన్న ఎప్పటికీ అర్థం కాడు. ఆయన ఇష్టాలేమిటో ఆవిడకు ఇప్పటికీ తెలియదు. ఆవిడ ఆలోచనలేమిటో ఈయనకు ఎప్పటికీ అర్థం కావు. పాపం ఆయన ఓదార్పు కోరుకుంటూ ఎవరో స్నేహితురాల్ని వెదుక్కున్నాడు. అది బ్లాక్‌మెయిలింగ్ పాయింటుగా మా అమ్మ ఆయనను సాధించి డైమండు నెక్లెస్‌కు అప్లికేషన్ పెడుతోంది. దీనిపేరు పెళ్లా? ఎంత నైచ్యం!"

ఇలా మాట్లాడే ఆ అమ్మాయి మీద రోజు రోజుకూ గౌరవం పెరిగిపోతోంది సుందరరావుకు. కానీ, ఒక నాడు ఆమె మాట్లాడేవన్నీ అవాకులూ చెవాకులూ అనాలన్నంత కోపం వచ్చింది ఆ విషయం వినగానే.

హేమంత్ చాలా పశ్చాత్తాపంతో మాట్లాడుతున్నాడు. నాకేం చెయ్యాలో తెలియడం లేదురా.. ఆ రోజు పార్టీలో మరో రెండు పెగ్గులు ఎక్కువ పడ్డాయి.. వర్షం.. ఆఫీసులో నా గది తాళాలు మర్చిపోయాను. అర్థరాత్రి తలుపులు తెరిచింది స్నేహ. ఆ చీకట్లో, ఆ మూడ్‌లో ఏమైందో తెలియలేదు.." హేమంత్ మాట్లాడుతున్నాడు.. అది కన్ఫెషన్‌లా వున్నది. అందుకు మరీ ఆశ్చర్యంగా వున్నది సుందరరావుకు. గర్ల్ ఫ్రెండ్స్, వాళ్లతో లావాదేవీలు ఇద్దర్లో ఎవరికీ కొత్త కాదు. కానీ స్నేహ విషయం 'ఆ.. మామూలే' అని ఎందుకు అనుకోలేకపోతున్నాడు?! అయినా ఆ అమ్మాయి ఎలా లొంగింది?! ఇన్ని కబుర్లు చెపుతుందే?!

ఏం చెయ్యాలి?! పోనీ హేమంత్ ఆమెను పెళ్లి చేసుకుంటే?! కానీ హేమంత్ కులం వేరు. పైగా ఇరవై లక్షల కట్నంతో అతని కోసం మేనకోడలు సిద్ధంగా వున్నది. అది మానుకుని ఈ దిక్కూ-మొక్కూ లేని పిల్లను చేసు కుంటాడా?!

"దీనికి ఏ వైబ్రేషన్ కారణం?" ఒళ్లు మండిపోతూంటే మహా వెటకారంగా అడిగాడు స్నేహను ఆ సాయంత్రం గుడిలో.

"ఆడది, చెడిపోవడం.." ఈ మాటలు మామూలు మగవాడికి చాలా ప్రత్యేకమైన అర్థంతో కనబడతాయి మరి.

"అవును.. అదే కారణం.." స్థిరంగా స్నేహ అన్న మాటల్లో పదును అతన్ని కొంచెం విచిత్రంగా భయపెట్టింది.

"అంటే?"

"నా ఆలోచనలే అతణ్ణి ఆహ్వానించాయి. అతనంటే.. అతనంటే నాకు చాలా ఇష్టం, ప్రేమ, ఆరాధన.." దోసిట్లో మొహం దాచుకుని ఏడుస్తూ అన్నది ఆ పిల్ల.

అదుగో ఆ క్షణంలో మొదటిసారిగా కంటతడి పెట్టాడు సుందరరావు. అతనికే తెలియకుండా అతని

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

## DIGITAL SYSTEM

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")

ASK FOR BELANI

### R.K. VIDEO DUB, INC.

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.



DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

WE DO VIDEO COVERAGE OF WEDDINGS
$35 — ½ Hour (min. 3 Hrs.)

**SPECIAL OFFER**

## GET $5 OFF

**Regular Price of $39.95 per tape up to 3 hours**
**WITH THIS COUPON**
(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

**EXTRA COPY $15 ONLY**

---

## LAKSHMI PALACE

**********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

★ SAREES
★ GROCERIES
★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

---

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

*********************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*********************************************

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE. | 85 BRUNSWICK WOOD DR. |
| NEW BRUNSIWCK | EAST BRUNSWICK |
| NJ 08901 | NJ 08816 |
| (201) 246-7171 | (201) 238-6644 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE

---

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocer
*Jewelry (Semi-Precious Stones, Crystals etc
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi
Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

**OPEN SEVEN DAYS A WEEK**
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

గుండెల్లో వెచ్చని పొంగు. పసిబిడ్డలా, పాలవెన్నెలలా కనబడే స్నేహ రూపాన్ని దగ్గరకు తీసుకోవాలని, తల్లిలా, చెల్లిలా ఆదరించాలనీ, గౌరవించాలనీ ఎన్నో ఆలోచనలు.. సముద్రపు పొంగులాంటి భావాలు..

లౌక్యమూ ఆర్ద్రతా ఒకదానిమీద మరొకటి సముద్రపు కెరటాల్లా పొంగిపొర్లి విడివడుతున్నాయి.

"అయినా.. అతను తొందరపడి వుండకూడదేమో.." అతని గొంతు అతనికే గాద్గదికంగా వినిపించింది.

"లేదు.. అతని తొందరపాటుకన్నా, నేను అతణ్ణి కాదనలేకపోయానేమో.. ప్రేమంటే.. ఎలా చెప్పను సుందరరావుగారూ?! పదిమందిలో నాకు ఎంతో దూరంగా అతడు నిలబడి మాట్లాడుతున్నా నా అర చేతులు చెమ్మబడిపోతాయి. పాదాలు మొరాయిస్తాయి. తలకాయ ఎత్తి అతని కళ్లల్లోకి చూసి మాట్లాడతాను నేను. పారిజాతాలు కోస్తూ నేను మానసికంగా అతని పాదాలకు పూజచేసే పిచ్చిదాన్ని. ఎలా చెప్పను మీకు!! నా అలంకరణ, నాలోని తియ్యటి ఆలోచనలు అన్నీ నాలో దాచుకున్న అతనికి చెప్పుకునేదాన్ని. అతనిలో అతనికే తెలియని కొన్ని గొప్ప గుణాలున్నాయి. స్నేహ శీలి, మేధావి, గొప్పగా మాట్లాడగలడు. కార్యవాదీ సౌమ్యుడు. అవసరం వస్తే తప్ప కనీసం ఎవరితోనూ కరుగ్గా మాట్లాడడు. అటువంటి వ్యక్తి నా వాడుగా ఆరాధించాను. అందుకనీ, అతను నా దృష్టిలో తప్పు చెయ్యలేదు.. అది అంతే.."

"మరి.. ఇది రైటా? దీని పరిణామం?" వింటూనే చటుక్కున అన్నాడు సుందరరావు. గత గంటలోనూ అతనికి జీవితం గురించి చాలా ఎక్కువ తెలిసిపోతోం దన్న భావన కలుగుతోంది.

"ఏముంది?" నిర్లిప్తంగా అన్నది స్నేహ.

అతను మిమ్మల్ని పెళ్లి చేసుకోకపోతే.. కారణం, పరిస్థితులు అన్నీ వివరించి చెప్పాడు సుందరరావు.

తలకాయ వంచుకుని అన్నీ విన్నది ఆమె.

"ఇదేదో బ్లాక్‌మెయిలింగ్ పాయింటుగా అతణ్ణి పెళ్ళికి ఒప్పించాలని ప్రయత్నించడం నైచ్యం సుందర రావుగారూ! నాకు అతనంటే ఆరాధన వుండచ్చు. కానీ, అతని కోరిక క్షణికం. దానికి అతణ్ణి బంధించి, శిక్షించడం అమానుషం. ఇవ్వాళ పెళ్లికి అతను ఒప్పుకో నంత మాత్రాన అతణ్ణి నీచుడనీ, దుర్మార్గుడనీ నేను ఆరాధించే ఆ వ్యక్తిని అనలేను, అనను. జీవితం చాలా గొప్పది. అతడు నాకు కాకపోయినా, అతడి జ్ఞాపకాలతో బ్రతకగలను నేను.

"పోనీ మరొకర్ని ఎవరినైనా పెళ్లి.." అసలు నేను ఇంత ఓవర్ ప్రొటెక్టివ్‌గా ఎందుకు ఫీలౌతున్నాను?! తనలో తను ప్రశ్నించుకుంటున్నాడు సుందరరావు.

"సారీ! అతడి స్థానంలో సెక్యూరిటీ కోసరం మరొక వ్యక్తిని ఊహించలేను నేను.."

"కానీ, మీరు హేమంతు గురించిన నిజాలకన్నా ఊహలెక్కువ అనుకోండి. అప్పుడు?!" పట్టుదలగా అన్నాడు సుందరరావు.

"నో.. నాకు అతను తెలుసు.."

అది ఆమె 'ప్రేమ' ఇచ్చిన మూర్ఖత్వమా, లేక ఆమెలోని ఆరాధన దాన్ని నిజంగా మారుస్తుందా?

ఏం మాట్లాడాలో అర్థం కాలేదు సుందరరావుకు.

"మరి మీ నిర్ణయాలవల్ల మీకు చాలా బాధలు కలగచ్చేమో.."

"తప్పదు.. దానికి మానసికంగా రెడీ అయిపోతాను. ఈ ప్రపంచ చిన్న ఇంటర్వ్యూ దగ్గర నుంచి, పెద్ద ఐ.ఎ.ఎస్. పరీక్ష దాకా టెన్షను, బాధ తప్పదు. మరి ఇది నా జీవన్మరణ ప్రశ్న. దీని కోసరం నిలబడతాను నేను.

అగ్నిప్రవేశం, బహిష్కారం చేసిన రాముణ్ణే సీత, రాయిని చేసిన గౌతముణ్ణే అహల్య ఎందుకు ఆరాధించారా? అన్న ప్రశ్నకు ఆ క్షణంలో సమాధానం దొరికిందనిపించింది అతనికి.

చాలాసేపు మౌనంగా ఆమె వంకా, సముద్రం వంకా మార్చి మార్చి చూశాడు సుందరరావు.

మెల్లిగా లేచాడు.

దూరాన గుడి దీపాలు.. "పరమేశ్వరా! నీ ఉనికిని ఏనాడూ నేను గుర్తించలేదు. కానీ, ఈ రోజు గుర్తించి అడుగుతున్నాను. ఎంతటి గొప్ప వ్యక్తి ప్రేమను మిస్ అవుతున్నాడో హేమంత్ తెలియచెప్పగల శక్తి నాకియ్యి.." మొట్టమొదటిసారిగా దేవుణ్ణి ప్రార్థిస్తూ ముందడుగు వేశాడు సుందరరావు.

ఎందుకో వెనక్కి తిరిగి చూశాడు.

వెన్నెల వెలుతురువాయుల్లో స్నేహ..

అది ఆమె నమ్మకాన్ని వెలుతురుగా మారుస్తున్న ఆరాధనా? అవును. అది కాలమే నిర్ణయిస్తుంది.




— షేక్ కరీముల్లా (బాపట్ల)

"ఎందురా నా కళ్ల మూస్తున్నావు?"

"అది కాదు తాతయ్యా! నువ్వు కళ్ళు మూస్తే బోలెడంత డబ్బు, ఆస్తి వస్తుందని నాన్నగారు అంటేనూ...!"


# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

అతను లోపల కదుగుపెట్టగానే అంతవరకు గుమ్మం దగ్గర నిలబడ్డ ఆమె రోడ్డుకేసి అటు ఇటూ చూసింది. అంతా నిర్మానుష్యంగా వుండడంతో చటుక్కున తలుపు మూసి గడియపెట్టింది.

అతను గుమ్మం దగ్గరే ఆగిపోయి బిత్తర చూపులు చూస్తున్నాడు. అతని కాళ్ళు నేలమీద సరిగా నిలవడం లేదు. ఆమె అతనికి కళ్ళతో ధైర్యం చెప్పి తన వెంట రమ్మంది. అతనేదో మాట్లాడబోయాడు. ఆమె చూపులతోనే వారించింది. ఆమె తిన్నగా బెడ్‌రూమ్‌లోకి దారితీసింది. ఆమె వెంట అతను...

"అమ్మగారూ..." అతని కాళ్ళు వణుకుతున్నాయి. ఆ నాలుగక్షరాలు కూడా స్పష్టంగా పలుకలేకపోయాడు.

"నీ కళ్ళకు నేనంత పెద్దదానిలా కనిపిస్తున్నానా?" సినిమాల్లో రచయిత రాసిన వాక్యాన్ని కెమేరా ఎక్స్‌ప్లాయిట్ చేసినట్టు - ఆమె సమ్మోహనమైన చూపు ఆమె ప్రశ్నలోని ధ్వనిని స్ఫురింపచేసింది.

బదులు చెప్పడానికి అతనికి మాటలు దొరకలేదు. తలవంచుకుని ఆమె చీరకట్టులోని నైపుణ్యాన్ని ఆబగా చూస్తున్నాడు.

"అసలు ఈ జాకెట్లు నా అందాన్ని సగం చంపేస్తున్నాయి. అది జాకెట్లిచ్చి ఎవరో ముసిలాడి చేత కుట్టిస్తున్నారు... చూడు ఈ చేతులూ మెడ ఎంత లూజుగా వున్నాయో..." జాకెట్టును చూపించడాని కనువుగా పైటను తప్పించింది.

"మీ పెర్సనాలిటీకి నీనెక్ జాకెట్లు బావుంటాయి."

"నేను నీ కంటికి ఎలా అందంగా కనిపిస్తానో ఆ మోడల్‌లో కుట్టు. అతికినట్టు వుండే జాకెట్లంటే నాకు బాగా ఇష్టం. షేపులు బాగా కనిపించాలి... నువ్వు కొలతలు తీసుకుని కుడతావనే లోపలకు పిల్చింది..."

"అవసరం లేదు... మీ కొలతలు నాకు తెలుసు..."

"ఎలా?" ఆమె కళ్ళు మిలమిల మెరిశాయి.

అతడి నోట్లోంచి సమాధానం రాలేదు

** ** ** **

నిద్రలో పళ్ళు నూరిన రాంబాబు ఉలిక్కిపడి లేచాడు. గడ్డివాముకి చేరబడ్డాడేమో ఒళ్ళంతా దురదగా వుంది.

కళ్ళు తెరచి చూస్తే ఎదురుగా పంట కళ్ళంలో-

నుసిముద్రలు వేసివున్న ధాన్యం రాశి, కనుచూపు మేర కోసిన వరిచేలు, దూరంగా చెఱకు తోట... సందేహం లేదు. తను వున్నది పొలంలోనే! అయితే ఇంతసేపు తన కళ్ళముందు జరిగిన దృశ్యంలో పద్మ, రాజా... అంతా పగటి కల! 'అమ్మయ్య' నిశ్వాసంతో అతని గుండెలు తేలికయ్యాయి.

రాంబాబు గాబరాను చూసి కిసుక్కున నవ్వాడు పాలికాపు నారాయుడు.

"నువ్వెంతసేపయిందిరా వచ్చి?"

"ఇప్పుడే, ఓ సెనమయింది కాని బాబూ, గొప్పగా కాపలా కాసేస్తున్నారులెండి. పగటాల నిద్దరోవడమే కాకుండా పలవరింతలు కూడాను. ఏ సినామా యాక్టర్ యిన్నయినా కల్లోకొచ్చిందేటి బాబూ?"

"ఏ వెధవ వేళాకోళం చాలుకాని, హోర్మూనుకో మొద్దు సన్నాసి. రాత్రంతా హాయిగా గురకపెట్టి నిద్ర పోయావు. కంటిమీద కునుకులేకుండా తెల్లవార్లూ కాపలా కాసింది నేను. ఇప్పటివరకు మెలకువగానే వున్నాను. ఇప్పుడే చిన్న కునుకు పట్టినట్టుంది. అయినా నేను రాశి దగ్గరుండగా గింజ ముట్టుకునే దమ్మెవడికుందిరా?" అంటూ మీసం చేత్తో సవరించుకున్నాడు, ముప్పయ్ అయిదేళ్ళ రాంబాబు.

"బాబుగారూ... మీ గురించి ఢిల్లీదాకా సెప్పుకుంటున్నారటగాని... రేత్రికైనా ధాన్నెం యిల్లు సేరేట్టు సూడండి. రేపు ముత్తేలమ్మ సంబరాని కెల్దామనుకుంటున్నాను. మూడు గంటల కల్లా మనుసులొచ్చేత్తామన్నారు. మీరోపాలెల్లి ఆ ట్రాక్టరోడికి సెప్పిరండి - బేగా రమ్మని."

"అలాగే! టీ తీసుకొస్తానన్న మా చిట్టిబాబు కూడా వూడిపడలేదు. నేనింటికెళ్ళి టీ తాగి ట్రాక్టరు పురమాయించి వస్తాను. మా చిట్టిబాబు ఏ అడ్డదారినైనా వస్తే - యిక్కడే వుండమను. కోళ్ళకి బుద్ధిచెప్పి అత్తరంకోయిందన్న సామెతగా చెయ్యక - జాగ్రత్తగా కాపలా కాయి. గంట తిరక్కుండా వచ్చేస్తాను" అంటూ పైకి లేచి - వంటిమీద గడ్డిపరకలు దులుపుకొని, టవలు తీసి భుజం మీద వేసుకొన్నాడు రాంబాబు. లుంగీ ఎగ్గట్టి సైకిలు వరకు వెళ్ళినవాడు - మళ్ళీ వెనక్కొచ్చి గడ్డి మేటుకు చేరేసిన బల్లెం కర్ర చేతిలోకి తీసుకున్నాడు.

"పగటాల దాని సనేటండి?" అన్నాడు రాంబాబు నాలకాన్ని చూసి అనుమానించిన నారాయుడు.

"చేతిలో కర్రుండడం ఎందుకైనా మంచిది కదరా?" అంటూ సైకిలెక్కాడు రాంబాబు. అతని కళ్ళలోని ఎర్ర జీరలు నారాయుడికి అనుమానాన్ని కలిగించాయి.

* * * *

సైకిలు చక్రాలు మందంగా తిరుగుతున్నాయి.

రాంబాబు ఆలోచనలు తన భార్య పద్మ చుట్టూ తిరుగుతున్నాయి.

పద్మ - రాజా... తను ఈ మధ్య వాళ్ళ గురించే ఆలోచిస్తున్నాడు. అందుకే అలాంటి కల వచ్చింది. పద్మ సహజంగా చురుకైంది. సెక్స్ కోరికలు కూడా ఎక్కువే. అలాంటి పద్మ అందుబాటులో వున్న రాజా విషయంలో చొరవ తీసుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. పద్మ అసలు ఆ అభిప్రాయంతోనే రాజాచేత అరుగు మీద మిషన్ పెట్టించడానికి తనను ఒప్పించిందేమో! పద్మ ఎంతకైనా తగిన ఆడది.

తనింటి దగ్గర లేకపోతే చాలు - పక్కింటి కాలేజీ కుర్రాడు సతీష్ దగ్గర్నుంచి పత్రికలు తెప్పించుకుని చదివేది. తను అది గమనించి అలా తెప్పుకోవడం తన కిష్టముండదని నిర్మొహమాటంగా చెప్పేశాడు. 'మీకన్నీ అనుమానాలే' అని మూతి ముడుచుకున్నా, తన మాటకు కట్టుబడింది. ఆ తర్వాత కాలక్షేపం కావడం లేదని మారాం చెయ్యడం ప్రారంభించింది. పడక గదిలో తన కాళ్ళు నొక్కుతూ కుట్టుమిషన్ నేర్చుకోవడానికి తనని అంగీకరింపచేసింది. తను సరే అనగానే - యముడిని యిరకాటంలో పెట్టిన సావిత్రిలా - 'నేర్చే

# గుండె మీద వేలిముద్ర



"ఇది చిల్లు పడిన రూపాయి. చెల్లదు. ఇంకోటివ్వు" అడిగాడు కండక్టరు ఓ పల్లెటూరి ఆసామిని.

"నువ్వు రెండు చిల్లులు కొట్టిన టిక్కెట్టు ఇవ్వలా. ఇది కూడా చెల్లదు. ఇంకోటివ్వు" అరిచాడా సామి.

—గొల్లపూడి శైలజ

"మీవాడు ఈసారి యూనివర్సిటీ రికార్డ్ బ్రేక్ చేసాడు" ఫోన్ చేసి చెప్పాడు కాలేజి ప్రిన్సిపాల్ దయాకరరావుకి.

"వెరీ సారీ! దాని ఖరీదెంతో చెప్పండి వెంటనే చెల్లిస్తాను" సిన్సియర్‌గా చెప్పాడాయన.



వాళ్ళు లేందే కుట్టు మిషను ఎలా నేర్చుకుంటా'నంది. పట్నంలోలా - పల్లెటూరిలో అలాంటి సెంటర్లుండవు. నేర్పే ఆడవాళ్ళెవరైనా వుంటే చూసుకోమన్నాడు. ఆడాళ్ళెవరూ లేరని, మర్నాడు రాజును తీసుకొచ్చింది. రాజు తన కంటె కుర్రాడు. ఎర్రగా, బుర్రగా నీటుగా వున్నాడు. 'అరుగుమీద గది అతని కద్దె కిస్తే -



ఆదాయం కూడా వుంటుంది కదా' అని ఎరవేసింది పద్మ. తను యిద్దర్నీ ఎగాదిగా చూసి - 'చూద్దాంలే' అన్నాడు. అంతే - ఆ రాత్రి నుంచి సత్యాగ్రహమూ, సహాయ నిరాకరణోద్యమమూ ప్రారంభించింది పద్మ.

పెళ్ళయి పదేళ్ళయినా యింట్లో పిల్లా జెల్లా లేరు... ఎవరో కళ్ళు అడ్డముంటే - ఒకవేళ పద్మకు దుర్బుద్ధి పుట్టినా సాగకుండా వుంటుందని పద్మ చెల్లెల్ని తోడుగా తెచ్చుకుందామన్నాడు. 'పెళ్ళి కెదిగిన పిల్ల - దాన్నెలా పంపిస్తారు' అంది పద్మ. అవును మరి, కట్నం పోసి కొనుక్కున్న మగాణ్ణి ఆ మాత్రం అనుమానించే హక్కు ఆడదానికుండొచ్చు - అదే మగాడనుమానిస్తే మాత్రం ఏ అగ్ని ప్రవేశానికో సిద్ధమౌతుంది.

ఎలాగైతేనేం ఏదో సాకు చెప్పి కాలేజీలో ఇంటర్మీడియెట్ చదువుతున్న పద్మ తమ్ముడు చిట్టిబాబును యింట్లో పెట్టుకున్న తర్వాత - రాజును అరుగుమీద మిషను పెట్టుకోడానికి అనుమతించాడు. 'నీ మీద ఏదైనా కంప్లైంటు వస్తే మాత్రం వూరుకోను. అల్లరి చిల్లరిగా తిరిగేవాళ్ళను చేరనివ్వక జాగ్రత్తగా వుండు మరి!' అని పద్మ లేని సమయం చూసి రాజును గట్టిగా హెచ్చరించాడు కూడా!

తన అనుమానం కాని - పెద్దింటి నుంచి వచ్చిన పద్మ కలలోలా తొందరపడుతుందా? ఏమో? ఏం చెప్పగలం? నిన్న తనకో ఆకాశరామన్న ఉత్తరం కూడా వచ్చింది - 'రాజు రసికుడు. నీ పెళ్ళాన్ని ఓ కంట కనిపెట్టి వుండకపోతే వాడితో లేచిపోతుంది' అని. ఉత్తరం పద్మకు చూపించి, ఇలాంటి పుకార్లు రాకుండా రాజును ఖాళీ చేయిద్దామని చెప్దామనుకున్నాడు. కాని 'ఇష్టంలేని మీరే ఈ పుత్తరం రాయించార'ని పద్మ ఎదురుతిరుగుతుందని భయపడి వూరుకున్నాడు. వాళ్ళు అలాంటి సంబంధమేదైనా పెట్టుకొంటే - తనకు పట్టుబడకపోతారా? పట్టుబడితే రాజుగాడి రక్తం తన బల్లెం రుచి చూడకపోతుందా?

ఆలోచనల వెల్లువలో పడి కొట్టుకుపోతున్న రాంబాబు హేండిల్‌బార్‌కి ఆనించిన తన చేతిలోని బల్లెం కొసను చూసి మీసం సవరించుకొన్నాడు.

తన భ్రమ కాని... పద్మ అంత తేలిగ్గా దొరుకుతుందా? పద్మ పెద్ద జాణ... పద్మ సన్నగా ఎర్రగా వుంటుంది. ఎక్కడి బిగువులక్కడున్న అందగత్తె. తను నలుపు... పద్మ టెన్త్ వరకు చదువు కొందట. తను ఆరో తరగతితో చదువుకు స్వస్తి చెప్పే శాడు. పద్మలాంటి అందగత్తె భార్యగా దొరకడం తన అదృష్టమని అందరూ అభినందించారు. కాని యిద్దరూ కలిసి వెళ్తుంటే తమ జంటను చూసి చాలా మంది పళ్ళు సందున నవ్వుకోవడం తను గమనించాడు. అందుకే యింటి పట్టున పడివుండమంటే పద్మ వూరుకోదు. సినిమాలు, షికార్లు, ఫాషన్లు... అని వేధించుకుతింటుంది. ఫ్యాన్సీ షాపుకి వెళ్తే కొత్త నెర యిటేలన్నీ కొని పర్స్ ఖాళీ చేస్తుంది. క్రీములూ, స్ప్రేలూ, లిప్‌స్టిక్‌లూ... అలంకరించుకొని తిరుగు తుంటే- అందరూ ఆమెను కళ్ళప్పగించి చూడాలి. ఇదీ పద్మ తత్వం. తను అందగత్తెనని అహంకారం. పైకి ప్రకటించకపోయినా కర్మకాలి మట్టి పిసుక్కునే వాడి భార్యనయ్యానని దిగులు... బస్సుల్లో, సినిమాల్లో, తీర్థాల్లో... షోకులకు పోయి పద్మ ఎన్నోసార్లు ఇబ్బంది పెట్టింది. తను నోరు పారేసుకొంటే, 'మీలాంటి అనుమానం మనిషితో

# పైడిపాల

వేగడం కష్టం' అని ఎదురు తిరిగే పద్మ అంత సులభంగా పట్టుబడుతుందా?

రాంబాబు ఆలోచనలు పాత అనుభవాలను తవ్వుతున్నాయి.

సంతాన ప్రయత్నాల్లో భాగంగా ఓ కార్తీక సోమవారం తనని ముక్కుకి తాడేసి తీసుకెళ్ళి గోదాట్లో ముంచి, ఆమె కూడా మునిగింది. పల్చటి తెల్లటి బట్టల్లో స్నానానికొచ్చిన పద్మ గోదావరిలో మునిగి లేచేసరికి బట్టలు వంటికతుక్కొని పోయి - ఒంట్లోని వంపులన్నీ బయటపడ్డాయి. మంత్రాలు చదివే కుర్ర పురోహితుడు పద్మకేసి తినేసేలా చూశాడు. తన చూపులతో మందలిస్తున్నా వినకుండా గట్టెక్కి చెట్టుకి చీర అడ్డం కట్టి బట్టలు మార్చేసుకొంది కూడా. ఆ ప్రదర్శన చూస్తుంటే తనకు తల కొట్టేసినట్ట యింది.

ఓసారి సినిమా హాలులో తన వెనక చేరిన రౌడీగాంగ్ ఒకటే యికయికలు... పకపకలు. ఆ గాంగ్ లీడర్ పద్మ కాళ్ళు తొక్కుతున్నట్టు... జెడ మీదకి వంగుతున్నట్టు ... పైట చెంగు లాగుతున్నట్టు... తన కనిపించింది. తను సినిమా చూడలేదు. మాటిమాటికి వెనక్కి తిరిగి చూసేవాడు. సినిమా చూడ్డంలో లీన మైన పద్మ కంప్లైంటు చెయ్యందే తనెలా తిరగబడ తాడు? మధ్యలో వెళ్ళిపోదామంటే పద్మ వినుక్కోంది. వాళ్ళేమో తన బాధ చూసి నవ్వులు... 'శుభం' అనే అక్షరాలు చూసేవరకు హాల్లోంచి కదలని పద్మను లైట్లు వెలిగాక వాళ్ళు చూపులతో తినేస్తుంటే తనకు తల కొట్టేసినట్టయింది.

చీటికీమాటికీ పుట్టింటికి వెడతానంటుంది. అక్కడ వాళ్ళ చదువుకొన్న బావతో వాళ్ళు మరిచి బాతాఖానీ కొడుతుంది. ఆ బావగాడి జోకులు, గొప్పలు తనకు విసుగు వచ్చేవరకు చెపుతుంది. వాడితో పెళ్ళికి పూర్వం ఏ సంబంధం లేకపోతే వాడి ప్రసక్తి తెచ్చి ఎందుకు మురిసిపోతుంది?

...ఇలాంటి విషయాల గురించి పద్మకు ఎంత సున్నితంగా నచ్చచెప్పినా వినదు. ఎదురు అభాండా లేస్తుంది. గట్టిగా ఏమైనా అంటే కోపగించి నిరాహారదీక్ష చేస్తుంది.

పద్మ మీద ఊహాపోహలతో దూరం తెలియని రాంబాబు సైకిలు ఓ సెంకుటింటి ముందాగింది.

సైకిల్‌కి స్టాండువేసి గుమ్మంకేసి చూశాడు రాంబాబు. తలుపులు వేసివున్నాయి. అరుగుమీద మిషనులేదు.

అనుమానంతో గుమ్మమెక్కిన రాంబాబు, చేరవేసి వున్నాయేమోనని తలుపులు తోశాడు... ఊహూ... లోపల గడియపెట్టే వున్నాయి. రగులుతున్న కోపంతో కంఠం శ్రుతి తప్పుతుండగా... 'పద్మా, పద్మా' అంటూ పిల్చాడు... లోపల్నుంచి సమాధానం లేదు!

అసహనంతో చేతిలోని కర్ర మొనతో తలుపు మీద పొడిచి మరీ పిల్చాడు. అయినా తలుపులు తెరుచుకో లేదు. పిలుపుకు బదులు లేదు.

రాంబాబు కళ్ళముందు రాజుతో నగ్నంగా వున్న పద్మ రూపం కదిలింది. రాంబాబు రగులుతున్న అగ్ని పర్వతంలా వున్నాడు... తన భంగపాటును ఎవరైనా గమనిస్తున్నారేమోనని వీధివైపు చూశాడు. ఎవరూ కని పించలేదు.

అరుగుమీద వున్న బెడ్‌రూం కిటికీ దగ్గరకు వెళ్ళి గట్టిగా తడదామనుకొని క్షణం విదానించి ఆగాడు - కిటికీకి చెవి ఆనించి వింటున్నాడు.

లోపల నుండి ఏవో గుసగుసలు... భయపడుతున్న హడావిడి.

అస్పష్టంగా రెండు ఆకారాలు... ఆడామగాలా వున్నారు. బట్టలు సరిచేసుకొంటున్న దృశ్యం... ఆవేశంతో శివమెత్తిపోయిన రాంబాబు బల్లెం కర్రను సవరించుకొని 'పద్మా... పద్మా' అని పిలిచాడు.

'ఎవరు? వస్తున్నా' - అది మగగొంతు. అడుగుల చప్పుడు కూడా మగాడిదే!

తలుపులు తెరుచుకున్నాయి... ఎదురుగా గాబరా పడుతూ చిట్టిబాబు! బావమరిది బెదురును చూసి పట్టరాని ఆవేశంతో లోపలకు అడుగుపెట్టిన రాంబాబుకు దొడ్డిదారిన పరుగెత్తుతున్న ఓ ఆడది కన్పించింది - ఆమె ఎదురింటి సరుసు వితంతువు తులసి!

రాంబాబుకు పరిస్థితి అర్థమైంది. క్షణం నోట మాట రాలేదు. 'కుర్రకుంక కాపలా వుంటాడని తీసికొస్తే వాడికే కాపలా కాయాల్సొచ్చేలా వుంది.'

"మీ అక్కేదిరా బామ్మరదీ?" రాంబాబు నిశిత మైన చూపుకి కుర్రాడు గజగజలాడిపోయాడు.

"గుళ్ళో భగవద్గీత చెప్తుంటే వెళ్ళింది. టీ కాచి ఫ్లాస్కులో పోసింది. మీకు తీసుకెళ్ళి ఇమ్మంది. తీరా బయల్దేరదామనుకునేసరికి..."

"ఆ రంభ వచ్చి వాటేసేసిందా?"

"తప్పయిపోయింది బావగారూ... అక్కకు చెప్ప కండి. చంపేస్తుంది" తలుపులు మూసి రాంబాబు రెండు కాళ్ళు పట్టేశాడు చిట్టిబాబు.

"ఎంతకాలం నుంచీ సాగుతోందీ వ్యవహారం."

"ఇదే మొదటిసారి... నేనంటే యిష్టమని ఉత్తరాలు రాసింది. అక్క బయటకు వెళ్ళడం చూసి లోపల కొచ్చింది."

"చేసిన ఘనకార్యం చాలుగాని, మళ్ళీ ఇలా జరిగితే మీ నాన్నగారితో చెప్పి నీ పెళ్ళి చేయిస్తాను."

"మీరు సొమ్మంటే పోతానుగాని నాన్నగారికి మాత్రం చెప్పకండి. మీకు పుణ్యం వుంటుంది. ఆ తులసి కళ్ళు ఎప్పుడూ నా మీదే. రాజు అడ్డులేకుండా వుండడానికి మీకు ఏదో ఆకాశరామన్న వుత్తరం కూడా రాసిందట."

"ఆ వుత్తరం దాని నిర్వాకమా? దాని సంగతి నేను తేలుస్తానుగాని, నువ్వు మాత్రం వెధవ వేషాలు వెయ్యకు" హెచ్చరించి సైకిలెక్కాడు రాంబాబు.

కల తెచ్చిన కలవరంతో పద్మను అనుమానించి నందుకు, ఆమె చేష్టల్ని అపార్థం చేసుకున్నందుకు సిగ్గు పడ్డాడు రాంబాబు. నల్లని మేఘంలా వెళ్ళి పొడిమబ్బులా తిరిగొచ్చిన రాంబాబు వాలకం చూసి ఆశ్చర్యపోయాడు నారాయుడు.

'ఆడగాలి తగిలిందేమో- ఆనందంగా వున్నాడు కాపు' అనుకున్నాడు అన్నం తింటున్న నారాయుడు.

"ఏరా ఇంత ఆలస్యమైందే?"

"మా ఆడోళ్ళు పుట్టింటికెళ్ళిందటండి. మా మునల్ది కళ్ళానక తడుముకుంటూ వచ్చేసరికి ఈ టయి మయిందంట."

"ఒరే, మీ ఆవిడ అస్తమానూ పుట్టింటి కెళ్తుంది. నీకేం అనుమానం రాదూ? అసలే అది షోకులాడి."

"బాబుగారూ, ఆ పిల్ల అలాంటిది కాదండి. ఒకేల అలాంటిదే అయితే కాపలా కాసి యెందాకా సత్తాం సెప్పండి. ఆడదానికి మనసులో వంకరే వుండకూడదు కాని - వుంటే ఆపడం మనోల్ల అవుతుందా? రంకూ బొంకూ బయటపడక ఎన్నాళ్ళుంటాయండీ? పై రుచి మరిగిన ఆడదాన్ని వొగ్గెయ్యడం మగతనం కాని - కాపలా కుక్కలా యెంటబడ్డోడు మగోడటండి."

'ఓరి వెధవా, నీ సంస్కారం ఎంత గొప్పదిరా!' అని నారాయుణ్ణి మనసులో అభినందించిన రాంబాబు- అని అడిగాను, నువ్వు చెప్పింది నిజం" అన్నాడు.

రాంబాబు మనసు, పక్కనే వున్న మసి తుడిచి శుభ్రం చేసిన హరికేన్ లైటు చిమ్నీ ఒకేలా వున్నాయి.

●

PLEASE RENEW YOUR MEMBERSHIP & RECEIVE TELUGU JYOTHI UN-INTERRUPTEDLY

## ISN'T IT FUNNY.....

When the other person takes a long time to do something, he's slow,
But when I take a long time to do something I'm thorough;

When the other person doesn't do it, he's lazy,
But when I don't do it, I'm busy;

When the other person goes ahead and does something without being told, he's over stepping his bounds,
But when I go ahead and do something without being told, that's initiative;

When the other person states his side of the question strongly, he's stubborn,
but when I state my side of the question strongly, I'm being firm;

When the other person overlooks a few rules of etiquette he's rude,
But when I skip a few of the rules, I'm original;

When the other person does something that pleases authority, he's polishing the brass,
But when I do something that pleases authority, that's cooperation;

When the other person gets ahead, he sure had the lucky breaks,
But when I manage to get ahead, hard work did that!

Funny, Isn't...Or is it????

...From Revere Patriot (Revere Coffee and Brass Co.)



# NORTH SOUTH FOUNDATION

## *Scholarships to promote excellence, support the needy and reduce dropouts in Andhra Pradesh*



*The best asset India has is its people. Even if only 5% are gifted by nature, it amounts to over 40 million people! Unfortunately, very few of these people ever reach their maximum potential because of lack of sufficient education, trade, or skill. (The fact is that 64% of the overall population and 80% of women are still illiterate.) Such a shortcoming is often caused by financial hardship or lack of encouragement rather than a lack of desire or ability. As a result, a vast majority of them drop out of schools: some in grade school, some in high school, some after high school or some even in college. The main point is that neither these people nor the society in which they live benefit from the gift they possessed all along.* BREAD and North South Foundation were set up in AP and USA, respectively, as tax exempt organizations during 1989 to encourage students to continue their education, trade, or skill until they reach their maximum potential. This is to be accomplished by offering incentives, prizes, and scholarships, by involving local participation and by reaching a broad spectrum of entities ranging from primary level to college, plus those focusing in specialized training, trade, or skill.

In 1990 the focus was on Intermediate graduates. Through news paper ads, we invited top ranking students, who have financial hardship, to apply for assistance regardless of cast, creed, religion, sex, or geographic origin. We were given excellent coverage in the news media and, as you can imagine, thousands applied. *So far, 10 students were awarded scholarships. They come from a variety of backgrounds: the son of a rickshawala, the son of a tailor, the daughter from a freedom fighter's family, and so on. They all have one thing in common: academic excellence, but lacking funds to continue their education.* They were carefully chosen after a personal interview that also included their parents. Their interests ranged from polytechnic to engineering to medicine. Upon finishing their studies, they all pledged to either pay back BREAD or to sponsor another student.

A contribution of $150 will fund a student for one year, while $600 will help him graduate in a 4 year program. The interest from a $2,000 contribution will cover a scholarship every year, or it can cover one student through graduation every 4 years. Finally the interest from $8,000 will fund a new student every year. Our desire is to preserve the capital and use the interest earned from it to support programs. ***If each family in our community in the US sponsors one scholarship every year, we can probably cover all gifted, but financially needy students, in Andhra Pradesh!*** Isn't that fascinating!! Lending a hand to such students will not only help them reach their maximum potential in their lives, but it will also have the potential to indirectly help the rest of the society.

Your generous contribution will greatly aid the recipients. ***If you would like to sponsor a scholarship at a school of your choice in your name, in the name of your parents or in the name of other loved ones, you are most welcome.*** If you like to help in fund raising, organizing, paperwork, writing newsletters, accounting or whatever else suits you, please give us a call or write to us. Finally, do not hesitate to contact us for further information.

Yours sincerely,

Dr. Ratnam Chitturi (US)   Dr. Mallikharjunarao Anne (US)   Dr. Bose Mandava (US)   Sri. A. Balaram (AP)

---

Enclosed is a check for $_______ (payable to North South Foundation) Name ______________________
Street ____________________ City ________________ State ___ Zip _______ Tel _______________

Note: To contribute in the name of someone at a school of your choice, to make a non-cash contribution (like a stock or bond) for additional tax benefits, or to give a gift in some other form (bequest, trust, annuity, will, property, land, insurance, etc.), please call on us.

Please mail to: North South Foundation, 2 Marissa Ct, Burr Ridge, IL 60521   (708) 323-1966

# భ్రమలనుమించిన సత్యం

పి.ఎ.జి

దూరపు వస్తువులన్నీ
చిన్నవై పోయినట్లు
సమాంతరరేఖలుకూడా
దూరాన కలుసుకున్నట్లు
కళ్ళకు కనిపించే సత్యం
బాహ్యప్రపంచంలో భ్రమ.

దూరం,దగ్గరనే భావాలెరుగక
అన్నితనలోనే ఇమిడినట్లు
కాలగతి భేదంలేక జరిగిన
వన్నీసమకాలికమైనట్లు
మనసుకుతోచే సత్యం
మనోప్రపంచంలో భ్రమ.

విస్తారమైన విశ్వంలో
వస్తువుల అస్తిత్వానికి
అనంతకాలప్రవాహంలో
సంఘటనలక్రమపద్ధతికి
ఆధార ధర్మసూత్రాలు
బుద్ధిగ్రహించేసత్యం
ఏప్రపంచంలో భ్రమ?

కళ్ళూ, వళ్ళూ
మెదడూ, మనసూ
బుద్ధి, శక్తి నాసర్వస్వం
మించిన నాఆత్మకూ,
సర్వరహస్యం తెలిసిన
బ్రహ్మకూ మధ్య బంధుత్వమే
భ్రమలను మించిన సత్యం.

## తెలుగు రుబాయీలు - తిరుమల శ్రీనివాసాచార్య - హైదరాబాదు.

దాతలకు ధనం విలువ ఏ పాటి ?
వీరులకు మరణమన్న ఏ పాటి ?
మానవులను నిరంతరం సేవించే
మహాత్ములకు పదవులన్న ఏ పాటి ?

*

పదాలు కలుసుంటేనే భాషాకోశం
భావా లుప్పొంగితేనే కవితావేశం
గ్రహాలు కలిసుంటేనే ఈ విశ్వం
మనమంతా కలిసుంటేనే ఈ దేశం.

*

మువ్వన్నెలు కలిస్తే మన జెండ
ముత్యాలు కలిస్తే ఒక దండ
అలలు పొంగితేనేలే సముద్రం
ఎదలు కలిసి పొంగాలి దేశం నిండ.

*

దురాశలకు పోతేనే ద్రోహాలు
చదువు సాగితేనే సందేహాలు
కరిగిననే కదా లోహ మతికేది ?
ఎదలు కరిగితేనేలే స్నేహాలు.

*

ప్రతి సున్నకు ముందు అంకె ఉండాలి
ప్రతి పదవికి ముందు హృదయముండాలి
ప్రతి కవితకు రమ్యార్థం ఉన్నట్లే
ప్రతి కోర్కెకు ముందు త్యాగముండాలి.

*

రక్తం అర్పించారు స్వాతంత్ర్యం కోసం
ప్రాణాలే ఇచ్చారు పరమార్థం కోసం
ఈ స్వేచ్ఛను రక్కసులు మింగేస్తుంటే
ఏమయినది సోదరా ! నీలో రోసం.

THE 8th NORTH AMERICA TELUGU CONFERENCE

Atlanta 1991

Dear friends,

Greetings from Atlanta, the city of TANA convention and the 1996 Olympics.

The TANA convention is scheduled to take place at the Georgia World Congress Center on July 5 and 6. The convention theme is "OUR CULTURE--OUR PROGRESS". In conjunction with the convention, a souvenir called TELUGU PALUKU will be published with articles and illustrations representing the theme of our conference. Also in this publication, we would like to highlight the contemporary telugu literature and fine-arts. We are interested in publishing critiques and commentaries on the best Telugu works of the past two decades.

Another aim of this publication is to focus on the emerging picture of the transplanted telugu person, telugu family and telugu culture. Is there a distinct tradition evolving from these transplanted communities? Articles on these communities reflecting on their successes and problems are welcome. We would like to take a light hearted look at our immigrant groups. This can be through a cartoon, a caricature, a parody or even a performance for the stage.

The souvenir needs good quality illustrations and art work. Any creative endeavour that can blend the convention theme with the greatness of the convention city will enhance the appeal of this souvenir and will receive our primary attention.

Time is of critical importance. Because of the time needed to edit, print and bind the magazine, it is critical that we receive all your contributions by the end of January, 1991. These can be essays, poetry, stories or dramatic sketches, either in Telugu or English. The articles should not exceed eight double spaced typewritten standard 8 1/2 X 11- inch pages. We also invite paintings, drawings, photographs and cartoons. Original artwork and photographs are required. If necessary they will be reduced to fit the souvenir format.

Please send your contributions to: P.Ravi Sarma, 2707 Rangewood Drive, Atlanta, Ga,30345. Ph: (404) 491-9305.

sincerely,
P.Ravi Sarma
Editor, Telugu Paluku,
Souvenir of the 8th TANA Conference.




"నిమ్మకాయలెలా ఇస్తున్నావ్" కొట్టు అతన్ని ప్రశ్నించాడు సుబ్బారావు.
"రూపాయికి మూడండి"
"అబ్బా! చాలా ఎక్కువ చెబుతున్నావ్"
"అయితే రెండే తీసుకోండి"



## LETTER FROM THE PRESIDENT

Dear Members/Guests:

On behalf of the TFAS Trustees I would like to thank all those volunteers again for their excellent help in making our Deepavali Function a success. By now you must have read my note in the November Telugu Jyothi and the names of the volunteers including children. We hope others would also participate in the future events to give a break to some of our permanent volunteers and also to have the "fun" and satisfaction.

The movie folks, J.V. Somayajulu, Gollapudi Maruthi Rao, Padmanabham, Tulasi and G.V. Subba Rao who started with our Deepavali program, went on the US tour and finally gave their last program in New York on November 25. This time the program attained the Broadway quality (except the delay in starting was unavoidable as they came by the afternoon flight and got delayed in the Thanksgiving Day Traffic). Even though they repeated two plays, being professionals, they made enough changes to make them worth seeing again. A scene from Kanyasulkam was new and as expected, it was great. The Chief Guest was Sri Padmanabham, Member of Parliament from India, who came as a delegate to the United Nations. He gave trophies to the artists. The trophies had this inscribed- **in appreciation of memorable performances in the United States,** and they had the TFAS logo and a ribbon that looked like US flag.

My sincere thanks to TFAS Trustees, Venkata N. Meka, K.V. Rao and Mahesh Saladi for their efforts in arranging this program. Also our thanks to Krishna Polavarapu - President, TLCA for cooperation. As usual, Kidambi Raghunath took care of the audio which worked perfect!

It was unfortunate that only about 150 people came to the program. It is a small number in New York for this type of event even on a long weekend and were uncertain of the reasons. Please let me know if anyone has any answers or comments. Those who came enjoyed again the Telugu Exhibit repeated from Deepavali Day.

In the next issue of Telugu Jyothi we will sum up our 1990 activities and attempt to give you a preview of 1991 events. On behalf of TFAS Trustees let me wish you **Happy Holidays!!!**

Murty P. Bhavaraju
President - TFAS.

==========================

## OBITUARY

TFAS express condolences to Ramamohana Rao Palanki and his two daughters and two sons, for the death of his wife Prafulla Palanki on Nov. 4, 1990. The Palankis came to US in the 1960's and have been very active in the Telugu Community. Mr. Palanki was the founder-secretary of TLCA in 1969. He is also our life member.

### 'నేను"

నన్ను నాలో బంధించుకుని
స్వేచ్ఛ గురించి అన్వేషిస్తుంటాను
క్షణికాలు నాకు అనంతం

ప్రేమంటే నాకు
వసంతంలో విరిసే
పువ్వులాంటి నవ్వు.

ఎదురు చూడని శిశిరంలో
మంచుగాలికి వణికిపోతూ
ముడుచుకపోయే లేతమొగ్గని నేను.

సంధ్యవేళ పీడకల నుంచి ఉలిక్కిపడి లేచి
పగలో, రేయో తెలియక బావురుమంటాను
అప్పుడు అమ్మ, చిన్నతనం గుర్తుకొస్తాయి నాకు.

నిజం నిరాశని, ఆనందం అతిశయాన్ని కలిగిస్తాయి
ఇప్పుడు వెలిగించలేని చమురులేని దీపాన్ని.
ఇప్పుడు నానిపోయి, చములోడిపోతున్న వత్తిని నేను.

— కల్పన చామర్తి.
CLIFTON, NJ


**T. RAPOOR, M.D.**

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(201) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

# MADRAS PALACE

## RESTAURANT

NEW JERSEY'S FINEST
AUTHENTIC SOUTH INDIAN
VEGETARIAN CUISINE

**Catering Available for all Occasions**
**Private Party Room Available**

1380 OAK TREE ROAD
NEXT TO GREEN FARMS
ISELIN/NORTH EDISON, N.J.
(201) 283-1515

**MATRIMONIALS:**

**M9012131:** Correspondence invited from (working) brides in high 20's for 5'8" tall, fair complexioned Telugu Brahmin Chartered Accountant, CPA, 30 yrs. employed in New York Accounting Firm. Pl.Cl. (508) 875-0418, giving your Tel. No. on Answering M/C.

**F9011182:** Physician father invites alliance from Telugu Brahmin Doctors for his fair & pretty daughter doing Masters. Please call (606) 886-9216

**F9011192:** For an Arya Vysya girl, 20 yrs, fair and good looking from US PR/CT, well placed boys or student visa holder (Arya Vysya only). Pl. call sister at (201) 499-9411

**F9012201:** Correspondence invited from professional young men in mid to high 20's for an accomplished 25 yr. US educated Telugu Brahmin MD girl. Pl. Cl privately Mr. Nath at (508) 493-2603 during Office Hours.

**F9012211:** Correspondence invited from professional young men in mid to high 20's for an accomplished 23 yr. US educated Telugu Brahmin Mech.Eng.girl. Pl.Cl private Mr. Nath at (508) 493-2603 during Office Hours.

*****************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

*****************************

PR=Permanent Resident
CT=Citizen of US

-------------------------------

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the ad for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

*****************************

"ఇక్కడకు వచ్చే ఖైదీలకు వారి పూర్వపు వృత్తులను బట్టి పనులు ఇస్తుంటాం. నీ వృత్తేమిటి?" అడిగాడు జైలు అధికారి.
"నేను ఇంతకు ముందు గుర్కాను బాబయ్యా."

—ఎస్.ఎస్.ఆర్
పొన్నూరు

# "Methi" helps control diabetes

*New Delhi (PTI):* Seeds of Fenugreek (Indian name-Methi) taken daily not only control diabetes but also reduce the levels of cholesterol, which predisposes a person to heart attack, according to studies by scientists at the National Institute of Nutrition (NIN) in Hyderabad.

NIN scientists who reported the beneficial effects of Fenugreek two years ago, have now confirmed that it is effective even in type-one diabetics who depend on insulin.

Dr. T. C. Raghuram, one of the NIN scientists involved in the project told PTI that Fenugreek seeds markedly lower glucose level in blood and by as much as 64 per cent in urine. The results are noticeable in ten days.

Commonly used as a condiment in Indian homes, Methi seeds are available in any grocery store. It has a bitter taste.

The seeds can be added to rice, vegetables or taken in powdered form as a drink in water or butter milk 15 minutes before the meal, Dr. Raghuram said.

The quantity to be taken daily depends on the severity of diabetes and varies from 25 grams to 100 grams.

He cautioned that Fenugreek is only useful as a support therapy. Its addition in diet, however, reduces the requirement of diabetic drug the patient may be takaing.

Trials in NIN have shown that daily consumption of Fenugreek seeds also controls the level of serum cholesterol and triglycerides in diabetics. These two substances increase the risk of heart attack.

— FROM INDIA TRIBUNE
JULY 28, 1990.

సేకరణ: ఈశ్వరవేణుగోపాల్
NEWBRUNSWICK, NJ

← "మెంతులు"





and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**

1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**

1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:
**Bank of Baroda**
(A Government of India Undertaking)
1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

*Subject to RBI regulation

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగు వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

# *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

పెళ్ళిచూపు లయ్యాయి అబ్బాయి కంటికి అమ్మాయి మెల్లకన్ను నచ్చింది. కారునలుపు అమ్మాయికన్నా అమ్మాయి తెస్తున్న కారు నచ్చింది. అందాన్ని కొరుక్కు తినలేమన్న వేళ్ళాళ ఎంతగానో నచ్చింది. అమ్మాయి మెటికో తప్పనా ఆమె తెస్తున్న కట్నం యింకా యింకా నచ్చింది.



# అరకాసులో తీరకాసు

అబ్బాయి తండ్రికి అమ్మాయి వారి దాబా నచ్చింది. ఇచ్చినేస్తానన్న కొత్త స్కూటర్ బాగా నచ్చింది. ఇచ్చే ఫ్రిజ్ యింకా బాగుంది.

అమ్మాయికన్నా అమ్మాయితల్లి మెడలో వున్న కాసులపేరు నచ్చింది అబ్బాయి తల్లికి. ఆయిన పేరుకు గొలుసు అంతకంటే బాగా నచ్చింది. నడుముకి వున్న వడ్డాణం మరీమరీ నచ్చింది. ఆమె చెవులకున్న ఎర్ర రాళ్ళ జూకాలు ఇక యింకెంతగానో నచ్చింది.

అబ్బాయికన్నా తన అభిమాన హీరో అమితాబ్ జుట్టులా వున్న అబ్బాయి జుట్టు నచ్చింది అమ్మాయికి. అబ్బాయిలో వున్న కృష్ణంరాజు పౌరుషం. కృష్ణ మూతి. రామారావు ఛాతీ. నాగేశ్వరరావు మీసకట్టు ఎంతగానో నచ్చాయి. తను రోజు మానూ చదివే సినిమా పత్రికలోని హీరోల పోజుల కలగలుపు అబ్బాయిలో వుండటం అమ్మాయికి మరింత నచ్చింది.

అమ్మాయి అన్నకు అబ్బాయిలో వున్న పచ్చినచ్చాయి. యూనివర్సిటీలో చేరినప్పటి నుంచీ అబ్బాయి తనింటికి పెళ్ళిచూపుల కొరకు వచ్చే వరకూ మరింత నచ్చాడు. కాని వచ్చిన తర్వాతనే అతని ప్రవర్తన నచ్చలేదు. అరకాసు బంగారం దగ్గర అబ్బాయివాళ్ళు పెట్టిన తిరకాసు అసలే నచ్చలేదు.

అబ్బాయి రవణికి అమ్మాయి అన్న లీడర్ రావు అవుతాడు. [illegible] రవణి [illegible] పోవడం లీడర్ రావుకి ఎందుకో నచ్చలేదు.

అవునుమరి అసలు రవణిని ఎప్పుడూ స్టూడెంట్‌లా చూడలేదు లీడర్ రావు పాపం! కులం కలిసినవని తెలిసినప్పటి నుంచీ స్కూటర్ మీద ఎక్కించుకుని పూరేగేవాడు. హెస్టల్ కి కూడా లిఫ్ట్ ఇచ్చేవాడు. పర్మిషనుండా డబ్బు అప్పుకూడా యిచ్చేవాడు. తన భార్యని పరిచయపెట్టి పరిచయం అభ్యంతరం చేసేవాడు కాదు. సెమిస్టర్ సిస్టమే కాబట్టి రవణి పరీక్షలు ఎపుడు పెట్టమంటే అపుడు పెట్టేవాడు పరీక్షలు.

అంతెందుకు!

ఓ రోజు ఓ దొడ్డర మీద తను మిడ్ సెమిస్టర్ పెడదామనుకున్నాడు. క్రితం రోజు రెండో ఆట సినిమాకెళ్ళిన రవణి ఓ పేరా మాత్రమే చదివానన్నాడు. అందుకే మన్నాడు ఆ పేరానే యిచ్చి "అవునా, కాదా" అని చిన్న చిన్న ప్రశ్నలిచ్చి వదిరావి ఆ యూనివర్సిటీలో [illegible]

[illegible]

కూడా రవణి [illegible] తెస్తానేసిన ప్రశ్నల [illegible] [illegible] లీడర్ రావు [illegible] ఇచ్చే వాడు లీడర్ రావు.

రవణంటే అంత నమ్మకం ఆయనకు. రవణికు మితిమీరి సహాయం చేస్తున్నాడని మిగతా లెక్చరర్లు నవ్వినా, పైకే అసలు డిపార్ట్‌మెంట్ వార్నింగ్ యిచ్చినా లెక్క చేయలేదాయన ఎందుకు!

అవును ఎందుకు!

చెల్లెలి మొగుడు కోసం!

కాని చివరికి రవణి చిక్కకపోవడం లీడర్ రావుకి నచ్చలేదు.

అందుకే మనిషిముందుగా మర్చిపోయేది యితరులు తనకు చేసిన ఉపకారమన్న నిజం నచ్చింది లీడర్ రావుకి. డిగ్రీ రానంత వరకూ కుర్రాళ్ళు వెట్టిచాకిరీ చేస్తారు. తర్వాత నెత్తిమీద మొత్తారు అన్న సూక్తి మరీ నచ్చిందిప్పుడు.

అయినా అరకాసులో తిరకాసురావాల్సిన అవసరం కనపడలేదు రావుకి. అమ్మాయి ఒంటిమీద అయిదున్నర కాసుల బంగారం పెడతామన్నారు. అయిదు కాసుల బంగారం అమ్మాయి ఒంటిమీదే వుంది. అమ్మాయి మీదే కాబట్టి అమ్మాయి బంగారం కూడా మీదే. ఇహపోతే మిగిలిన అరకాసు అబ్బాయికి ఎపుడో ముట్టిందిగా అంటే—

"టాట్ మాటంటే మాటే. ఆ అరకాసు బంగారంకూడా పెట్టి తీరాలని" అబ్బాయి తండ్రి పట్టుపట్టడం అసలు నచ్చలేదు లీడర్ రావుకి.

"మీరనేవి బావుందండోయ్. ఇదే మాట "స్టాటిస్టిక్స్" లెక్చరర్ కూడా అన్నారు. ససేమిరా కాదన్నాను. మా అబ్బాయికి కావాలని మార్కులు వేసి, గోల్డ్ మెడల్స్ యిప్పించిన వారంతా మావాణ్ణే అల్లుణ్ణి చేసుకోవాలని పట్టుబడితే ఆఖరికి మావాడు జైల్లో గవర్నమెంట్ కి అల్లుడై పోయేటట్టు వున్నాడు" అని అబ్బాయి తండ్రి అదోలా నవ్వడం అసలే నచ్చలేదు లీడర్ రావుకి.

"మీ యింట్లో కొళ్ళప్ పేవర్లు నేను అన్నరు చేసినట్టుగాని. నాకు మీరు కావాలని ఎక్కువ మార్కులు వేశారనిగాని. నాకు మీరు గోల్డ్ మెడలు. మీ యింటికి అల్లుణ్ణి చేసుకోవాలనే ఉద్దేశంతో యిచ్చారని. బయట మీరు చెప్పుకోగలరా! ఈ సంగతి మీరు చెప్పారు కాబట్టి సరిపోయింది. ఇంకెవరికయినా చెప్పారంటే చెప్పుచ్చుకుని కొడతారు. యూనివర్సిటీలో కుర్రాళ్ళకు తెలిస్తే మీ కాలో, చెయ్యో తీసేస్తారు. అయినా అరకాసుకి ఛీ ఛీ యింత తిరకాసు అవసరం" అని రవణి అనడం అసలు అసలు అసలు నచ్చలేదు లీడర్ రావుకి.

—పిప్పళ్ళ సూర్యప్రకాశరావు

—MORGANTOWN - WV




"మీ అత్తగారు చనిపోయారట ఎలా పోయారాదివా?"

"ఆవిడ లోగుట్టు మనిషి. పోయే టప్పుడు కూడా ఎలా పోతున్నారో చెప్ప లేదు." — షేక్ కరీముల్లా (బాపట్ల)

పెద్ద కవిత

# తెలుగు పాట

## సీయస్సీ మురళి



ఇదిగో, నేనున్న మాట
ఉన్నట్టుగా చెప్తున్నా
కుండ బద్దలు కొట్టినట్టు
కట్టె విరిచి పొయ్‌లో పెట్టినట్టు
తివాచీ దుమ్ము దులిపినట్టు
నిక్కచ్చిగా
ఎంతమందికి కోపం వచ్చినా
లెక్క చెయ్యకుండా చెప్తున్నా
నా మక్కెలిరగ దంతారేమోననే
ఫికరు మర్చి మరీ చెప్తున్నా

ఇదిగో, నేనున్న మాట
ఉన్నట్టుగా చెప్తున్నా!

అయితే
మొట్ట మొదటగా మా జాతిని
ఉద్దీపన చేసిన
శిలలను మలచిన
ధ్వనులన్ గెలిచిన
పదములు త్రచ్చిన
కళారవులనూ
కవిపుంగవులన్
నృత్య వాద్య సంగీత జిష్ణులను
సమస్త విద్యా ధృ ష్ణువులన్
పేరు పేరునా

తలచి పిలచి
కనుమోడ్పుల గొలచి
అంటున్నా నీ మాటలు
అంటున్నా నీ నోటన్.

మాది తెలుగు దేశం!
మేం తెలుగు వాళ్ళం
తొలత ఎప్పుడో మహాభారతావని చేరిన
మధ్య ధరా జాతుల జ్ఞాతులం మేమని
విన్నా నాక వైనం
అందుకనే కాబోలు మాలో
ఇంకా కొందరి కున్నావి గద్ద ముక్కులు
మా భాషకూ ఆ యిటాలియను వాడి
భాషకూ ఉన్నాదట ధ్వని సామ్యం
సరే! ఆ విషయం అలా
వదిలేద్దాం
అది యిదమిద్ధంగా తేలేది కాదు
తేలకున్నా ఏదీ తరిగేదీ లేదు.

జీవన సంగ్రామంలో
"నాగరికతా" సంప్రహారంలో
దక్షిణ దిక్కుగా తరలామో
మరి తరమ బడ్డామో
మరి గోదావరీ నదీ
తరగల నురగలపై
మోజు పడ్డామో
మరి కృష్ణానదీ నీరముల
స్నానము లాడను
తృష్ణపడ్డామో
మరి దుక్కి దున్నగా నిక్కడి
నేలలు చక్కని వని
యిష్టపడ్డామో
ఏమో మరి ఎల్లా పడుతూ
పడిలేస్తూ వచ్చామో
శ్రీ శైల ద్రాక్షారామ కాళేశ్వర
మధ్య పృథ్వి
త్రిలింగ ప్రసిద్ధి
చేరాం.

ఇక కదలం పొమ్మన్నాం!
ఆ తర్వాత జరిగిన యుద్ధాలన్నీ
అక్కడనే చేశాం
అక్కడ్నుంచే వెళ్ళి చేశాం
ఒకోసారి ఓడాం
ఒకోసారి గెలిచాం
యుద్ధంలో గెలిచినవాడూ
వాడి కొడుకూ, కొడుకు కొడుకూ
ఓడిన వాడి తల్లినీ, చెల్లినీ,
పిల్లనీ, పెళ్ళాన్నీ
చేబట్టడం, చెర పట్టడం
కలగా పులగపు వారసులెందరో పుట్టడం
తురుఫాచ్చి ఆసుని కూడా కొట్టడం
తుఫానొచ్చి వెళ్ళాక గడ్డిపువ్వు నవ్వడం
గుడ్డి గవ్వ తేలడంలా
రవాజుగా
జరిగుండే వుండాలని నేనంటే
కాదనడానికి రుజువూ లేదు
కాదన్నా
నేటి నిజానికి
నేనింకా అనబోయే దానికి
తగువూ లేదు.

మేం తెలుగు వాళ్ళం
మేం అన్ని తెరగులా
ఒరగు వాళ్ళం!
అందరి లాగే మాకూ కూడా
అందానికీ, అంద వికారానికీ
నిర్వచనాలున్నాయ్
మాలో కూడా
తెలుపంటే ప్రేమ
నలుపంటే నామర్దా
ఎత్తుగా ఉండడం గర్వం
పొట్టిగా ఉండడం ఓర్వం
తప్పిడి ముక్కులన్నా
తుట్ట పెదాలన్నా
గుంట కళ్లన్నా
డొప్ప చెవులన్నా
మాకు నవ్వొస్తుంది



అవన్నీ అందానికి మచ్చలనీ,
అవున్న వాళ్ళు
కోసు ముక్కులూ
చేరెడు కళ్ళూ
పల్చటి పెదాలూ
శ్రీకారాల్లాంటి చెవులూ
అమాం బాపతు అన్నీ వెరసి
కాకేసియన్
కాదా నార్డిక్
కాదా ఆర్యన్
అదే పోనీ కనీసం వాన్ నీ గ్రాయిడ్
అంగ ప్రపత్తి కలిగిన వాళ్ళ కన్నా
తక్కువ వాళ్ళని మేం
ఉగ్గుపాలతో నేర్చుకుంటాం
మాకు తెలీకుండానే జీర్ణించుకుంటాం.
భారత దేశంలో తతిమ్మా
ప్రాంతాలల్లే
మా పల్లెల్లోనూ హరిజన వాడలుంటాయ్
వాటిని పొలిమేరల్లో ఉంచుతాం
అక్కడ అంటరాని వాళ్ళింకా ఉంటారు
వాళ్ళ నీళ్ళు, వాళ్ళ యిళ్ళు,
వాళ్ళ కుళ్ళూ
వేరే ఉంటాయ్
వాళ్ళ మీద ఇంకా యిప్పటికీ
ముట్టడి చేస్తూండడం కద్దు.

మాలో కూడా రుషులున్నారు
కాపురుషులున్నారు
కరుణాత్ములూ
కఠినాత్ములూ
బూటక సన్యాసులూ
ఘోటక సన్యాసులూ
భూ కామందులూ
భూ కీ కందులూ
తపస్వులూ - తమస్వులూ
రాపడే వాళ్ళూ - రాచే వాళ్ళూ
వేటగాళ్ళూ - వేటాడబడే వాళ్ళూ
దోపిడీ వాళ్ళూ - దోచబడే వాళ్ళూ
అందరూ వున్నారు
అందర్లాగే మా కూడా.
డబ్బంటే ప్రియం
దరిద్రం అన్నా
దరిద్రులన్నా భయం
మేం కూడా
అల్ప సంఖ్యాకులు
అధిక సంఖ్యాకుల్ని
అణచి మణచి
అధికారం చేలాయించే
వ్యవస్థనే పోషిస్తున్నాం
మా కూడా కర్మన్నా,
పంచాగాలన్నా
జ్యోతిష్యం అన్నా
మూఢ నమ్మకాలన్నా
మూఢాచారాలన్నా
అన్నా........ అన్నన్నా....



ఉన్న వాళ్ళం ఘనంగా జరుపుకుంటాం
లేని వాళ్ళం ఎప్పట్లాగే
పస్తులు పడుకుంటుంటాం.
మాలోనూ ఉన్నది
దివ్యత్వం
మాలోనూ ఉన్నది
ఘంటాయత్వం
భూన భోంతరాల మధ్య
వినికిడి గల ప్రతి ధ్వనికి
ప్రతిధ్వని చేస్తాం
మేం కూడా.

గుళ్ళుంటాయ్ మాక్కూడా
గుళ్ళనిండా దేముళ్ళుంటారు
గుళ్ళ చుట్టూ బిచ్చగాళ్లుంటారు
గుళ్ళ మీద నానావిధ
మిధున మదన కవితా మధూళి
జుర్రుకు తాగే బొమ్మలు వుంటాయ్
గుళ్ళను పాలించేందుకు
ధర్మ కర్తలుంటారు
అటూ యిటూ చూసి
గుటకాయ స్వాహా చేస్తుంటారు.

మీలాగే మేంకూడా
అన్నీ కల వాళ్ళం!
ఎందునా తీసిపోం
మా తెలుగు వాళ్ళం
ఎవరికీ తీసిపోం.

అలాగని
అంతటితో ఊరుకోలేను మరి
అల్ప సంతోషిని కాలేను
కాబట్టే అంటున్నా
ఓ తెలుగు వాడా
నిజమే నయ్యా నువ్వనేది
ఎవరికీ తీసిపోం మనం
కానీ ఎవరినీ దాటి పోలేం మనం
అందర్లాగే మనం కూడా
అర సగం దేముళ్ళుగా
అర సగం మనుషులుగా
కొర సగం పశువులు గానూ
ఉండి పోడం ఎందుకు?
మనిషే కొలబద్దగా
మన గల్గిన సమాజాన్ని
పేన కున్నాం ఎందుకు?



లేని సంఘం నేయవయ్యా
ఆ రోజున ఒరే అన్నయ్యా
లేని దేముడి కాలు మొక్క
లేని జన్మలు పోరిగెల్చి
కృష్ణ ఒడ్డున మొలక కాతా
తెలుగు మడిలో మసులుతుంటా
పాడుకుంటూ నవ్వుకుంటా!

ఇదిగో నేనున్న మాట
ఉన్నట్టుగ చెప్పేశా!





ఇలా చెప్పుకుంటూ పోతే
దీనికి అంతే లేదు
అందుకే నేనంటున్నాను
ఓ అరవ సామీ
ఓ కన్నడ విభో
ఓ మళయాళ ప్రభో
ఓ ఉత్తర హిందు పంజాబ సింధు
గుజరాత మరాఠోత్కళ
వంగ బంధులారా
ఓ సప్త సింధూ పరీబంధ
దేశోవాసులారా
మద్రాౄత లారా!



పశుప్రాయపు పోటీత్వం
మర్చిపోయేం మనం మాత్రం?
చేప న్యాయపు ప్రాపకులుగా
ప్రపంచార్తికి కాపు కాస్తాం ఎందుకు?
పోటీలో గెలిచేవాడు
నూటికి కోటికీ ఒక్కడే కదా
ఓడిన వాళ్ళందర్నీ ఏం చేద్దాం?
గాడిదలుగా వాడుదామా
ఉడిగంలో వదుల్దామా?.

ఆస్తులూ అంతస్తులూ
బాలీసులూ పోలీసులూ

ఎంతన్నా నమ్మకం
మాకూ పండగలున్నాయ్
పబ్బాలున్నాయ్

"జ్యోతి" నుండి – కృతజ్ఞతలతో...

KVR

## ANSWER TO NOVEMBER 1990'S QUESTION OF THE MONTH

Q: Which is the only country in the worl which as three capitals?

A: South Africa, with 472,359 Sq. Miles (about twice the size of Texas) has three capitals: Pretoria (Administrative), Cape Town (Legislative) and Bloemfontein (Judicial).

## TELUGU JYOTHI'S QUESTION OF THE MONTH (DECEMBER, 1990

Q: In the history of the world, which country had the highest number of Kings?

(Answer in next month's issue)




• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:
**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)
**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:
**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)
**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# సుజాత

వాడ్రేవు చిన వీరభద్రుడు



లాకప్ రూంలో పోలీసులు నా మీద అత్యాచారం జరిపి ఏడాది కావొస్తోంది. ఈ రోజు ఇట్లా కిటికీ ప్రక్కన కూచుని బయటి వీధుల్నీ హారన్ మోతలూ, సైకిళ్ళు, పాదచారులూ, అమ్మకపు బళ్ళూ - వీటితో నిండినరోడ్లనీ చూస్తూంటే ఆ అనుభవం మళ్ళీ ఒంట్లో వికృతంగా మెదుల్తోంది.

మళ్ళీ అదే వసంతమాసపు ఎండ. ఉదయం తొమ్మిది గంటల వేళ. నీలి గౌనుల చిన్నారులు కాన్వెంటులకి త్వరత్వరగా రిక్షాల్లో సాగిపోతున్న వేళ. వీధి మలుపులోంచి దిరిసెన చెట్ల నీడల్లోంచి రాలిన పచ్చపూల తివాచీని కర్కశంగా తొక్కుకుంటూ వచ్చే పదో నెంబర్ సిటీ బస్సు - దుర్భరమయిన హారన్ కూడా. బయటి దృశ్యంలోనూ, ప్రపంచంలోనూ ఏ మార్పూలేదు. అదే ఆకుల మిలమిల. గాలుల్లో కళకళలాడే ఎండ కిరణాలు. మార్పులేని అవే కవళిక్తో వెయ్యి ముఖాలు.

తల చిట్లుతున్నట్టుగా ఒంట్లోంచి ప్రకంపన. కళ్ళకి కనిపించే లోకమంతా గిర్రున తిరుగు తోంది. ఇక నాసియేటింగాగా ఏదో భళ్ళున కల్మషమంతా నోట్లోంచి కక్కుకోవాలని అన్పించడం మొదలవుతుంది.

నా ఒంటిమీద జరిగిన దాడి నా రక్తంలో నా దేహాంతర్భాగాలన్నిటా మజ్జమజ్జకీ ఇంకి పోయినట్టుగా 'మలిన పూరితమయిన' భావన. నేను 'అపవిత్ర మయ్యా'నని ఎవరన్నా అంటే ఈ రోజు నాకంత కోపం రాదేమో. అనుభవంలోని లోతు అనుభవించిన వాళ్ళే మాటలకి నీడలని కల్పించి పట్టింపులు పెట్టు కొంటారు. మాటలు ఏం చెప్పగలవు? నా ఒంట్లోని, ఇంకా పచ్చిగా మండుతున్న ఈ వికారాన్ని అశుభ్రమనీ, అపవిత్రమనీ ఎన్ని మాటలు చెప్పి విశదపరచగలను?

ఏడాదిగా నన్ను నేను అనుక్షణం శోధించుకుంటూ నిప్పులాంటి బాధతో ప్రక్షాళనం చేసుకుంటూనే వున్నాను. కాని ఏ మేరకి బయట పడ గలిగాను?

"సుజాతా, అక్కడ ఒక్కర్తివీ ఏం చేస్తున్నా వమ్మా?"

మేడకింది నించి పెరటి వైపు మెట్లు సగం దాకా ఎక్కి అమ్మ పిలుస్తోంది. పది నిమిషాలు నేను ఒంటరిగా కూచున్నానంటే అమ్మ కంగారు అధిక మవుతుంది. ఆమె మమకారంతో, అనిర్వచనీయమయిన వాత్స ల్యంతో నా పట్ల చూపుతున్న ప్రత్యేకమైన ఆదరణ నన్ను విపరీతంగా బాధిస్తుంది. ఇంట్లో జబ్బు పడిన కూతురికి సాధారణంగా ఒక తల్లి ఎట్లాంటి శ్రద్ధ చూపిస్తుందో అలాంటిదే ఇదంతా అన్పిస్తుంది. ఇది నిజంగా ఒక జబ్బేనా? ఇది ఏనాటికయినా తగ్గే జబ్బేనా? ఇలా ప్రశ్నించుకుంటే మరీ విచిత్రంగా వుంటుంది.

అమ్మకు కనిపించాలని లేచాను. నేను కనిపిస్తే ఆమె ఆరాటం తగ్గుతుంది. కాని లేచి నిలబడ లేక పోయాను. రీలింగ్ సెన్సేషన్. ఒంట్లో నరాలు జివ్వుమని లాగేయి. ఇక తర్వాత కొంతసేపు మత్తుగా వుంటుంది. లేచి మంచం మీద పడుకుంటాను. కొన్ని గంటల పాటు మగతగా, నిస్త్రాణగా అలా పడుకుని వుండాలి. మైండ్ బ్లాంక్‌గా వుంటుంది. ముందు అంతా తెల్లగా వుంటుంది. దాని మీద నల్లని, ముదురు ఇటిక రంగు నీడలు పడతాయి. ఇనుప గొళ్ళేల చప్పుడు, తుప్పువాసన ముక్కుని అద్దేస్తుంది. వూపిరాడకుండా గొంతు మీద రాతి పిడికిలి బిగించినట్టు వుంటుంది. తల తిప్ప వచ్చు. కాని ఎవరో ఏదో ఆంక్ష పెట్టినట్టుగా కళ్ళు కూడా కదపలేను. లంకలో దబ్బున మిన్ను విరిగి మీద పడ్డట్టు టన్నుల కొద్దీ బరువు నా మీద అకస్మాత్తుగా పడుతుంది. ఒంట్లోంచి పొరల్లో ఎవ్వరో నా ఫ్లెష్‌ని తవ్వి తోడు తున్నట్టుగా వుంటుంది దాహం, దాహం... మాటలకి గొంతు పెగలదు. కళ్ళు మూతలు పడతాయి.

ఏమ్మా, మళ్ళీ ఒంట్లో నలతగా వుందా - ఆ పిలుపూ, ఆ వాత్సల్య స్పర్శ అమ్మని. లేచి చూశాను. బయట ఎండ చిక్కబడింది. రోడ్ల మీద రద్దీ తగ్గింది. దిరిసెన చెట్ల నీడలో రెండు కుక్కలు పడుకుని వున్నాయి. ఎక్కడో మధ్యాహ్నపు ఎండలో కాకులు వుండీ వుండీ కావుమంటున్నాయి.

"డాక్టరుకి కబురు చెయ్యమంటావా? అన్నం తినగలవా? ఈ మధ్యమళ్ళీ ఇలా లేదు. కాస్త తేరుకు పడ్డావనుకుంటున్నాను, మళ్ళీ ఇదేమిటే అమ్మా" అమ్మ కళ్ళల్లోనూ, కంఠంలోనూ ఆర్ద్రమైన ఆతృత.

"పర్వాలేదమ్మా" అన్నాను. 'ఎందుకమ్మా నీకీ దిగులు' అనాలనే అన్పిస్తుంది. కానీ అనలేను. నా అనుభవం మీద నా రెస్పాన్స్, అమ్మ రెస్పాన్స్ ఒకేలా ఎందుకుండాలి? బాధ పెట్టే ప్రతీదీ అమ్మ దృష్టిలో అశుభం, కీడు. అమ్మ కంఠంలోంచి ఆ ఆతృతని చేత్తో తీసి పారెయ్యాలనుంటుంది నాకు. బహుశా నా

ఒంట్లోని అస్వస్థతని మంత్రించినట్టుగా మాయం చెయ్యాలనే అమ్మకీ వుంటుందేమో. ఈ ఇద్దరాడ వాళ్ళూ ఈ విషయంలో ఒక్కలానే నిస్సహాయులు.

కింద నుంచి గలగల నవ్వులు. ఈ రోజు చెల్లెలు కాలేజీకి వెళ్ళలేదన్న మాట. తమ్ముడు బాంక్ నుంచి లంచ్‌కి వచ్చే వేళ. "సుభద్ర కాలేజీకి వెళ్ళలేదామ్మా!"

"ఈ రోజు దానికి పెళ్ళివారు వస్తున్నారు. అది కాలేజీకి వెళ్తే సాయంకాలం ఆలస్య మవుతుందని వుండి పొమ్మన్నాను. ఉండు దానికీ, నీకూ అన్నం ఒడ్డిస్తాను, కిందికి రా" అమ్మ వెంటనే వెళ్ళలేదు. కొన్ని క్షణాలు ఆగింది. ఆమె ఏదో చెప్పాలనుకుంది. ఏం చెప్పాలనుకుందో నేను గ్రహించలేనా? పెళ్ళివారు వస్తున్న మాటే ఇంతదాకా నాకు తెలియదే. కాని నిజంగా నేను అక్కడ వుండగలనా? నేను అక్కడ వుండకూడదనే అందరి కోరికానూ. కాని దానికి వాళ్ళకున్న కారణాలు వేరు. నా కారణాలు వేరు. నా ఆలోచనల్లోగాని, మానసికంగా కాని నాకు ఏ అపసవ్యతా లేదు. నా అనుభవాలు ఎంత అపసవ్యమయినవి అయినా నా ప్రవృత్తికి అపసవ్యత రాలేదు. కాని సాయంకాలం పెళ్ళిచూపుల తతంగమంతా సవ్యంగా వుంటుందని నేను సరిపెట్టుకోగలనా?

కిందకి వెళ్ళాను. డైనింగ్ టేబుల్ దగ్గర తమ్ముడు కూడా వున్నాడు. సాధారణంగా వాడు ఉదయం భోంచేసి బాంక్‌కి వెళ్తాడు. వీధి మలుపు తిరిగితేనే ఆంధ్రా బ్యాంక్ బ్రాంచి. మధ్యాహ్నపు వేళ లంచ్ అవర్‌లో ఇంటికి వచ్చేసి విశ్రాంతిగా కూచుని మళ్ళీ వెడతాడు. ఈ కాసేపూ బాంక్‌లోనే కూచోరాదా అంటే 'ఇక్కడ వున్న చల్లదనం అక్కడ ఎలా వుంటుంది?' అంటాడు. సాయంకాలం అయిదు కాగానే ఇంటికి వచ్చేస్తాడు. వెళ్తే వాడూ మరదలూ ముందే ప్రోగ్రాం పెట్టుకుని, సినిమాకో షికారుకో వెళ్తారు. లేకపోతే ఇంట్లోనే గడుపుతారు. స్నేహితులు లేక పోలేదు. కాని వాళ్ళతో చాలా ఖచ్చితంగా, కాలిక్యులేటెడ్‌గా వుంటాడు. తమకీ, తమ పిల్లవాడికీ అయ్యే ఖర్చు మేరకి తన ఇంట్లో చెల్లిస్తాడు. తక్కిందాట్లో తమ అవసరాలకి పోను మిగిలింది ఫిక్స్‌డ్ డిపాజిట్‌కి వెళ్తుంది. మరదలు మునిసిపల్ స్కూల్లో టీచర్. నాన్న కావాలనే ఆ సంబంధం చూసాడు. ఆ పిల్ల తండ్రి టౌన్లో బాగా పేరున్న కాంట్రాక్టర్. మున్సిపాల్టీకి అతని కాంట్రాక్టులు బాగా అచ్చివొచ్చాయి. నాన్నా, అతనూ ఒకళ్ళకొకళ్ళు బాగా 'కావలసినవాళ్ళు'. కాని నాన్న అతన్ని 'ఎక్కడ వుంచాలో అక్కడే వుంచా'నంటాడు. ఆ అమ్మాయి శ్రావ్యంగా పాడుతుంది. కాని నేను ఆమె పాటలు విన్నది తమ్ముడి పెళ్ళయిన కొత్తలోనే. ఆమెకి మూడు నెలలకు గాని ఒకసారి జీతం రాదు. ఆ విషయంలో 'ఎవరూ ఏమీ చేయలేరట'. అందుకని ఆమె రోజుకొకసారి మునిసిపల్ యాజమాన్యాన్ని ఆడిపోసు కోకుండా వుండలేదు. ప్రతి రెండవ శుక్రవారం ఆమె విధిగా కాజువల్ లీవ్ పెడుతుంది. ఆ విధంగా ఆ రోజూ, ఆ తర్వాత రెండు రోజులూ ఆమె 'పుట్టింటి' దగ్గరగడిపివస్తుంది. ఇందులో తల్లిదండ్రుల పట్ల ప్రేమ కొంతానూ, పుట్టింటి మీద తనకున్న 'న్యాయమైన', ఇప్పుడు 'చట్టబద్ధమైన' హక్కు కొంతానూ.

మా మరదలూ, చెల్లెలూ సాధారణంగా మధ్యాహ్న భోజనం కారియర్ తీసుకునే వెళ్తారు. నాన్నకి పన్నెండు గంటల వేళ అటెండర్ వచ్చి కారియర్ తీసుకుని ఆఫీసుకి పట్టుకెళ్తాడు. రాత్రి భోజనంమటుకు అందరం కలిసే చేస్తాం. ఎంత ముఖ్యమైన వ్యవహారాలు వున్నా నాన్న రాత్రి టీవీలో హిందీ వార్తలు వచ్చే టప్పటికల్లా ఇంట్లో వుంటాడు. రాత్రి ఇంటికి వచ్చి పొద్దున్న ఆఫీసుకి వెళ్ళేదాక ఇంటి దగ్గరకి ఎవర్నీ కలుసుకోడానికి అనుమతించడు.

అమ్మ అన్నం వడ్డించింది. సుభద్ర ఒన్‌డే క్రికెట్ మాచ్ గురించి తమ్ముడితో వాదన పడుతోంది. 'ఈ సారి ఒన్‌డేకి మనవాళ్ళు ఎవర్ని కెప్టెన్‌గా పంపుతారు?' తమ్ముడు కపిల్‌దేవ్‌ని సమర్థిస్తాడు. చెల్లెలికి రవిశాస్త్రి అంటే ఇష్టం. 'అక్కా, నువ్వు చెప్పు' అంది సుభద్ర మధ్యలో నావైపు తిరిగి. నేను నవ్వి వూరుకున్నాను. క్రికెట్ చాలా ఎక్సైటింగ్. కాని ఎంత ఫూలిష్ గేమ్. 'నేను అంత ఎక్కువగా ఫాలో కావడం లేదు. నీకే బాగా తెలుస్తుంది' అన్నాను దానితో. తమ్ముడు నాకేసి విచారంగా చూసాడు. ఆ మాట నేను విచారంగా అన్నది కాదు. నిజంగానే కొంతకాలం గడిచేకొద్దీ ఇలాంటి వాటి పట్ల ఆసక్తి తగ్గాలి మనుషుల్లో. కాని ఆ సంగతి వాళ్ళకి ఎలా తెలియచెయ్యగలను? నిజంగా చూస్తే నేను క్రికెట్‌ని తీసుకున్నంత సీరియస్‌గా వాళ్ళెప్పుడూ తీసుకుని వుండరు. ఆ చిన్న పిల్లలిద్దరూ వాదనలో పడి పోయారు. నేను లేచి వాష్‌బేసిన్ వైపు నడుస్తుండగా, మధ్యలో వాదన చటుక్కున ఆపి తమ్ముడు అడిగాడు.

"అక్కా, సాయంకాలం నీ ప్రోగ్రాం ఏమిటి?"

ఆశ్చర్యపోయాన్నేను. అదేం ప్రశ్న. ఏ రోజన్నా, ఏ సాయంకాలమన్నా నాకో ప్రోగ్రామంటూ వుందా? ఈ ఇంట్లో అందరికీ ఖచ్చితమైన టైంటేబుల్ వుంది, అమ్మతో సహా. కాని కాలంతో నిమిత్తం లేకుండా వున్నదాన్ని నేనే. అయినా ఇప్పుడు ఈ ప్రశ్న తమ్ముడి నుంచి.

ఎవ్వరూ మాట్లాడలేదు. సగం ఒస్తూ వంటింట్లోంచి ఆగిన అమ్మ అడుగుల నిశ్శబ్దం వెనక కూడా ఒక ప్రతీక్ష వుంది.

నాప్‌కిన్‌తో చేతులు తుడుచుకుంటూ చెప్పాను.

"ఇవాళ శుక్రవారం కదా. ప్రోగ్రెసివ్ ఫోరం వాళ్ళ నెలసరి మీటింగ్ ఇవాళ. ఎప్పటి నుంచో నన్ను రమ్మని అడుగుతున్నారు. ఇవాళ వెళ్దామనుకుంటున్నాను. చాలా రోజులయింది కదా మనుషుల మధ్యకి వెళ్ళి."

అందరి మొహాల్లోనూ ఏదో రిలీఫ్. నిజంగా వుందో, లేక ఇదంతా నేను ఊహించుకుంటున్నానో.

'అవునే అక్కా, ఎటూ కాకుండా శుక్రవారం నాడు ఏమిటే వాళ్ళ మీటింగులు? ఆ రోజేమన్నా ప్రత్యేకమైన రోజా?' తమ్ముడు వాతావరణాన్ని తేలిక పర్చాలని ప్రయత్నిస్తున్నాడు. హి యీజ్ లెటర్ టు లెటర్ కాలిక్యులేటెడ్.

నేను మళ్ళీ మేడమీది నా గదికి వెళ్ళిపోబోతున్నాను. మెట్ల దగ్గర ఆగి చెప్పాను- "అవును, ప్రత్యేకమయిన రోజే. ఎందుకంటే ఆదివారం సాయంకాలం మీటింగ్ పెట్టుకుందామంటే టివిలో హిందీ సినిమాట. శని వారం సాయంకాలం పెట్టుకుందామంటే తెలుగు సినిమాట. పోనీ ఆదివారం ఉదయమా అంటే టివి సీరియల్స్ మిస్ కావాలట. అందుకని ఎవరికీ ఇబ్బంది వుండదని శుక్రవారం పెట్టుకుంటున్నారుట"

'ప్రోగ్రెసివ్ ఫోరం' కొంతకాలం నుంచీ పట్టణంలో చాలా యాక్టివ్‌గా వుంటున్నట్టుగా పేరుపడింది. ఇందులో ఎక్కువ మంది వామపక్ష రాజకీయాల్తో ప్రత్యక్ష పరోక్ష సంబంధాలు వున్నవాళ్ళు, కొంతమంది హేతువాదులు, నాస్తికులు. పౌరహక్కుల సంఘం పట్టణ కార్యదర్శి ఈ ఫోరంకి సమావేశకర్తగా పని చేస్తున్నాడు. వీళ్ళు కాక సానుభూతిపరులూ, నిష్పక్షపాతులూ, ప్యూర్ ఆర్ట్ ప్రియులూ, లెక్చరర్లు, బాంక్ కాషియర్లు, కొందరు అధికారులు, ఒకరిద్దరు ఫెమినిస్టులు కూడా ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు. 'ప్రగతిశీల', 'క్రియాశీల' శక్తులకు అన్నిటికీ ఒక వేదికగా వుండాలని, కొన్ని కనీస సమస్యల విషయంలో 'ఏకాభిప్రాయం' కలిగి పోరాటం చెయ్యాలని వాళ్ళ ఆశయం.

నా పైని జరిగిన అత్యాచారానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడంలోనూ ఆ తర్వాత జరిగిన అనేక పరిణామాల్లోనూ ఈ 'ఫోరం' చాలా ప్రముఖ పాత్ర వహించింది. ఒక 'వ్యక్తి' పైన జరిగిన అత్యాచారాన్ని సమాజంపైన జరిగినదానిగా ప్రజలకు తెలియచెయ్యడంలో ఫోరం సభ్యులందరూ శాయశక్తులా కృషి చేశారు. నేను జైల్లో వున్నంతకాలం ఎవరో ఒకరు రోజూ నన్ను చూడడానికి వచ్చేవారు. రోజూ పర్మిషన్ సంపాదించడం దగ్గర నుంచీ కూడా నేను విడుదలయ్యే దాకా వాళ్ళు చిన్న చిన్న లంచాలు పెట్టడం నుంచి పెద్ద పెద్ద రికమండేషన్స్ ప్రయోగించడం దాకా అన్ని స్థాయిల్లోను అన్ని ప్రయత్నాలూ చేశారు. కాని నేను బెయిల్ మీద విడుదలయి వచ్చిన తరువాత రోజు రోజుకీ వాళ్ళు నన్ను కలవడం తగ్గింది. ఇందుకు తప్పు నాదే అనవచ్చు. నేను ఎన్నడూ వాళ్ళని వెళ్ళి కలవలేదు. వాళ్ళే నన్ను కలవడానికి వచ్చేవారు. కొంత సానుభూతి కూడా ఎంత వద్దనుకున్నా వాళ్ళ నుంచి నాకు అవసరమయ్యేది. అలాగే వాళ్ళ పట్ల నేను కొంత కృతజ్ఞతా పూర్వకంగా మాట్లాడాలని కూడా వాళ్ళు ఆశించేవారు. అందులో అసాధారణమైంది ఏముంది? కాని ఇది ఇలా ఎంతకాలం సాగుతుంది? నిన్ను ఎవరయినా నీటిలో మునిగిపోతుంటే ఒడ్డుకి లాగి రక్షించారనుకో. వాళ్ళు చేసింది ప్రాణదానమే. కాని వాళ్ళ సహాయానికి నువ్వు రోజూ వాళ్ళని కలిసి కృతజ్ఞతలు చెప్పవలసి వస్తే ఎలా వుంటుందో వూహించుకో. ఇంతకీ మనిషి నీళ్ళల్లో పడటం వేరు. అది ఆకస్మికంగా జరిగిన ప్రమాదం. కానీ నాకు జరిగింది? ఇది కేవలం ఆకస్మికమేనా?

అన్ని రోజుల్లాగే అదీ ఒక రోజు. ఉదయం తొమ్మిది గంటల వేళ, వసంత మాసపు ఎండ. నేను యూనివర్సిటీ నుండి కొన్ని రోజులు సెలవుమీద ఇంటికి వచ్చాను. మళ్ళీ వెళ్ళిపోవాలి. ఆ ఉదయం నేను మా చెల్లెలు కాలేజీకి వెళ్ళి అక్కడ నా పూర్వపు లెక్చరర్లను పలకరించి రావాలని బయల్దేరాను. నీలిగౌనుల చిన్నారులు కాన్వెంటులకి త్వరత్వరగా రిక్షాల్లో సాగిపోతున్న వేళ. వేళకి రావాల్సిన పదో నెంబరు సిటీ బస్సు హారన్ ఇంకా వినిపించలేదు. విరిసిన చెట్ల నీడల్లోంచి రాలిన పచ్చ పూల తివాసీని దాటుకుంటూ వీధి మలుపు తిరుగుతుండగా మా మరదలు రిక్షాలో ఇంటికి వస్తూ ఎదురయ్యింది. 'ఇదేమిటి? స్కూలు లేదా' అన్నాను. స్కూలుకి సెలవు కాదు. కాని ఇవాళ అంతా మాస్ లీవ్ పెట్టారు. సమస్యలున్నాయి చర్చించాలి మీటింగ్ అన్నారు. నాకు తలనొప్పిగా వుంది ఇంటికి వెళ్ళిపోతున్నాను. ఇక్కడే కదా కాస్త మీ తమ్ముడిగారికి ఈ సంగతి చెప్పెయ్యరా'' అని వెళ్ళిపోయింది. నేను తమ్ముడిని బాంక్‌లో కలిసి మాటాడి కాలేజి రోడ్డు మీద నాలుగడుగులు వేసానో లేదో నినాదాల్తో వూరేగింపు ఎదురయింది. ఉద్యోగులు, టీచర్లు, కార్మికులు సంయుక్తంగా నిర్వహిస్తున్న వూరేగింపు అది. నేను కాలేజి దగ్గర నుంచి వచ్చేస్తుండగా ఆ వూరేగింపు కాలేజి వైపు వస్తూ కనబడింది. ఇందాకటికన్నా అది పెద్దదయింది. వాళ్ళు ప్రతి స్కూలు దగ్గరా, ఆఫీసు దగ్గరా, హోటల్ దగ్గరా, దుకాణం దగ్గరా ఆగి బలవంతంగా మూయించి

తమ వాళ్ళని కలుపుకుంటూ వస్తున్నారు. నేను ఇంటికి వచ్చేటప్పటికి తమ్ముడు కూడా బాంక్ నుంచి వచ్చేశాడు. మరో అరగంటకల్లా సుభద్ర వచ్చేసింది. 'అక్కా డాక్టర్ సుధాకర్ నిన్ను వెళ్ళిపోయే ముందు ఒక్కసారి కలవమన్నాడు' అంది. డాక్టర్ సుధాకర్ వాళ్ళ కాలేజిలో సోషియాలజీ లెక్చరర్. యువకుడు, ప్రతిభావంతుడు. నేను సోషియాలజీలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్స్ చదవడానికి అతనే కారణం. ఉదయం అతనితో మాట్లాడాలంటే కుదరలేదు. అతనికి క్లాస్ వెనుక క్లాస్. తన క్లాస్‌కి అతను ఇచ్చే ప్రాధాన్యత ఎలాంటిదో బాగా తెలిసాక అతణ్ణి నేను మరి డిస్టర్బ్ చేయలేకపోయాను.

మధ్యాహ్నం మూడింటికి , ఇంకా ఎండ చల్లబడకుండానే బయల్దేరాను నేను అతన్ని కలవడానికి. బహుశా ఒక పది నిమిషాలు నేను జాగ్రత్తగా తయారయి వుంటాను అప్పుడు. అదీ డాక్టర్ సుధాకర్‌ని చూడబోతున్నందువల్ల అయివుంటుంది. లేత నీలం రంగు చేనేత చీరా, ఆల్విన్ రిస్టువాచీ, ఎడమచేతి అనామికకి పగడపు ఉంగరం, మెడలో నాకు చాలా ఇష్టమయిన ముత్యాల దండ అన్నట్టు బుజాన లెదర్ హేండ్ బ్యాగ్. దాన్లో లేతాకుపచ్చ అంచుల్తో రెండు తెల్లని చేతి రుమాళ్ళు, పర్స్, ఒకటి రెండు కవర్లూ, నేను రాసి పోస్టు చెయ్యడం మర్చిపోయిన ఉత్తరం, కేమ్లిన్ పెన్నూ, వాడిన గుప్పెడు బొగడ పువ్వులూ-

ఆనాటి నా రూపం, నా సర్వస్వం నాకు ఎప్పటికీ గుర్తే. ఆ క్షణాన్నే కాదు, ఎప్పుడయినా నేను జీవితం నుంచి కోరగలిగేదీ పొందగలిగేదీ అంతకన్నా ఎక్కువుండదు. గుప్పెడు వాడిన పువ్వులూ, సాధారణంగా ఆ వయసు కన్యకి మనసులో తుళ్ళింతలాడే మధురోహలూ- అయినప్పటికీ, జీవితం గురించి, తన గురించి ప్రపంచం గురించి వుండవలసిన ప్రగాఢమయిన నమ్మకాలూ-

నేను వీథి మలుపు తిరిగానో లేదో అప్పుడు బోధపడింది నాకు. వూరేగింపు తీవ్రత చల్లారలేదని. వీథులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి. నేను రిక్షా కోసం చూడడంలో వుపయోగం లేదనిపించింది. ఎవరూ ఇవాళ పనిచెయ్యరు. ఒకరకంగా ఇది బంద్ రోజు. భారత దేశంలో అన్ని పర్వదినాలకన్నా నిష్ఠగా అన్ని మతాల వాళ్ళూ ఆచరించే పర్వదినం. నేను నా కొంగుని తలచుట్టూ చెవుల్ని కాల్చే మధ్యాహ్నపు ఎండ నుండి కప్పుకుని నడుస్తున్నానో లేదో ఒక సందు మలుపు లోంచి విడవని నీడలాగా వూరేగింపు కనబడింది. ఇప్పుడది చాలా పొడుగ్గా వుంది. ఈసారి సందు మొదట్లో ఇంకా షాపు ముయ్యని టీ దుకాణంవాడు వాళ్ళ ఆగ్రహానికి గురయ్యాడు. వాళ్ళు అతని చేత షాపు మూయించే ప్రయత్నంలో వుండగా వూరేగింపు మధ్య లోంచి ఒకళ్ళిద్దరు తెలిసిన టీచర్లు నన్ను పలకరించారు. నేను ఆగిపోయి వాళ్ళతో మాట్లాడుతుండగానే వూరేగింపుతో పాటు వాళ్ళూ కదిలిపోయారు. నేను నెమ్మదిగా నా దారిలో నాలుగడుగులు వేసానో లేదో ఎంతలో వచ్చిందోగాని, బండగా పడ్డ బ్రేకులు చేస్తున్న చప్పుడు మధ్య నా పక్కగా ఆగింది పోలీసు జీపు.

నేను ఉలిక్కిపడి పక్కకి చూడగానే జీపు ఎదుట సీట్లోంచి కోపంగా మొహం పెట్టి అడిగాడు పోలీసు ఇన్‌స్పెక్టర్.

'ఏమ్మా, ఇందాకా నువ్వేనా అక్కడ దిగింది?'

అతను ఎందుకడుగుతున్నాడో అర్థం కాలేదు. చెమట పట్టిన అతని నుదురు మీదా, పుష్టిగా మొరటు దేలిన అతని ముక్కుమీదా మీసం మీదా, గడ్డం మీదా ఎండపడి మెరుస్తోంది.

'అవును నేనే'

'నీకు వాళ్ళు తెలుసునా?'

ఈ దారమ్మట ఎవడేనా దొంగ పారిపోయాడా అని పోలీసు రోడ్డుమీద పోతున్నవాణ్ణి అడుగుతున్నట్టుంది ఆ ప్రశ్న. కాని ఆ దారమ్మట వెళ్ళిన వాళ్ళు దొంగలేమీ కారే.

'అవును నాకు తెలిసిన వాళ్ళే'

అన్నానో లేదో

'వెయ్యండిరా దీన్ని జీపులో' అని వాడు గట్టిగా అరవడం, టకటకమని బూట్ల చప్పుడుతో ముగ్గురు కానిస్టేబుల్స్ జీపులోంచి రోడ్డు మీదకి దూకి నా మీద పడి నా చేతుల్ని పట్టుకుని యీడ్చుకుంటూ జీపులోకి తీసుకువెళ్ళి పడెయ్యడం ఒక్కసారే జరిగాయి. జరిగిందేమిటో నేను అర్థం చేసుకునేటప్పటికే జీపు వేగం అందుకుంది.

ఎండకి కాగిన జీపు గుడ్డ వేడి వాసనా, పోలీసు యూనిఫాం చెమట కంపూ, లోపలికి కమ్ముకొస్తూ వూపిరాడనివ్వని రోడ్ల మీది దుమ్మూ, ఒక్కసారిగా ఉధృతమైన రక్తవేగం, మెంటల్ కన్ఫూజన్- వీటిలోంచి గొంతు పెగల్చుకుని అడిగాను.

'నన్నెందుకు ఇట్లా పట్టుకొన్నారు? ఎక్కడికి తీసుకు వెళ్తున్నారు?'

ఎవరూ మాటాడలేదు. మామూలుగా అయితే ఆ కానిస్టేబుల్స్ రోడ్డు మీద ఒక స్త్రీతో అట్లా ప్రవర్తించి వుండరేమో. కాని ఈ రోజు వాళ్ళ చూపులు ఇక్కడ లేవు. కసి కండ పట్టినట్టుగా వున్నాయి వాళ్ళ ముఖాలు. ఏదో తాగుబోతు, నిద్రమత్తు మృగాన్ని దాని మానాన దాన్ని నిద్రపోనీకుండా రెచ్చగొడితే కలత నిద్రలో లేచి ఒళ్ళు విదిలించుకుంటున్నట్టుగా వుంది. వాళ్ళు సాయుధులనీ, వాళ్ళ వెనుక దుర్భేద్యమైన ప్రభుత్వాధికారం వుందనీ ఆ క్షణాన నాకు తోచలేదు. అప్పుడు నా కళ్ళకు బలంగా కట్టింది వాళ్ళ పాశవిక శక్తి. విచక్షణాహీనమైన పశువు కుమ్ముతూవుంటే ఎలా ఆందోళన పడతామో అలా. వీళ్ళు మృగాలే అయితే, ఇలా నట్టనడి రోడ్డున నన్ను బంధించడానికి వీళ్ళకి అధికారం ఎవరిచ్చారో అన్న ప్రశ్నే లేదు. నేను బలవంతుడినైన యువకుడిని అయి శాయశక్తులా ఎదిరించి పెనుగులాడినా కూడా మృగప్రాయులైన వీళ్ళ నుంచి తప్పించుకోవడం కష్టం. అయినా అపరిమితంగా పొరలివచ్చే నా భయం నన్ను ఒదల్లేదు.

"నాతో మీకేం పని?"

డ్రైవర్ ఎటువంటి ఒడిదుడుకులు లేనంత స్థిరంగా స్టీరింగ్ మీద వున్నాడు. జీపు వేగంలో మార్పులేదు. నా ప్రశ్న ఎవరినీ కదిలించలేదు. మళ్ళీ అడిగాను రెట్టించి. 'ఈసారి తలవెనక్కి తిప్పకుండానే పోలీస్ ఇన్‌స్పెక్టర్ ముందు సీట్లోంచి గట్టిగా కసిరాడు. ఆ సంగతి కోర్టులో తెలుస్తుంది. నోర్మూసుకో'

కోర్టు అన్న మాట వినగానే మొదటిసారి నా భయమంతా ఎడతెగని ఆందోళనగా మారింది. అప్పుడు నాకు, నన్ను పట్టుకున్నది ప్రభుత్వ 'రక్షక భటులని', జైళ్ళూ, న్యాయస్థానాలూ, ధర్మశాస్త్రాలూ, లాయర్లూ వుండే ఒక ప్రపంచంలోకి నేను అడుగుపెట్టాల్సి వుంటుందనీ తట్టింది. దారితప్పి రాక్షసలోకంలోకి ప్రవేశించిన కథల్లోని కన్యలాగే నేనూను అనిపించింది.

నా బుజాల మీంచి జారి జీపుతోపాటు గాలికి ఎగురుతూన్న నా కొంగుని నా ప్రక్కనున్న కానిస్టేబుల్ చెయ్యి చాపి అందుకుని చుట్టగా చుట్టి నా బుజం మీదికి విసిరాడు. నాకు ఒళ్ళంతా షాక్ తగిలింది. నేనేమీ మాట్లాడలేకపోయాను. నా ఒళ్ళు కుంచించుకుని బరువుగా ముద్దగా కూడగట్టుకుంది. ఆ ఇద్దరు కానిస్టేబుళ్ళ మధ్య, నలిగిన ఆ జీపు సీటు మీద, నేను కూచున్నదే అన్ని జైళ్ళకన్నా అతి ఇరుకైన జైలు.

నన్ను తీసుకుపోయి ఒన్‌టౌన్ స్టేషన్ లాకప్‌లో పడేసిన దాకా గాని, ఆ తర్వాత చాలాసేపటిదాకా కాని ఎవరూ నాతో ఏమీ మాటాడలేదు. నన్ను లాకప్‌లోకి పంపుతూండగా మాత్రం నా హేండ్‌బ్యాగ్‌నీ, రిస్ట్‌వాచీని, ముత్యాలదండనీ, ఉంగరాన్నీ స్వాధీనపరచుకున్నారు.

పాడుపడ్డ ఇళ్ళల్లోంచి వచ్చే ఒకలాంటి ముక్కివాసనతో చుట్టూ పోలీస్ స్టేషన్ గోడలు. గోడలకు కింద నుంచి సగం పైదాకా జేగురు రంగు సున్నం. ఇనపనాసన, లాకప్ రూంకి ఎదురుగా సబ్ ఇన్‌స్పెక్టర్ టేబిల్, కుర్చీ. ఎదురుగా, పక్కగానూ రెండు లాంగ్ బెంచీలు. కుర్చీ పక్క రికార్డ్ బాక్స్ మీద పొడవాటి రిజిస్టర్లు. నాలుగైదు కేసు ఫైళ్ళు. దానిపైన నల్లని కాలికో బైండింగ్ పుస్తకం. (అది ఇండియన్ పీనల్ కోడ్, క్రిమినల్ ప్రొసీజరు కోడ్ పుస్తకాల బైండింగ్ అని తర్వాత తెలిసింది.)

ఒక పోలీస్ స్టేషన్ గురించి చిత్రించడానికీ, వర్ణించడానికీ ఏమీ వుండదు. అందులోనూ లాకప్ రూంలోంచి పోలీసు స్టేషన్‌ని చూడడం. అనుభవిస్తేనే గాని చెప్పలేని దృశ్యం. కాని లాకప్ రూంలోకి ఎవరైనా ఎందుకు వెళ్ళాలి? ఒక్క క్రూర మృగాన్ని బంధించడానికి మటుకే మనం బోనుల్ని వాడతాం. మనుషుల్ని గదిలో బంధించి తాళం వెయ్యాల్సి రావడం ఎందుకని? నేను ఈ ఇనప వూచల్ని తప్పించుకోగలుగుతానా? తప్పించుకోగలిగేవాళ్ళని ఏవీ ఆపలేవు. తప్పించుకోలేని వాళ్ళు తలుపులు లేకపోయినా తప్పించుకోలేరు. కాని నా మొహం మీద అట్లా ఇనపవూచల తలుపు మూసినప్పుడు నేను చాలా దుర్భరమైన అవమానాన్ని పొందినట్టుగా భావించాను. నా వ్యక్తిత్వంలోని అతి ముఖ్యమైన అంశాన్ని నిరాదరించినట్టుగా అనిపించింది. నేను చెప్పేది వినిపించని, నా విలువని చూడలేని ఒక చెవిటి, గుడ్డి రాక్షస మృగం నన్ను అదుపు చెయ్యబోతున్నట్టుగా అనిపించింది.

సాయంకాలం ఆరు గంటలవేళ టీ వచ్చింది. ముందు ఆ టీ తాగకూడదనుకున్నాను. కానీ, భయం వల్లా, ఆందోళన వల్లా కలిగిన అలసట. నాకు టీని పంపడం ద్వారా నాలో మానవీయంగా నా ఎదుటి శక్తులు ప్రవర్తించబోతున్నట్టుగా అర్థం చేసుకున్నాను. వాళ్ళు మానవీయంగా ప్రవర్తిస్తే నేను జరిగిందంతా మర్చిపోగలను. ఒక్క తప్పు వరకూ, అది ఎంత పెద్దదయినా సరే, మనిషి క్షమించగలడు.

టీ తాగాను.

ఉదయం నుంచీ అనేక అరెస్టులు జరిగాయి. నిర్బంధాల్లో ఎక్కువ భాగం టూ టౌన్, త్రీ టౌన్ పరిధిలోనే జరిగాయట. ఇక్కడ మాత్రం ఉదయం నుంచీ అరెస్టయిన వాళ్ళను కొద్దిసేపు నిర్బంధించి వ్యక్తిగత పూచీకత్తుల మీద విడుదల చేసేశారుట. సాయంకాలానికి ఎవరూ లేరు. నేను వచ్చిన కొంతసేపటిదాకా రెండో లాకప్ రూంలో (అది వుందని నాకు తర్వాత తెలిసింది. బహుశా అది పురుషుల కోసం కావచ్చు) మాటలూ, మధ్య మధ్య దగ్గూ వినిపించాయి. ఆ తర్వాత ఏవీ లేవు.

రాత్రి పోలీస్ స్టేషన్‌లో కొట్టుకుంటూ కొట్టుకుంటూ ఫ్లోరోసెంట్ దీపం వెలిగాక గానీ, నేను ఎలాగైనా విడుదల కావాలని లేకపోతే రాత్రికి ఇంటికి చేరలేనని తట్టలేదు. ఇల్లు! ఈ పాటికి అమ్మా, తమ్ముడూ, చెల్లెలూ ఏం చేస్తూ వుంటారా అని ఊహించడం మొదలుపెట్టాను.

ఏడు గంటలు కావొస్తుండగా రైటర్ వచ్చాడు. అతనిది యాభై అయిదు ఏళ్ళ పైబడ్డ వయసు. సన్నగా, కొద్దిగా ఒంగి వున్నాడు. బట్టతల. వాడిఅయిన చూపు.

'అమ్మాయ్, నువ్వు ఇలా వూరేగింపులో దిగాల్సింది కాదు. పోనీలే, చిన్నపిల్లవి. తెలియక చేసుంటావు. నువ్వు వ్యక్తిగత పూచీకత్తు రాసి ఇవ్వు. ఇంటికి పంపేస్తాం' అన్నాడు.

అతని మాటల్లో ప్రభుత్వం, దాని సర్వపాలనాంగాల తోనూ రూపు కట్టినంత స్పష్టంగా నాకు మరెక్కడా కనిపించలేదు. అతను నన్ను పట్టుకున్న పోలీసులలానే మాట్లాడుతున్నాడు. ఒక ప్రాసిక్యూటర్ లాగా నా మీద నేరారోపణ చేస్తున్నాడు. తనే న్యాయమూర్తిగా జడ్జిమెంట్ వినిపిస్తున్నాడు. తనే ఈ వ్యవస్థ కొమ్ముకాచే ఒక వ్యాపారస్థుడిలాగా పూచీ కత్తు అడుగుతున్నాడు. తన పౌరుల ప్రవర్తనని, తన పిల్లల ప్రవర్తనలాగా శాసించాలని చూసే ఒక పితృ ప్రభువులాగా నన్ను మందలిస్తున్నాడు. అతను పోలీస్ స్టేషన్‌లో రైటరు. అతని చేతిలో కలం వుంది. పీనల్ కోడ్ సెక్షన్లు అతనికి కంఠో పాఠం. అతని మీదనే న్యాయదేవత త్రాసు నిలిచి వుంది.

కానీ నేను ఇవన్నీ ఆలోచించదలుచుకోలేదు. పిల్లల్ని ఎత్తుకుపోయేవాడి చెర నుంచి ఎంత వేగిరం తప్పించుకుందామా అని పిల్లవాడు ఆలోచించినట్టే, ఎలాగైనా ఈ చెర నుంచి బయటపడాలనే అనుకున్నాను. 'అలాగే' అన్నాను రైటర్‌తో. అతను కాగితం తీసుకొస్తానని తన గది వైపు వెళ్ళాడు.

అప్పటి నుంచి నిమిషం నిమిషం ఎదురు చూస్తూ రెండు గంటలు గడిపాను. ఈ పాటికి నాన్న ఇంటికి వచ్చి వుంటాడు. 'సుజాత ఏదీ' అని వెతుక్కుంటాడు నా కోసం. మరి కాసేపట్లో ఇంటికి వెళ్ళి ఈ ఎడ్వెంచర్ గురించి అందరికీ చెప్పి సర్‌ప్రైజ్ చెయ్యాలి.

తొమ్మిదింటికి అన్నం వచ్చింది. కాని ఇప్పుడు నాకు అన్నం తినాలని కాదు వున్నది. ఎంత తొందరగా బయటకి వెళ్ళిపోతానా అనే ఆతృత. మనసులో ఆలోచనలు సన్నగిల్లుతూ టెన్షన్ పెరుగుతూ వుంది.

అప్పుడు వచ్చాడు రైటర్ సబ్ ఇన్‌స్పెక్టర్ వెనగ్గా మరో ఇద్దరు కానిస్టేబుల్స్‌తో. రైటర్ చేతిలో నా హేండ్ బాగ్ వుంది. ఎస్.ఐ. చేతిలో ఏవో కాగితాలు. రైటర్ తలుపు దగ్గరగా వచ్చి అన్నాడు.

'చిన్న ప్రాబ్లమ్ వచ్చిందమ్మాయ్. నిన్ను పంపేద్దాం, కానీ నీ హేండ్‌బాగ్‌లో ఒక ఉత్తరం దొరికింది. అది నువ్వు రాసిందే అనుకుంటాను. ఎస్.ఐ. గారు మరి దాన్ని సోదా చేసి చదివారు. అందులో కొంత ప్రమాదకరమైన భాష వుందిట. మరి నీకూ, కొన్ని ప్రభుత్వ వ్యతిరేక పార్టీలకూ సంబంధం వుందేమోనని ఆయన అనుమానిస్తున్నారు. అలాంటప్పుడు నిన్ను వదిలేస్తే ఏం ప్రమాదమో అంటున్నారు. నేనంటాను ఆ అమ్మాయి అలాంటిది కాదు, అమాయకురాలు అని- మరి నువ్వేమంటావు?'

ఆశ్చర్యపోయాన్నేను. ఆ పైన కుతకుతా వుడికి పోయాను. అది నేను యూనివర్సిటీ నుంచి ఇంటికి రాకముందు డాక్టర్ సుధాకర్‌కి రాసిన ఉత్తరం. ఇంటికి ఎలాగూ వస్తున్నాను కదా, పోస్టు చెయ్యడం దేనికి, స్వయంగా ఇద్దామనుకుని హేండ్‌బాగ్‌లోనే వుంచేసాను. కాని దానికి కవరు గాని, ఎడ్రస్ గాని ఏమీ లేవు. సంబోధన కూడా 'ప్రియమైన స్నేహితుడికి-' అని వుంటుంది. అంతకన్నా ఏమని వుంటుంది కనుక? అందులో ప్రమాదకరమైన భాష ఏమిటో నాకు బోధపడలేదు. ఆ మాటే అడిగాను.

'ఏమంటావ్?' సబ్ ఇన్‌స్పెక్టర్ మొహంలో మళ్ళీ అదే కర్కశత్వం 'ఈ రాసిందేమిటి?'

కూడబలుక్కుంటూ చదివాడతను '...ఈ వ్యవస్థలో ప్రాబల్యంపట్ల, అధికారంపట్ల అందరికీ రుచి. కనుకనే ప్రభుత్వం ఎప్పుడూ తన చేతి నుంచి నాటి పట్టు విడవాలనుకోదు.

పూర్వం మనుషులు శ్రమని తమ మధ్య విభజించుకునే వారు. కాని ఇప్పుడు రాజకీయ శక్తులు శ్రమని విభజించి మనుషులకి నిర్దేశించి తాము శ్రమకి అతీతమైన జీవితాన్ని జీవించాలని కోరుకుంటున్నాయి...

ఇంతకు మించి చదవలేక పోయాడు. కాని ఇందులో ఏముంది? ఒక సోషియాలజీ విద్యార్థి ఒక యువ సోషియాలజిస్టుతో ఇంతకన్నా ఏమని రాసుకుంటుంది?

"ఇక్కడ నువ్వురాసింది ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదా?" అడిగాడు రైటర్ ప్రాసిక్యూటర్ స్వరంతో.

ఆ రాత్రి ఆ ఇనుప వూచల వాసన మధ్య, ఆ పాలిపోయిన వెలుతుర్లో, ఆ ఖాకీ బట్టల నీడలో, కటకటాల బోనులో నేను కోర్టులన్నిటిలోకీ నిర్దాక్షిణ్యమైన కోర్టులో నిల్చున్నాను.

ఇది నా వ్యక్తిత్వానికి, నా వుద్వేగాలకీ, నా అనుభూతికీ, స్నేహానికీ, నమ్మకాలకీ చెందిన విషయం. ఆ మాటలు నేను రాసింది ఒక వ్యక్తికి, ప్రపంచానికి కాదు. వాటి అర్థాల్నీ, అంతరార్థాల్నీ ప్రశ్నించడానికి వీళ్ళెవరు?

"అది నేను ఎవరికీ వ్యతిరేకంగా రాసింది కాదు. అది నిజానికి మనుషులకి వ్యతిరేకంగా రాసింది కాదు. మనుషుల్ని నడిపిస్తున్న కొన్ని 'ఫోర్సెస్'కి వ్యతిరేకంగా రాసింది"

"నేను చెప్పలేదూ, అదే భాష" సకిలించాడు సబ్ ఇన్‌స్పెక్టర్.

రైటర్ నాకేసి అనునయంతో చూశాడు. "నీ వాళ్ళెవరో చెప్పమ్మా, కబురు చేస్తాం. ఈ ఉత్తరం నువ్వు రాయలేదని చెప్పు"

అత్యాచారి తను అత్యాచారం చెయ్యబోతున్న వాళ్ళ నైతిక విలువల మీదుగా ముందుగా దాడి చేస్తాడని నేను ఎక్కడో చదివాను. ఉత్తరం నేను రాసింది కాదనడం నాకు నిజంగా సాధ్యమా?

నా నీతిని కోల్పోలేక పోయాన్నేను.

"అనుభవించు"

జడ్జిమెంట్ ఇచ్చి వెళ్ళిపోయాడు రైటర్.

అతను ఆ రాత్రి తన ఛాంబర్‌లోకి వెళ్ళిపోతూ నాకు విధించిన శిక్ష ఏమిటి?

..............

సాయంకాలపు సందడి పట్టణంలో, దీపాలు వెలిగాయి. సినిమా హాళ్ళ దగ్గర హడావిడి. తొలి వేసవి సాయం సంధ్య మాధుర్యమంతా గాలుల్లో, ముసురుకున్న చీకట్లలో అల్లుకుంది. జన సమ్మర్దంలోంచి మల్లెలు మత్తెక్కించే గాలుల్తో ఆహ్వానిస్తున్నాయి.

'ప్రొగ్రెసివ్ ఫోరం' మీటింగ్‌కి వెళ్ళాలనిపించలేదు. ఎందుకో వాళ్ళలో 'కూల్'గానో 'ఎమోషనల్'గానో ఏదయినా 'డిస్కస్' చెయ్యడమో, 'ఆర్గ్యూ' చెయ్యడమో సాధ్యమనిపించలేదు. వూరికి దూరంగా నడవడం మొదలు పెట్టాను.

ప్రొగ్రెసివ్ ఫోరం వాళ్ళు ఆరంటే ఖచ్చితంగా ఆరింటికే మీటింగ్ మొదలు పెట్టేస్తారు. వాళ్ళు మీటింగ్ విషయంలో పాత అలవాట్లని చాలా కావాలని ఒదిలేశారు. కాని కొత్త అలవాట్లని కావాలని ప్రవేశ పెట్టుకున్నారు. ఇవాళ 'ఇష్టాగోష్ఠి' సంఘానికి బహుశా ఇద్దరు ముగ్గురు కొత్త సభ్యులు చేరి వుంటారు. వాళ్ళు అప్పటికే నా వంక క్యూరియస్‌గా చూస్తుంటారు. కార్యదర్శి వాళ్ళకు పరిచయం చేస్తాడు. "ఈమె......" వాళ్ళు తలాడిస్తారు. 'అవునవును, అప్పుడు పేపర్లో చదివాం' 'అవునూ, ఇప్పుడు ఇంతకీ ఏం చేస్తున్నారూ?' కార్యదర్శి దగ్గర ఇంక ఏమీ సమాధానం వుండదు. అతను ఏమని చెప్పగలడు? 'ఆ తరువాత ఈమె చదువు మానేసి ఇంట్లో వుండిపోయింది అనగలడా? కాని వాస్తవానికి జరిగింది అదేనే. లేక 'మా అందరి మధ్యా మసలుతూ మాకు ఇన్‌స్పైరింగ్‌గా వుందని (కొందరు అలా అంటుంటారు) అనగలడా? నాలో ఇన్‌స్పైర్ చేసేది ఏముంది? నాకు కలిగిన గాయమా? జరిగిన అవమానమా?

నా చుట్టూ వున్న ప్రపంచంలో మనుషులంతా కుల, మత, వర్గ రహితంగా సుఖ జీవితం కోసం, ఆరోగ్యవంతమైన, పుష్టికరమైన, సౌఖ్యదాయమయిన జీవితం కోసం, సౌకర్యాల కోసం అహర్నిశలూ తపిస్తూ, ప్రయత్నపడుతూ వున్నారు. గాయపడ్డవాళ్ళ నుంచి, అవమానితుల నుంచీ, రోగగ్రస్తుల నుంచీ వాళ్ళు ఏదన్నా నిజంగా ఉత్తేజం పొందగలరా? కాని ఆరోగ్యవంతమైన జీవితం పట్ల వాళ్ళకున్న ఆరాటాన్ని, అది ఎంత పోటీతో, కుళ్ళుతో, యుద్ధంతో కూడుకున్నదైనా సరే, ఎలా నిరసించను? పోనీ 'ఈమె జీవితంలో ఎంత కష్టం అనుభవించి కూడా నిశ్చలంగా వున్నది' అంటే - వినడానికి ఎంత బాగున్నా నిజంగా అది నిజమా? నేను చలించకుండా వున్నానా?

ఆ రాత్రి పది గంటలు దాటిన తరువాత స్టేషన్‌లో దీపాలు ఒక్కొక్కటే ఆరిపోయాయి. మగతగా, అలసటగా ఆ గచ్చుమీద అలాగే కళ్ళు మూసుకుని వున్నాను నేను. ఇంతలో ఇనుప గొళ్ళేలు ఒదులయిన చప్పుడు, చప్పుడు చేస్తున్న బూట్లతో ఆ చీకట్లో ఒక ఆకారం నా మీదకి వచ్చి పడింది. కంపించి పోయాన్నేను. అరవనీకుండా నా నోటికి అడ్డుగా ఉన్న అరచేతులు.

'చచ్చిపోతావే, నీకు బతకాలని లేదే'

గుప్పున సారా కంపు, నిప్పు సెగలాగా,

ఆ చేతులు ముందు నా జుట్టుని పట్టుకున్నాయి. జడ వూడిపోయి నా జుట్టు ముఖమంతా కప్పి మరీ చీకటయింది. ఆపైన ఆ చేతులు నా ఒంటి మీద తడుములాడాయి. నెమ్మదిగా నా ఒంటి మీద బట్టల్ని వూడ్చి వెయ్యడం మొదలుపెట్టాయి.

ఒక మనిషి మీద విధించబడ్డ ఏ నిర్బంధమయినా వాస్తవ రూపంలో అతని శరీరం మీద నిర్బంధమే. ఒక మనిషి పట్ల వున్న ఏ అసంతృప్తి అయినా, కసి అయినా, జాలి అయినా, అన్నీ వాస్తవ రూపంలో అతని శరీరం పట్ల సంవేదనలే నన్ను నిర్బంధించినప్పుడు ఎందుకు గ్రహించలేక పోయాను?

ఆ రాత్రి నా శరీరం మీద జరిగింది నిజంగా ఘాతుకం. ఒకటి వెనుక ఒకటి ఆ పోలీసు మృగాలు నా శరీరాన్ని ధ్వంసం చేసేశాయి. నాకు ఉచ్చ పోసుకోనదానికి కూడా వీలు చిక్కనివ్వలేదు వాళ్ళు. నెమ్మదిగా తేరుకునేటప్పటికి నాకు తెలీకుండానే అక్కడ రక్తం స్రవిస్తోంది.

అనేక దినాలపాటు, రాత్రులపాటు, ఆ తరువాత, ఆ సంఘటన గురించి ఆలోచించాను. వాళ్ళు నా పట్ల జరిపిన ఆ అత్యాచారంలో వున్న అసలు కారణం ఏది?

ఎంత పైశాచికమయినా ఒట్టి గుడ్డి పాశవిక కాంక్ష ఒక్కటే కారణం కాదనిపించింది. ఒక మగవాడి మీద నిర్బంధం బహుశా శారీరక చిత్రహింస దాకా పర్యవసిస్తుంది. అదే ఒక స్త్రీ అయితే అది అత్యాచారం దాకా కొనసాగుతుంది. ఆ అత్యాచారాన్ని నేను కాముకులైన ఘాతుకంగా మటుకే చూడలేక పోతున్నాను. అది తీవ్రాతి తీవ్రమయిన నిర్బంధం. దారుణమైన శారీరక చిత్రహింసామా. నా మీద అత్యాచారం చేసింది మనుషులే. వాళ్ళు పోలీసులే కనుక వాళ్ళకా వీలు చిక్కడం అన్నది తరువాత సంగతి.

ఎంత జంతువునయినా రెండు తప్పుల వరకు క్షమించగలం. నన్ను నిర్బంధించినందుకు, నా మీద అత్యాచారం జరిపినందుకూ కూడా నేను పూర్తిగా నశించలేదు. కాని రెండవరోజు మధ్యాహ్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నన్ను చూడడానికి వచ్చాడు. 'ఎవరో నీ గురించి 'హెబియస్ కార్పస్' ఫైల్ చేశారని తెలిసింది. నీకు చాలా అండదండలున్నాయన్నమాట' అన్నాడు. అప్పుడే నా గురించి బయట ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుసుకున్నాను. వాళ్ళు నన్ను స్టేషన్‌నుంచి స్టేషన్‌కు మార్చారు. చివరికి బయట ఒత్తిడికి తట్టుకోలేక సెక్షన్ 120 కింద నేరారోపణ చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చారు. వాళ్ళకున్న ఏకైక ఆధారం నేను రాసిన పోస్టు చెయ్యని ఉత్తరం. మేజిస్ట్రేట్ నాకు రెండు వారాల రిమాండ్ విధించాడు. నన్ను సెంట్రల్ జైలుకు పంపారు.

అరెస్టు చేసినది మునిసిపల్ ఇంజనీర్‌గారి అమ్మాయి? అని తెలిశాక మునిసిపల్ ఛైర్మన్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నాడు. ఆయన పెద్ద ఎత్తున జిల్లా రాజకీయ వర్గాలతో కలిసి హోం మినిస్టర్ మీద ఒత్తిడి తీసుకొచ్చాడు. బయట 'ప్రోగ్రెసివ్ ఫోరం' వాళ్ళ కృషి వల్ల ప్రజలు, పత్రికలు, పౌర హక్కుల సంఘాలు పెద్ద ఉద్యమం చేపట్టాయి. ఈ సంఘటనకు కారకులయిన పోలీసుల్ని సస్పెండ్ చేశారు. పది రోజుల తరువాత నాన్న నన్ను బెయిల్ మీద విడిపించడానికి జైలుకు వచ్చాడు. ఆరోజు ఆయన్ని చూడడం నిజంగా ఒక అనుభవం. ఆయన నన్ను అసహ్యించుకుంటాడనుకున్నాను. ఆయన నా పట్ల ఎలాంటి భావాన్ని వ్యక్తం చెయ్యలేదు.

బహుశా, ఏక్సిడెంట్ జరిగింది. చెయ్యి పోయింది. చాలా ముఖ్యమైన భాగం. కాని ఏం చెయ్యగలం? ప్రాణాల్తో బతికేం కదా. చాలు.

నేను ఇంటికి వచ్చాక నన్ను చూడడానికి హోం మినిస్టరు మునిసిపల్ ఛైర్మన్‌తోపాటు వచ్చాడు. ఆయన కళ్ళల్లో అపరాధ భావం. ఎంతో ప్రేమగా పలకరించాడు ఆయన. ఇంతింత దారుణాలు నిజంగా జరుగుతాయా అన్నట్టుగా వున్నాయి ఆయన మాటలు. అప్పుడు అర్థమయింది నిజగా నాపైన అత్యాచారం జరిపించిన శక్తి ఏదో! ముందు నాకు ఆత్మహత్య చేసుకోవాలన్న కోరిక సహజంగానే కలిగింది.

తర్వాత నేను ఎప్పటిలా యూనివర్సిటీలో చదువుకోవాలని ప్రయత్నించాను. సాధ్యం కాలేదు. ఎవరో నన్ను హేళనగా చూస్తున్నారనీ, సానుభూతి కురిపిస్తున్నారనీ కాదు. ఒకరి సానుభూతి కానీ, ఒకరి ద్వేషం కానీ నిజంగా నన్ను కదిలించలేవు ఇప్పుడు. "ఇంతకీ ఆ ఉత్తరం ఎవరికి రాశావు?" అని అతిగాడు డాక్టర్ సుధాకర్ నన్ను చూడడానికి వచ్చినప్పుడు.

...బాగా చీకటి పడింది. ఎక్కడయినా పార్కులో కూచుంటే బాగున్ను అనిపించింది. 'ప్రోగ్రెసివ్ ఫోరం' మీటింగ్ ఈపాటికి ముగింపుకి వచ్చి వుంటుంది. వాళ్ళలో కొంతమంది 'టి.ని. రామాయణ్' మిస్సయితే భరించలేరు.

నా అనంతర జీవితం ఎలా వుండాలి? — ఈ ప్రశ్న అందర్నీ ఏదో ఒక మూల బాధ పెడుతూనే వుంది. యూనివర్సిటీలో చదువుకుంటున్నప్పుడు 'నా అనంతర జీవితం ఎలా వుండాలి?' అని ఎవరూ భావించలేదు— బహుశా అమ్మా, నాన్నా, ఒకరిద్దరూ తప్ప. కాని అప్పుడేనా వారు బహుశా నా పెళ్ళివరకూ ఆలోచించి వుంటారు. ఆ తర్వాతేనా 'నా అనంతర జీవితం ఎలా వుండాలి?' అని ఎవరు ఆలోచిస్తారు? నా భర్తకూడా ఆలోచించడు. ఆ ప్రశ్న అతనికి అనవసరమైనదిగా వుంటుంది.

'ప్రోగ్రెసివ్ ఫోరం' వాళ్ళు కూడా ఈ విషయాన్నే ఇవాళ అనేక విధాలుగా చర్చించి వుందురు. బహుశా నా పరోక్షంలో చర్చించే వుంటారు. నేను ఇప్పుడు అందరిలాగా మామూలు జీవితానికి అర్హురాల్ని కాదనే చాలామంది నమ్మకం. అలాగని 'మామూలు జీవితానికి నేను మటుకు ఎందుకు అర్హురాలిని కాకూడదు?" అని వాదిస్తారు. అయినప్పటికీ నేను ఎలాగయినా ఇకనుంచీ నా అనుభవాల ఆధారంగా 'వేరే జీవితం' కోసం 'కృషి'చేస్తే బాగుంటుందని సూచిస్తారు.

'ప్రోగ్రెసివ్ ఫోరం' వాళ్ళని నేను ఇష్టపడతాను. ఈ సమాజంలో నాకున్న ఆత్మీయులు వాళ్ళే. నా అనుభవాన్ని సీరియస్‌గా తీసుకునేది వాళ్ళే. మంచి జీవితం కోసం వాళ్ళ ప్రయత్నం నన్నెప్పుడూ ముగ్ధురాల్ని చేస్తుంది. కాని నాపైన జరిగిన అత్యాచారం 'నాపైన' మటుకే జరిగిన అత్యాచారంగా వాళ్ళు భావిస్తారు. అది నా ఒక్కర్తిపైనే జరిగిందా? కాదు. అది నీమీదా, నామీదా, ప్రతిఒక్కరి ఆశల మీదా, ఆకాంక్షమీదా, స్వేచ్ఛ మీదా, ఆనందం మీదా, స్వప్నాల మీదా జరిగింది. అది పోలీసుల వల్లనే జరిగిందా? ఎదుటి మనిషి జీవితాన్ని శాసించాలని చూసే ప్రతి ఒకళ్ళవల్లా జరిగింది.

అలాగని వాళ్ళు తమ జీవితానందాల్నీ, వ్యక్తిగత సౌకర్యాల్నీ ఒదులుకోవాలని కోరుకుంటున్నానా? లేక నేనేదో అట్లాంటి జీవితాన్ని కోల్పోయానని చింతిస్తున్నానా? మనుషులు కోరుకునే సుఖమయమైన జీవితం ఎలాటిదో నేను రోజూ మా తమ్ముడి మరదలి విషయంలో చూస్తూనే వున్నాను...

ఇంటికి చేరేసరికి బాగా చీకటి పడింది. పెళ్ళివారు వెళ్ళిపోయినట్టున్నారు. ఎవరినీ పలకరించకుండా మేడ మీదకు వెళ్ళిపోయాను. చెల్లెలిని చదువు మాన్పించనయినా సరే, పెళ్ళి చేసెయ్యాలని నాన్న పట్టుదల. ఇందుకోసం అతను ఎంత ఖర్చుకైనా వెనుదీసేట్టు లేదు.

అమ్మ ఏమనుకుందోగాని రాత్రి భోజనం మేడ మీదకే తీసుకువచ్చింది. ప్రాపంచిక విలువల్లో పీకల దాకా కూరుకుని వున్న మనిషి ఆమె. కాని తన పెద్ద కూతురిని చూసేటప్పటికి విలువలకి అతీతమైన ప్రేమ పొంగుతుంది ఆమెలో.

నేను ఉదయం నుంచీ అణచుకున్న టెన్షన్‌ని భరించలేకపోయాను. సుభద్ర జీవితం భద్రంగా వుండడంకన్నా నాకు కావలసిందేముంది?

'పెళ్ళివారు నా గురించి ఏమన్నా అడిగారా అమ్మా"

అమ్మ నాకేసి కళ్ళెత్తి ఆశ్చర్యంగా చూసింది. ఆపైన బాధని అణచుకోలేకపోయింది. కొంతసేపు ఏడ్చింది. ఆపైన నెమ్మదిగా అంది — "ముందు ఏమీ ప్రస్తావించలేదు. చివరలో పెళ్ళికొడుకు తండ్రి అన్నాడు మీ నాన్నగారితోటి — 'పెద్దమ్మాయి గురించి మేం విన్నాం. జరిగిందానికి మనం ఏం చేయగలం? మీరు విచారపడకండి. అది మన దురదృష్టం — అంతే. ఇంతకీ అమ్మాయి కనిపించదేం' అని అడిగాడు."

"మీకు కన్పించలేక సాయంకాలం బయటకి ఎక్కడకో వెళ్ళింది. అన్నారు మీ నాన్నగారు. 'అయ్యో అదేమిటి! లేచిపోయిన మనిషి ఏమిటే, తప్పించుకు తిరగడానికి' అన్నాడు అతగాడి తండ్రి."

"లేచిపోయిన మనిషి" — విలువల స్వరూపం నాకు బాగా బోధపడ్డట్టు అయింది. అమ్మ వెళ్ళిపోతూండగా అడిగాను — "కట్నం ఏమాత్రం అడిగారు?"

"ఇదివరకటి మాటలే అనుకో. అయితే, బహుశా మరో పది వేలు ఎక్కువడుగుతారేమో" అంటున్నారు ఆయన."

రాత్రి పడుకోబోయే ముందు చాలా కాలం క్రితం, నేను చూసిన దృశ్యం ఒకటి గుర్తొచ్చింది. ఒక రోజు నేను రిక్షాలో కాలేజి నుంచి వస్తున్నాను. రైలు గేటు పడింది. అటూ ఇటూ చాలా వాహనాలు ఆగిపోయి వున్నాయి. గేటు చాలాసేపటి నుంచీ వేసి వుంది. మేం ఆగిన ఎంతో సేపటికిగానీ రైలు రాలేదు. విసుగుతో, అసహనంతో వున్న నాకు రైలు గేటు ఇవతల కమ్మీల మీద కొంతమంది చిన్న పిల్లలు కూచుని కనబడ్డారు. అప్పుడు నేను వాళ్ళనంత పట్టించు కోలేదు. ఇంతలో ఇనుప నాగరికతా మహాయుగాల ప్రతినిధిగా చప్పుడు చేసుకుంటూ విపరీతమైన వేగంతో గూడ్సు రైలు నా కళ్ళముందు పట్టాల మీద సాగిపోయింది. దాని అదురుకి భూమి దద్దరిల్లుతూనే వుంది. అప్పుడు చూశాను. పిల్లలు ఆ రైలుకి చేతులెత్తి వీడ్కోలు చెప్తున్నారు. రైలు వెళ్ళి పోగానే, వాళ్ళు అందుకోసమే అప్పటిదాకా ఆగినట్టుగా లేచి వెళ్ళిపోయారు. అటూ ఇటూ వాహనాలు ముందుకు కదిలాయి.

ఆ దృశ్యంలో నన్ను ఏది ఆకర్షించిందో నాకు తెలియదు. కాని, కనీసం ఈ క్షణాన 'నా అనంతర జీవితం ఎలా?' అన్న నా ప్రశ్న హాస్యాస్పదంగా అనిపించింది.

సంతాపం:

ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసురాలు శ్రీమతి ఎం.ఎల్. వసంతకుమారి అక్టోబరు నెలలో మరణించినదని తెలుపుటకు చింతిస్తున్నాము. 9 సంవత్సరముల వయస్సునుండి గాత్ర కచ్చేరీలనిస్తూ, తనదైన ఒక బాణీని సృష్టించి, సంగీతజ్ఞులను ఉర్రూతలూగించినది. ఈనాటి నర్తకి, నటి శ్రీవిద్య ఆవిడ కుమార్తె. తెలుగు కళాసమితి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నది.

— కె. ర. —

# When you need to make the right move.






## Triveni Gurikar

Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118

**DEGNAN & BOYLE**
REALTORS
THE SIGN OF EXPERIENCE

---

ITS

## Independent Travel Services

We Handle:

**Itinerary Planning**

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports

**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

**Phone (215) 670-2668**

**1111 Independence Ct.**
**West Lawn, PA 19609**
**Prabha V. Maruvada**
Travel Consultant

---

# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles
Chains
Rings
Coins
Bars
Kadas
Necklaces

We specialize in

**MAIL ORDER AND EXHIBITION SALES**

*Call for details on venue and time for*

EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT**
**DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**

**Krishna Rao & Jayabharathi**
**Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

From Route 80 E and NJ Turnpike N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; From Route 4: Take exit for Queen Anne Road. From NY City (Washington Bridge): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

Youth forum

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. The most important and significant characterstic of higher primates, is the ability to sit, stand and walk on two legs (upright). Amongst the mammals, bear can walk upright for a short distance, while kangaro hops
2. In reality, gorillas are not ferocious nor they had ever attacked man. When bothered by man, it can take any 'defensive step'. When agitated, gorillas are known to produce a chilling threat ritual, which many scientists consider as "release of tension that has built up". We do too Baboons are notorious for throwing stones and rolling boulders.
3. Yes ! The only albino gorilla ever known to science, called "Little Snow flake", now in Barcelona zoo, is a genetic mutation, but he reproduced normal black sires, unlike the white tigers of India.
4. Gorillas' gestation period is 8½ months; they are 'infants' until they are 3 yrs, From 3 to 6 years, they are 'juvinile' adults, requiring an occasional hug and pat from their mother; and then they are on their own. They live usually 50-70 years in nature, weighing 600-700 lbs max.
5. Very rarely leopards attack single young gorillas straying away from the group, but if leopard is 'caught', it has no chance to survive from the group. Monkeys, baboons etc are attacked by all big cats.
6. The chimpanzee is man's closest relative. The chimpanzee's black coat has roughly the same number ofhairs as a man's body, its torso is very much similar to that of man; like this there are many similarities.
7. No; chimpanzees belong to the 'free love' society. In fact in all primate living together in small groups is common; each one has its leader.
8. Yes ! Always there is a leader for the group, and leader is a male.
9. Most primates like privacy - pick up the food and then get on to some tree branch and eat privately. Gorillas and chimps do not care about privacy, because they live amidst plenty of what they eat and not much competition is there for that. Though monkeys and apes feed mainly on fruits, nuts, leaves and other plant materials, many also eat insects, eggs, and small lizards. Chimps eat baby antelopes, colobus monkeys and bushpigs. Cooperative hunting by male chimps is well known in Africa.
10. Yes, they do! In spite of 'survival of the fittest', the primates call in their own language other members of different groups to share food, when an abundant source is found. It is not uncommon to see meat pieces being given to other members of the group by the leader.
11. The orangtang's thumb is literally a vestigeal structure; it is small and its manipulation is very difficult. This is not so with other apes.
12. Gibbons are the most skilled brachiators among the apes. They can walk on slender vines with both hands free and using as balancing organ. They can swing at times with ease 30 feet, from one tree to another.
13. They belong to Macaques group of monkeys; again most of them are Rhesus monkeys which have been used in scientific experiments and for the discovery of Rhesus factor in the human blood groups. Hanuman langurs with their long tails are also plenty in India.
14. When babies are 3-4 months old, langurs make baby-sitting arranements whereby 2 or 3 mothers go for feeding, while an 'aunt' looks after them
15. Gibbons and siamangs are the most noise-making ones, while proboscis monkeys of Borneo are no way inferior to them in making noises.
16. Yes! Guenons, about 20 or so species, (Africa) are the most beautiful monkeys with beautiful colors. Some have blue facies, some red etc.
17. The patas monkey, a type of guenon monkey, is the fastest of the lot. It is built like a greyhound and has tremondrous looping stride.
18. Monkeys are poor swimmers. Wherever possible they will avoid going thro water. Only one type of monkey, nicknenamed owl monkey, (bushy tailed douroucouli) is a night hunter for fruits, and insects.
19. No monkeys live on Himalayas, but the snow monkeys of Japan live at very cold temparatures on Japaneese Alps in northern Japan.
20. Marmosets of central and southern American rain forests are hardly bigger than squirrels. Do you know, they have 32 teeth and 46 chromosome as well as an excellent family group like humans ?




"బాగున్నావా బావా?'' చిరునవ్వుతో దగ్గర కొస్తున్న అరవిందను చూడగానే పెరట్లో మల్లెతీగపై మాయమయిన మల్లెపూవు ఆకాశంలో మెరుపులా కనిపించినట్లయింది.

పెళ్ళి కాగానే అమ్మాయిల్లో ఇంతటి కళ ఎక్కడ్నుంచి వస్తుందో? అనకూడదు కాని, పెళ్ళయిన తర్వాత సంవత్సరం వరకు అమ్మాయిలందరూ బంగినపల్లి మామిడిపళ్ళలా మిసమిసలాడ్తుంటారు. ఓ రకమైన నిండుతనం, సంపూర్ణ స్త్రీత్వం వచ్చినట్లు కనిపిస్తారు. ఇదివరకటి నెమ్మదితనంపోయి గలగలా మాట్లాడుతూ తనకో ప్రత్యేక వ్యక్తిత్వం వచ్చినట్లు కనిపిస్తూ, ఆనంద శిఖరాలెక్కి విశ్వరహస్యాలన్నీ చూసి తెలుసుకున్నట్లు, అనుభవిస్తున్నట్లు కంటి చూపుల్తోటే చెప్తుంటారు.

"ఏమిటి? నీలో నువ్వే నవ్వుకుంటున్నావు. కళ్ళు తెరుచుకుని కలగంటున్నావా?'' అడిగింది అరవింద.

"ఏంలేదులే. ఎప్పుడొచ్చావు నువ్వు?''

"నువ్వు ఏమిటి? మీరూ అనలేవూ!'' నిష్ఠూరం వేస్తున్నట్లుగా అంది.

"పెళ్ళయిపోయిందని గౌరవించాలా అమ్మాయి గార్ని'' నవ్వుతూ అడిగాను.

"అవును మరి. నువ్వు గౌరవించకపోతే నాకవమానం కాదూ!'' అని తనుకూడా నవ్వేస్తూ "ఇద్దరం వచ్చాం, పండగకదా! అత్తయ్య కనిపించనే లేదు. ఇంట్లో లేదా?'' అంటూ పెరట్లోకి వెళ్ళింది. గుడికి వెళ్ళిందని చెప్పాను.

పెరట్లోని మల్లెపూలు- తన మనోరూపాలు- తెచ్చి మాలకడుతూ కూర్చుంది నా ముందు.

కొంచెంసేపయిం తర్వాత "రాకరాక వచ్చిన వాళ్ళనిలాగేనా మర్యాద చేయడం, ఏం మాట్లాడకుండా'' లేని కోపం తెచ్చుకోడానికి ప్రయత్నిస్తూ అంది.

ఎందుకో ఈ అమ్మాయి ముందు కూర్చుంటే ఒక్కోసారి ఎన్ని విషయాలు మాట్లాడినా తరిగేవి కావు మాటలు. ఒక్కోసారి మాత్రం ఒక్క విషయం కూడా మాట్లాడ్డానికి దొరకదు. మనసు, మెదడు ఆకాశంలా శూన్యంగా కనిపిస్తుంది. సప్తవర్ణ శోభితమైన ఓ పెద్ద గోళం వేగంగా తిరిగేప్పుడు కనిపించే తెల్లదనం- శూన్యం. అల్పసంతోషం, తీరని దాహం రెండూ కనిపించేవి. ఎందుకిలా అవుతున్నదని అడిగితే "నా గురించి నీకు, నీ గురించి నాకు పూర్తిగా తెలుసు. ఇక నువ్వు, నేను మాట్లాడుకోడానికేమి మిగిలుంటుంది? మనిద్దరి అభిప్రాయాలు ఒక్కటే అవడంతో పోట్లాడుకోడానికి కూడా అవకాశం లేదు'' అని నవ్వేసేది. అందుకనే చదువులో, వయసులో నాకంటె చిన్నదయినా ఆమె నాకంటే తెలివికల వ్యక్తిలా కనిపిస్తుంది. "అంటే పెళ్ళయిన కొంతకాలానికి భార్యాభర్తల మధ్య మాట్లాడుకోడానికేమీ మిగలదన్నమాట'' అని నేనన్నప్పుడు తానేమీ సమాధానం చెప్పలేదప్పుడు. అదే గుర్తుచేశాను.

"నువ్వూ పెళ్ళి చేసుకో. అర్థమౌతుంది'' అని తల ప్రక్కకి తిప్పి ముసిముసిగా నవ్వుకుంటోంది.

అంతలో అమ్మ గుడినుండి రావడంతో అత్తా కోడళ్ళిద్దరూ మాటల్లో పడ్డారు. నేనలా బజారు కెళ్ళొస్తానని చెప్పి బయటికొచ్చాను.

మర్నాడు వాళ్ళిద్దరినీ భోజనానికి పిలిచింది అమ్మ. అతను అందగాడే. నాలాగే ఎక్కువ మాట్లాడ్డనుకుంటాను. పేరేమిటబ్బా?! డబ్బు, అందం వున్న తర్వాత పేరుతో పనేమిటిలే.

అమ్మ, నాన్న భోంచేసిం తర్వాత డాబాపైన వెన్నెల్లో కూర్చున్నాం అందరం. కొంచెంసేపు మాట్లాడుకున్న తర్వాత వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. అమ్మ, నాన్న క్రిందికెళ్ళారు.

సెలవలకింటికొచ్చి అరవిందతో మాట్లాడుతూ గడిపిన వెన్నెల రాత్రులు గుర్తొస్తున్నాయి. కనులు మూసుకుని ముద్దు పెట్టుకోడానికి ముందుకు వంగితే కనుల ముందు కనిపించే అపురూప సౌందర్యం అరక్షణమైనా కనిపించకపోవడాన్ని భరించలేక దీక్షగా, తదేకంగా చూసిన నా నయనాలు- సిగ్గుతో తల వంచుకున్న గులాబీపై పసితనపు వెన్నెల్లో కురిసిన ముగ్ధత్వపు తుషార బిందువులు బాలభానుని లేలేత కిరణాల నులివెచ్చని స్పర్శకు కరిగి కనుమరుగవుతాయేమోనని భయం- నక్షత్రాల కళ్ళల్లో మిణుకు మిణుకుమన్న కోర్కె రూపం పొందని యవ్వనం సౌందర్య చంద్రోదయంతో వెన్నెల తెరల సిగ్గుదొంతరల మాటున తలదాచుకున్న మానసికోద్వేగం నిశాంతంలో నీలాకాశం నిద్రలేమి ఎరుపుజీరల్ని తుడుస్తూ సంధ్యాదేవి అడిగింది, జీవితానికింతకంటే కావల్సింది ఏముందని.

మామయ్య మా పెళ్ళికొప్పుకుంటే ఈ అనుభూతులకవకాశం వుండేది కాదేమో. "కట్నం తీసుకోనని పట్టుబట్టినవాడు నీతి, నియమాలంటూ వాటినే పట్టుక్కునివేళ్ళాడుతాడు. అటువంటివాడీ సమాజంలో ఏం బ్రతుకుతాడు? నా కూతుర్నెలా బ్రతికిస్తాడు?'' అని రెండు లక్షల రూపాయిల కట్నంతో ఈ పెళ్ళిచేశాడు మామయ్య. అవినీతి పనులతోనైనా సుఖంగా బ్రతకడమే లక్ష్యంగా పెట్టుకున్న వాళ్ళని బ్రతకనేర్చినవాళ్ళు, లౌక్యం తెలిసిన వాళ్ళు అని అంటుందీ లోకం. అటువంటి ఆశలు లేనివాడ్ని, ఆత్మసాక్షిగా బ్రతకాలనుకున్నవాడ్ని బ్రతకడం చేతకానివాడు అని అంటున్నాడు మామయ్య. ఏది ఏమైనా ఆయన నిర్ణయమే మంచిదిగా తోస్తున్నది. మల్లెపూల తివాచీపైన నడిపించాల్సిన ఈ గులాబీ కన్నియను నా పర్ణకుటీరంలోకి ఎలా ఆహ్వానించగలను? సిరిసంపదలు లేనిచోట సౌఖ్యాలకు తావుండదని తానొప్పుకోలేకపోవచ్చునిప్పుడు. అందుకనే నన్ను రమ్మని అరవింద ఓ ఉత్తరం వ్రాసినా వెళ్ళలేదు.

వారం రోజుల తర్వాత వాళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. ఐదేళ్ళవరకూ వాళ్ళ వివరాలేమీ తెలియలేదు. తెలుసుకోవాలన్న ఆసక్తి వుండేది కాదు. సంవత్సరంపాటు ఉద్యోగ ప్రయత్నం తీవ్రంగా చేసిం తర్వాత బాంక్‌లో ప్రొబేషనరీ ఆఫీసర్‌గా చేరాను. ఇంతకాలం మా ఊరికి రావాలన్న కోర్కె ఏమయ్యిందో! అమ్మా, నాన్న నా దగ్గరకొచ్చేశారు. ఐదేళ్ళ తర్వాత ఇప్పుడున్న పొలం, ఇల్లు విషయాలు సెటిల్ చేసుకుందామని వచ్చాము.

వచ్చిన రోజు సాయంత్రం అమ్మ చెప్పింది, అరవింద ఇక్కడే వున్నట్లు. తను చాలా కష్టాల్లో వుందట. అతను ఆఫీసులో అమ్మాయితో తిరుగుతున్నాడట. మాటిమాటికీ అదికావాలి ఇదితేవాలి అని పుట్టింటికి పంపిస్తున్నాడట.

ఇంటిముందు రెండేళ్ళ బాబొకడు ఆడుకుంటున్నాడు ఒంటరిగా.

మంచంమీద అటుతిరిగి పడుకుని వుంది. నే వచ్చిన అలికిడికి లేచి కూర్చుంది. కళ్ళు లోపలికిపోయి, చాలా చిక్కిపోయి వుంది. అయినా నా కళ్ళకు కనిపించే కళ ఎక్కడికిపోతుంది? ఇంతటి విషాద వేళలో కూడా ఆమెని చూసి ద్రవించిన నా హృదయాంతరంగంలో ఉత్తుంగతరంగమైన ఉద్విగ్నతకు ఏ పేరు పెట్టుకోను?

మామయ్య అత్తయ్యను హాస్పిటల్‌లో చూపించడానికి ప్రక్క ఊరు తీసికెళ్ళాడట. పది నిమిషాల వరకూ నోరువిప్పే సాహసం ఇద్దరం చేయలేకపోయాం. ఇక ఆపుకోలేనట్లు ఒక్కసారే ఏడవటం మొదలుపెట్టింది. ఏంచేయాలో తోచక దగ్గరకు తీసుకున్నాను. అతనిమీద వున్న కోపంతో ఆమె చుట్టూ వున్న నా చేయి బిగుసుకుంది. నా ఆశల నిలయాలు-

ఆమె నయనాలు- సజలమై నా మొదటి ముద్దును అద్దుకున్నాయి. నరాల మారుమూలల్లో నిదురించిన కోరిక పులకితమై, నా శరీరం, ఆత్మ ఆమె శరీరాన్ని, ఆత్మను ఓదార్చింది. పావుగంట గడిచింది. గులాబీ రేకుల మధ్య పరిమళాన్ని ఆవాహన చేసుకునే గాలి మా మధ్య అనురాగమై నాట్యం చేస్తోంది.

అంతలో ఎవరో వచ్చిన అలికిడయింది. మామయ్య కోసం ఎవరో వచ్చారు.

* * *

అస్పష్ట రాగాలతో నడిచిన ఆ రోజు- రాత్రి ఎవరో వ్యక్తి నిద్రలోనున్న నా గుండెపై ఓ ఉత్తరం విసిరేసి వెళ్ళిపోయాడు. ఉత్తరం తెరిచి చదువుతుంటే ఆమె నాతో మాట్లాడుతున్నట్లే వుంది.

"బావా..."

"నా తెలివితేటల్ని పొగిడి నా జీవితాన్ని చక్కగా తీర్చిదిద్దుకుంటానని పొగిడేవాడవు గుర్తుందా? కానీ.. బావా! నేను పూర్తిగా ఓడిపోయాను.. జీవితంలో ఘోరంగా ఓడిపోయాను. నీ ఓటమికి కూడా నేనే కారణం అయ్యాను.

నీ బ్రహ్మచర్యానికి, నీ నిగ్రహం బద్దలుకాన దానికి కారణమయిన ఈ పాపాత్మురాలిని ఈ చివరి క్షణాల్లోనయినా క్షమిస్తావా?

బావా!

నాలాంటివారికి కావల్సింది, నువ్వనుకున్నట్లు మల్లెపూల తివాచీలు కాదు. మల్లెపూవులాటి మనసు.

మరో జన్మలోనయినా నీ నీడలో ధైర్యంగా బతికే అవకాశం ఇస్తావా?

'కొంటె చూపుల గీతాలాలపించే నా కంటి రెప్పల తీవెలు' దుఃఖాశ్రువులతో తడిపి విషాద గీతాల నాలపిస్తున్నాయి. వినిపిస్తున్నాయా?

నేను చేస్తున్నపని చూసి నన్ను క్షమించనని తెలుసు. దానిని అసహ్యంగా మార్చుకో. అలాగైనా నీలో వున్న నిర్లిప్తత దూరమౌతుందేమో.

వచ్చే జన్మలోనైనా నీ అర్ధాంగిగా నా జీవితానికర్థం చేకూరుతుందన్న నమ్మకంతో.

నీ

అరవింద.

ఉత్తరం చదవటం ముగించేలోగానే ఊళ్ళో జనం మామయ్యవాళ్ళ ఇంటివైపు పరుగిడుతున్న అలజడి వినిపిస్తూ వుంది. ఏడ్చే అమ్మను ఓదార్చే ప్రయత్నమేమీ చేయకుండానే నాన్నగారు మామయ్యగారి ఇంటివైపు వెళ్తున్నారు. ఇక ఇంట్లో... నేనొక్కడినే.. ఈ ప్రపంచంలోనే.. ఒంటరిగా.. మిగిలిపోయాను. ప్రభూ! నాలోని జీవం ఏది? ఎవరి ఆలోచన, ఎవరి భావన నాలోని అణువణువునా జీవశక్తిగా మార్చి నన్ను అనుక్షణం నడిపించిందో ఆ దేవతామూర్తి ఏది?

* * *

ఏదో చల్లని హస్తం మెల్లగా నన్ను స్పృశించింది. కళ్ళు తెరచి చూసేసరికి ఎదురుగా అమ్మ- చిరునవ్వుతో దీవిస్తున్నట్లుగా నిలుచుని వుంది. దేవతలకు వరమైన అమృతకలశంలో అమ్మ చిరునవ్వే వుండి వుంటుంది. ఓ జీవితానికి కావలసిన ధైర్యం చిరునవ్వుతో అమ్మ నాకు ప్రసాదించింది. లేచి అరవింద కోసం బయల్దేరాను.

సూర్యుడు చీకటిని తరుముతుంటే చిందిన రక్తం ఎక్కడో ఆకాశాన దూరంగా కనిపిస్తూ వుంది. పక్షులు సుప్రభాత గీతాలతో ప్రత్యూష పవనాలను చైతన్యపరుస్తున్నాయి. చిన్ని చిన్ని కుక్కపిల్లలు సయ్యాటలాడుకుంటూ నన్ను పలుకరిస్తున్నాయి.

మామయ్యగారి ఇంటికి చేరుకునేసరికి మనసులోని ఆశ విడువరాని కోరికగా ధృవపడింది. పూజ గదిలో ధ్యాన నిమగ్నురాలై కూర్చుని వుంది అరవింద. దేవుని సన్నిధిలోని చిరుదివ్వెకాంతి ఆమె నీలికుంతలాలమధ్య చిక్కుకుపోయింది. వెనుకకు మరలి ఆమె గదిలోకి వెళ్ళాను. ఎదురుగా టేబిల్‌పై ఆమె డైరీ తెరచి వుంది. అపురూపంగా చేతిలోకి తీసు కున్నాను.

"పండు వెన్నెల్లో సైతం వేలికొసల్ని కూడా తాకించని బావను చూస్తే ఆనాడు అసూయగా, ఉక్రోషంగా వుండేది. నాపై తనకున్న భావం కోర్కె లేని ఆరాధనేమో అనిపించేది. ఎందుకో తెలీదు కాని, ఆ భావం నాలో భయాన్ని, ఆ ఆరాధనకు నేను తగిన దానను కానన్న గిల్టీ ఫీలింగ్‌ని కలుగజేసి నన్నెక్కువ బాధించేది.

బహుశ అందుకేనేమో బావను పెళ్ళికి బలవంత పెట్టలేకపోయాను. జరిగిన విషయాలను పాసివ్‌గా అంగీకరించాను. కాని, ఈ రోజు నాలో పేరుకుపోయిన వేదనామయ పొరలన్నీ ఒక వెచ్చని స్పర్శతో కరిగిపోయాయి. నాపట్ల బావకున్న భావం కోర్కె మిళితమయిన ప్రేమ అని తెలుసుకున్నందుకు ప్రపంచాన్ని జయించినంత తృప్తిగా, గర్వంగా వుంది. నాకు కావల్సింది నన్ను కోరుకోని, నాకు దూరంగా వుండి చేసే ఆరాధన కాదు. అసలు నన్నడిగితే భగవంతుడు తప్ప ప్రపంచంలోని ఏ వ్యక్తీ ఆరాధనకు అర్హులు కాలేరు, నిజమయిన ఆరాధనను భరించలేరు. నాక్కావల్సింది నన్ను శాసించే ప్రేమ. నన్ను పూర్తిగా పొందాలనుకునే ప్రేమ. మరో ఆలోచన లేకుండా కేవలం ప్రేమే ధ్యేయమైన ప్రేమ కావాలి నాకు. ఈ విజయం చాలు, బావకు దూరంగా వున్నా, నన్నీ జీవితాన్ని నడిపించేందుకు.

-:- -:- -:-

దూరంగావున్న ఈ విజయం చాలన్న అరవింద నా దగ్గరికి, నా జీవితంలోకి, నా హృదయంలోకి చేరింది. ఆమె విజయం ఇద్దరి ప్రేమ విజయంగా ఫలించింది.

నేనిదంతా ఆలోచిస్తున్నప్పుడు పక్కనే పడుకుని వున్న మా బాబుకు ఏ కల వచ్చిందో ఏమో నవ్వుతున్నాడు! నిద్ర చెదరని చిరుముద్దు ముద్రించాను. ●

తెలుగు జ్యోతికి రచనలు పంపించండి


**SKYLINE**

**INTERNATIONAL TRAVEL CORPORATION**

307 East 44th Street, Suite 514
New York, NY 10017

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL
PROMPT & EXCELLENT SERVICE
COMPETITIVE AIR TRAVEL FARES

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# JYOTHI SILKS & SAREES

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*



# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


Telugu Fine Arts Society

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

CHILDREN/: DATE OF BIRTH ____________ ____________
____________ ____________
____________ ____________

ADDRESS: ____________ No. Street
____________ City State/Zip Code

PHONE: ____________ Home ____________ Office

OCCUPATION: ____________ Member's ____________ Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________ DATE:____________

**MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR**
**( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically become members of the TFAS Youth Association. **Children above 18, working and living away from home should seek membership separately.**

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**Change in Address:**
**Name:**____________
**Address:**____________

**City/State/Zip Code**____________

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**